PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో రాజకీయ వార్తలతో వెలువడుచున్నది.
తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

స్వాస్ మింట్స్
అమృతాంజన్ లిమిటెడ్
వారి మరొక గొప్ప తయారి

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 - Licenced to post Without prepayment • హైదరాబాదు • మంగళవారం • 13-3-1984 • సంపుటం: 70 • సంచిక: 337 • పుటలు: 8 • వెల: 50 పైసలు • HYDERABAD EDITION

STATE CENTRAL LIBRARY A.P. HYDERABAD

అంతూలేకు రక్షణ కల్పించే బిల్లు: ఇం॰ కాం. అధిష్ఠానవర్గం వైముఖ్యం

న్యూఢిల్లీ, మార్చి 12: రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పక్షం తీర్మానించినట్లుగా అనీతి నిరోధక చట్టాన్ని సవరించాలని కోరుతూ ప్రధానమంత్రికి ఇటు వంటి అన్ని ప్రతిపాదనలు ఇందిరా కాంగ్రెస్ సవరణ చేయమన్నారని వార్తలు కూడా వచ్చాయి. పార్లమెంట్ శీతాకాల సభల్లోనూ అధిష్ఠాన వర్గం వ్యతిరేకించింది, వచ్చాయి. పార్లమెంట్ శీతాకాల సభల్లోనూ దీనిగురించి పెద్ద గందరగోళం జరిగింది.

పార్టీ అధిష్ఠానవర్గం అర్ధరాత్రి వరకు సమావేశాలు జరిపి, ఇలాంటి సవరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ నిర్ణయించింది, అయితే శ్రీ అంతులే కోర్టుల్లో కేసులను ఎదుర్కోడానికి అవసరమైన సహాయం అంతా చేయాలని కేంద్ర నాయకులు నిర్ణయించారు.

రెవిన్యూ కోర్టులనించి రక్షణ కల్పించడానికి ఒక బిల్లును ప్రస్తుత బడ్జెట్ సమావేశంలోనే ప్రవేశపెట్టాలని మహారాష్ట్ర ఇం. కాం. లెజిస్లేచర్ పార్టీ అధిష్ఠాన వర్గం అదేశించినే ఈ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ వసంతదాదా పాటిల్ శాసనసభా పక్షం సమావేశంలో చెప్పారు కూడా. బిల్లు ముసాయిదాను తీసుకు ఢిల్లీ వెళ్లి అటార్నీ జనరల్ సంహా తీసుకుంటామని శ్రీ రామారావు అడిక్ కబేదులకు కూడా చెప్పారు

అయితే ఇంతలో అధిష్ఠానవర్గం ఇందుకు విరుద్ధమైన నిర్ణయాన్ని ప్రకటించింది. ఈసవరణను అధిష్ఠానవర్గం బలపరిచినట్లు లేదని పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ రాజీవ్ గాంధీ స్పష్టంచేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రికి పంపిన సందేశం గురించి ఎప్పుడనట్లున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

ముఖ్యమంత్రి శ్రీ పాటిల్‌ను ఢిల్లీకి రమ్మని అధిష్ఠానవర్గం అదేశించింది

ఇటువంటి బిల్లుగాదు అంటూ గవర్నర్ హామీ ఇవ్వడంతో నిరసనగా మహారాష్ట్ర ఉభయసభల సమష్టి సమావేశం నుంచి ప్రతిపక్షాల సోమవారం వాకౌట్ జరిపాయి.

ఈదశలో ఆశ్చర్యకరంగా అధిష్ఠాన వర్గం నిర్ణయం వెలువడింది.

పార్లమెంట్ లో

శాసన సభ్యులను అనీతి నిరోధక చట్టం క్రింద ప్రాసిక్యూట్ చేయడానికి ఎప్పుడని కయినా అనుమతి నివ్వాలనుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తనుగుణంగా తగు సవరణలను గురించి అలోచించవలసిందిగా అటార్నీజనరల్‌ను శ్రీమతి ఇందిరా గాంధీ కోరినట్లు వెలువడిన వార్తలపై తక్షణం చర్చ జరగాలని లోక్ సభలో కోరగా సభాపతి అనుకూలమయిన సమాధానం ఇవ్వక పోవడంతో నిరసనగా ప్రతిపక్షాల సభ్యులు ఇంచుమించు అందరూ వాకౌట్ చేశారు.

సభాపతికి ప్రముఖ ప్రతిపక్షాల నాయకులకు అంతకు ముందు వాగ్వివాదం సాగింది. సభ జాయిదా పడే ముందు ప్రభుత్వం కనీసం ఒక ప్రకటన అయిన చేయాలని వారు కోరారు. శ్రీ వి.పి. సింగ్, శ్రీ వాజపేయీ, శ్రీ సోమనాథ చటర్జీ ప్రభృతులు ఈ విషయం చర్చకు గాను సభా నిర్వహణ జాయిదా వేయాలని

(6-వ పేజీ చూడుడు)

జంటనగరాలకు చెందిన న్యాయవాదులు సోమవారంనాడు హైకోర్టునుంచి రాజభవన్‌కు ఊరేగింపుగా వెళ్ళిన దృశ్యం.

16 ఏళ్ళ నుంచీ తాత్కాలిక ఉద్యోగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 12: మార్కెటింగ్‌శాఖలో సుమారు మూడు వందల మంది ఉద్యోగులు పదహారేళ్ళ నుంచి తాత్కాలిక ఉద్యోగులుగానే కొనసాగుతున్నారు.

వీరికి ఎలాంటి సర్వీస్ నిబంధనలూ లేవు. ఇతర ఉద్యోగులకు లభించే సౌకర్యాలు కూడా వీరికి లభించవు. మార్కెటింగ్‌శాఖలోని "సెంట్రల్ మార్కెట్ వర్క్స్"లో చిరకాలంగా పని చేస్తున్న ఈ "తాత్కాలిక" ఉద్యోగులలో నాన్ గజిటెడ్ తరగతి ఉద్యోగులే వందమంది దాకా ఉన్నారు. వీరికి పెన్షను, జనరల్ ప్రావిడెంట్ ఫండ్, హామీ లీ బెనిఫిట్ ఫండ్, మొదలైన సౌకర్యాలేవీ లేవు.

ఈ ఉద్యోగులను యు. డి. సి. లుగా ప్రమోట్ చేసే విషయం పరిశీలించాలని హైకోర్టు గత డిశంబర్‌లో ఆదేశించగా ఇంతవరకూ ఇది అమలు కాలేదని ఈ ఉద్యోగుల ప్రతినిధి ఒకరు చెప్పారు. బదుగురు ఉద్యోగులు దాఖలు చేసిన రిట్‌పై హైకోర్టు తన అభిప్రాయం ప్రకటించినట్లు తెలిపారు.

ఈఉద్యోగులు ధర్నాలు, ఆందోళనా చేసిన తర్వాత గానీ వారికి పిఫ్రవరి నెలజీతాన్ని అధికారులు చెల్లించలేదట.

ఈ "సెంట్రల్ మార్కెట్ వర్క్స్", తర్వాత ఏర్పాటైన రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీ, ఇంటర్మీడియేట్ బోర్డు, అనేక కార్పొరేషన్ ఉద్యోగులకు సర్వీసు నిబంధనలూ, సర్వీస్ సౌకర్యాలు ఏర్పాటు కాగా, ఈ ఉద్యోగులకు మాత్రం ఇవి ఇంతవరకూ ఏర్పాటు కాలేదు.

వీరికి సర్వీసు నిబంధనలు ఏర్పాటు చేయడానికి రెండేళ్ళక్రిందట 1982 ఫిబ్రవరి 10న వ్యవసాయశాఖ జి.వో. ఎం.ఎస్-67 ద్వారా ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఒకటి జారీచేసింది. ఈ నిబంధనలతో సంబంధంలేని కొందరు ప్రభుత్వోద్యోగులు రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో ఈ నిబంధనలకు వ్యతిరేకంగా పిటిషన్ వేశారని ఈ ప్రతినిధి చెప్పారు.

అయితే ట్రిబ్యునల్ ఈ నిబంధనల విలువపనిలు ఏలాంటి ఉత్తర్వులూ, అదేశాలూ ఇవ్వలేదు.

ఈ ఉద్యోగుల సర్వీసు నిబంధనలకు తుదిరూపం ఇవ్వడానికి రెండేళ్ళ క్రిందట మార్కెటింగ్ డైరెక్టర్ మూడు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ విషయానికి సంబంధించిన ఫైలును వ్యవసాయశాఖ పరిశీలించడం జరిగింది. సర్వీసు నిబంధనలపైనే నోటిఫికేషను జారీచేయడానికి ప్రధాన కార్యదర్శి, న్యాయశాఖలు అమోదం కూడా తెలిపాయి. గత డిసెంబర్ 31న ఈ ఫైలును ముఖ్యమంత్రి అమోదం కోసం పంపారని, అయితే అటుపై అమోదం లేకుండానే ఫైలు తిరిగి వచ్చినట్లు తెలిసిందని ఈ ప్రతినిధి చెప్పారు.

ఫైలు నోటిఫికేషన్ జారీ చేసే అదేశం కన్నుమిలిసిన [illegible] మార్కెట్ ఫండ్ [illegible] సంఘం ప్రస్తావించి [illegible] ముఖ్యమంత్రికి [illegible] ఫైలు [illegible] సమర్పించింది

[illegible] కాంగ్రెస్ సభ్యుడిగా శ్రీ నరోత్తమరెడ్డి వెలుదండ [illegible] 1957 నుంచి [illegible] పనిచేస్తున్నారు. ఆయన గొప్ప ఎత్తైన రచయితకూడా. గోల్కొండ పత్రికలో 1930 నుంచి [illegible] సంపాదకులుగా [illegible] సంవత్సరాలు సంపాదకులుగా

అంతూలే అంటున్నారు....

సుప్రీంకోర్టురాజ్యాంగం పైప్రాడ్‌జరిపిందట

బొంబాయి, మార్చి 12: బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి ఎదుట శ్రీ ఎ. ఆర్. అంతూలే సోమవారంనాడు హాజరయ్యారు. ఆయన న్యాయవాదిలేకుండా స్వయంగా వాదించుకున్నారు. సుప్రీంకోర్టు అదేశించినట్టు అనీతి ఆరోపణలపై విచారణ జరిపే అధికారం న్యాయమూర్తికి లేదని శ్రీ అంతూలే తమవాదంలో పేర్కొన్నారు. అంతేగాక, తరుపైనున్న క్రిమినల్ కేసుల విచారణను ప్రత్యేక జడ్జిని నియమించవలసిందిగా బొంబాయి హైకోర్టును అదేశించే అధికారం సుప్రీం కోర్టుకు లేదని కూడా ఆయన వాదించారు.

ప్రత్యేక జడ్జిని నియమించమంటూ సుప్రీంకోర్టు చెసిన అదేశం చట్టంముందు అందరూ సమానులేనన్న సూత్రాన్ని ఉల్లంఘించినది. రాజ్యాంగవిరుద్ధమయిన అదేశమని కూడా ఆయన వాదించారు.

కోర్టు జనంలో పలుకలాడిపోయింది. ప్రత్యేక న్యాయమూర్తిని నియమించే హక్కు మహారాష్ట్ర ప్రభుత్వానికేవుంది అటువంటి ప్రభుత్వ ప్రకటన వెలువడలేదు గనుక న్యాయమూర్తి శ్రీ భాట్కిని విచారణ జరిపే న్యాయమూర్తి హోదా లేదు అని శ్రీ అంతూలే వాదించాడు.

రాజ్యాంగం 21-వ అదికరణాన్ని "దుర్వినియోగం చేసి" తప్పుగా అనువర్తింపజేసి సుప్రీంకోర్టు రాజ్యాంగంపై ప్రాడ్ జరిపిందని ఆయనన్నారు.

ఈ దశలో ఫిర్యాదుదారు న్యాయవాది శ్రీ రాంజేఠ్మలానీ అత్యంతరం చెప్పారు. సుప్రీంకోర్టు గౌరవాన్ని పరిరక్షించవలసిన కర్తవ్యం ఈ కోర్టుకి వుందన్నారు.

అంతూలే: ఈ మాటను సుప్రీంకోర్టే ఉపయోగించింది. ఇది పూర్తిగా సత్యమైన పదమే.

జస్టిస్ మలాపీ: విడిచిపుణ్ణి అదుపులోకి తీసుకునే అధికారం కోర్టుకి వుంది. దేశంలో అత్యున్నత న్యాయస్థానాన్ని నిందించేందుకు ఇది వేదికకాదు

"బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేక జడ్జిని నియమించడం వల్ల నాకు హైకోర్టుకు అప్పీలు చేసుకునే హక్కు తొలిసిపుబడింది" అని శ్రీ అంతూలే అన్నారు. ఈ "ఉత్తరవు రాజ్యాంగం 21-వ అదికరణం క్రింద నా ప్రాణానికి రక్షణకలిగిస్తున్నట్లు కనిపిస్తున్నా. అప్పీలు చేసుకోడానికి చట్టం ప్రకారం నాకున్న హక్కునూ హరిస్తోంది. సుప్రీంకోర్టు రాజ్యాంగం వక్తంచేసిన భావాలకు భిన్నంగా వ్యవహరించింది" అన్నా రాయన.

తన ఒక్కడి విషయంలో ప్రత్యేకమైన ఏర్పాటులు చెయడం సమంజసం కాదని, కోర్టులు చట్టాలు ఎర్పరచిన పద్ధతులనే అనుసరించాలనీ అయన వాదించారు.

బెంగళూరు కాల్పుల్లో అంగురి మరణం

బెంగుళూరు, మార్చి 12: బెంగుళూరు నగరంలో మూడోరోజున సోమవారంకూడా హింసాకాండ చెలరేగింది. పోలీసులు రెండుచోట్ల మూడు సార్లు కాల్పులు జరపగా అరగురు మరణించారు. ఒకజనతా ఎం.ఎల్.ఎ. ఇంటిపైకి దాడి జరగగా గుంపును చెదరగొట్టడానికి పోలీసులు ఒకచోట కాల్పులు జరిపారు.

పోలీసు కస్టడీలో ఒకయువకుడు మరణించడంపై మూడురోజులక్రితం ప్రారంభమైన ఈ హింసాకాండ శివాజీ నగర్‌నుంచికొత్తప్రాంతాలకు వ్యాపించింది. తీవ్రంగా పూర్వణకు దిగి ప్రభుత్వ ప్రయివేటు ఆస్తులను ధ్వంసంచేస్తున్న గుంపులను అదుపుచేయడం పోలీసులకు కొంత కష్టమైంది నగరంలోని కె. జి. హళ్లి ప్రాంతంలో సోమవారంనాడు లూటీలు, గృహదహనాలకు దిగినగుంపుపై పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు.

హింసాకాండను దిగి గుంపులను చెదరగొట్టడానికి రెండుచోట్ల కాల్పులు జరిపామని పోలీసులు తెలియజేశారు. కె. జి. హళ్లిలో గుంపు జనతా ఎం. ఎల్. ఏ కాణను, ఒక జనతా తగలబెట్టి, సిటీ బస్సులు కూడా నిప్పంటించడత్నించింది.

బేగూరు బజార్‌లోకూడా గుంపుపై పోలీసులు కాల్పులు జరిపాల్సి వచ్చింది. ఒక వ్యక్తి ఈరాత్రులో తీవ్రంగా గాయపడ్డాడని, అతనిని ఆసుపత్రిలో చేర్చారని అనధికార వార్తలు తెలియచేస్తున్నాయి.

ఒక ఆంగ్ల వారపత్రిక ఒక పద్ధతి ప్రకారంగా ప్రజలను రెచ్చగొట్టే వ్యాసాన్ని ప్రచురించడంతో నేటి హింసాకాండ చెలరేగిందని పోలీసులు అన్నారు. జనతా ఎం. ఎల్. ఏ. లు రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారని ఆ పత్రిక ఆరోపించింది. శివాజీ నగర్ ప్రాంతంలో కొందరు ఈ పత్రిక కాపీలు 20 వేలదాకా ఉపితంగా పంచిపెట్టారట. నగరంలో పరిస్థితి ఇంకా దాగా ఉద్రిక్తంగానే ఉంది.

కలైడోస్కోప్

అతనికి క్రాస్ వోటింగ్ అంటే అర్థం చెప్పకు-తెలిస్తే అదే చేస్తాడు!

జర్నలిస్టులపై పోలీసులుంకు నిరసనగా జంటనగరాల్లో పాక్షికంగా బంద్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 12: రాజధాని నగరంలో సోమవారం పాక్షికంగా బంద్ జరిగింది. పలితంగా కొన్ని ప్రాంతాలలో దుకాణాలు, హోటళ్ళు మూతపడ్డాయి.

ఈ నెల 7వ తేదీన నగరంలో అడ్వొకేట్లు శాసనసభ వద్దకు ఊరేగింపు జరిపిన సందర్భంలో పోలీసులు అడ్వొకేట్లను, పత్రికా ప్రతినిధులను, పోలీ గ్రావర్లను లాఠీలతో కొట్టినందుకు నిరసనగా యువజనతా రాష్ట్రీయ సంజయ్‌మంచ్ మొదలైన పార్టీలు ఈ రోజు "హైదరాబాద్ బంద్"కు పిలుపునిచ్చాయి

హైదరాబాదులోని ముషీరాబాదు, కోఠి, సుల్తాన్‌బజారు, అబిడ్స్, లిబర్టీ, బషీర్‌బాగ్, ఉస్మాన్‌గంజ్, అప్జల్‌గంజ్ ప్రాంతాలలో అత్యధిక దుకాణాలు మూసి ఉన్నాయి. సికింద్రాబాదు, పత్తర్‌గట్టిలో బంద్ ప్రభావం కనబడలేదు. చిక్కడపల్లి, హిమాయత్‌నగర్ మొదలైన ప్రాంతాలలో వారాయణగూడా, దుకాణాలు చాలావరకు తెరిచి ఉన్నాయి.

నగరంలో రాష్ట్రరోడ్ రవాణా సంస్థ బస్సులు మామూలుగానే తిరుగుతున్నాయి. ఈ రోజు బంద్‌లో పాల్గొనవలసిందిగా నగర ఆటోర్యా డ్రైవర్ల సంఘం కూడా పిలుపు ఇచ్చింది. ఆటోలు తిరుగుతూనే ఉన్నాయిగాని రోజూ తిరిగేంత సంఖ్యలో రోడ్లపై ఆటోలు లేవు.

ఇది ఇలా ఉండగా, పోలీసుల అత్యాచారాలను నిరసిస్తూ రాష్ట్ర గవర్నర్ శ్రీ రాంలాల్‌కు వినతి పత్రాన్ని సమర్పించేందుకు అడ్వొకేట్లు రాష్ట్ర హైకోర్టు నుంచి రాజ్‌భవన్‌కు ఊరేగింపు జరిపారు.

నల్లకోట్లతో స్కూటర్లు, కారులో అడ్వొకేటు నగర వీధులగుండా జరిపిన ఊరేగింపు చూపరులను ఆకట్టుకొన్నది.

నగరంలో కొనుగోలు దార్లతో రోజూ కిటకిటలాడే అబిడ్స్ ఓల్డ్ రోడ్, నాంపల్లిస్టేషన్ రోడ్, మొజంజాహిమార్కెట్, కోఠి ఉస్మాన్‌గంజ్ వంటి ప్రాంతాలు ఈ రోజు నగం అంగడులేక వెలవెలబోతూ కనిపించాయి.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా అనేక ప్రాంతాలలోని మాదిరిస్థలాలలో సాయుధ పోలీసులను మోహరించారు. ఎటువంటి సంఘటనలు జరిగినట్లుగానీ, ఎవరినీ అరెసు చేసినట్లుగానీ పోలీసులకు సమాచారం అందలేదు.

ఇది ఇలా ఉండగా, ప్రగతిశీల విద్యార్థుల సంఘం నిరసనకాళ ఇచ్చిన పిలుపు మేరకు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సోమవారం తరగతులను బహిష్కరించినట్లు ఆ కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ టి. వెంకటేశం తెలియజేశారు

శాసనసభ వద్ద ఇటీవల లాయర్ల, పాత్రికేయులపై పోలీసులు జరిపిన లాఠీదాడిని విద్యార్థి సంఘం ఖండిస్తూ, ఇందుకు బాధ్యులైన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేసింది.

సత్యజిత్ రే పరిస్థితి మెరుగు

కలకత్తా, మార్చి 12: ప్రముఖ చిత్రదర్శకుడు శ్రీ సత్యజిత్ రే ఆరోగ్య పరిస్థితి కొంతమెరుగుపడింది, ఆయనకు ఆదివారంనాడు గుండెదాడి వచ్చింది.

శ్రీశైలం ప్రాజెక్టు కార్మికుల ఉద్యోగాలుపాయం: ఎన్టీఆర్

శ్రీశైలం మార్చి 12: మస్టర్‌రోల్సులో లేని శ్రీశైలం ప్రాజెక్టు ఉద్యోగులు 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసే వారి ఉద్యోగాలు భద్రం అయినట్లే అని ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి. రామారావు ఇక్కడి గెస్టుహౌసును వద్ద జరిగిన సమావేశంలో ప్రకటించారు.

అంతే కాకుండా ప్రాజెక్టు కార్మికులకు ఉద్యోగులకు 1982. 83 బోనస్ ఇస్తున్నట్లు కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు. 1983-84 సంవత్సరంలో అనుకూల వాతావరణంలో పని చేసే వారికి ప్రత్యేక అలవెన్సు దొరుకుతుందని కూడా వార్త ధ్వనించింది. మధ్య ముఖ్యమంత్రి ప్రకటించారు.

వచ్చే ఎడాది మేనాటికి ప్రాజెక్టు పూర్తి అయితే ఒక నెల జీతం ఎక్స్‌గ్రేషియాగా ఇస్తున్నట్లు ఆయన అనగానే కార్మికుల ఆనందోత్సాహాలు మిన్నుముట్టాయి

అంతకు ముందు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుచైర్మన్ శ్రీ ఎన్. తారారావుతో కలిసి ప్రాజెక్టు కాస్టుగేట్లను పరిశీలించారు.

ముఖ్యమంత్రి శ్రీశైలం చేరిన వెంటనే మల్లి కార్జునస్వామిని దర్శించి పూజలు జరిపారు. తరువాత ఆలయానికి వారికి రు. 6.5 లక్షలు రుణాలు పంచిపెట్టారు.

వెంగళరావు ఢిల్లీ ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12: మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సోమవారం ఉదయం ఇక్కడి నుంచి విమానంలో ఢిల్లీ వెళ్ళారు. ఇందిరా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠాన వర్గం ఆహ్వానంపై ఆయన ఢిల్లీ వెళ్లినట్లు తెలుస్తోంది.

శ్రీ వెంగళరావు ఇందిరా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు కొంత కాలంగా రాజకీయ వర్గాలలో వినవస్తున్నది. అయితే ఆయన తాను ఆ పార్టీలో చేరనున్నట్లు ఇంతవరకూ ప్రకటించక పోయినా ఇటీవల రాష్ట్రంలో జరిగిన రెండు కాంగ్రెస్ (ఐ) సదస్సులకు హాజరయ్యారు.

ఏ. ఐ. సి. సి (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ మతి రాజేంద్ర కుమారి బాజ్‌పాయి ఇటీవల హైదరాబాదులో ఆయన నివాసానికి వెళ్ళి చాలాసేపు ఆయనతో చర్చించారు. ఇందిరా కాంగ్రెస్‌లో చేరడంపై ఆయన నిర్ణయాన్ని త్వరలోనే నాకు తెలుపుతారని ఆమె అతర్వాత విలేకరులతో మాటాడుతూ చెప్పారు.

శ్రీ వెంగళరావు ఢిల్లీ లో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకోవారని తెలుస్తోంది. ప్రధానితో సమావేశమైన తర్వాత ఆయన ఇందిరా కాంగ్రెస్‌లో చెరుతున్నట్లు ప్రకటిస్తారని భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించి, లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఇందిరా కాంగ్రెస్ విజయావకాశాల గురించి కూడా ప్రధాని అయనతో చర్చిస్తారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కొత్తపార్టీని ప్రకటించగానే శ్రీ వెంగళరావు ఇందిరా కాంగ్రెస్‌లో ప్రవేశం గురించి ప్రకటన వెలువడుతుందని వదంతులు పుట్టుకొచ్చాయి.

ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్ విజయావకాశాలను పెంచడానికి శ్రీ వెంగళరావు దోహదం చేయగలరని, పార్టీలో వివిధ వర్గాలను కూడగట్టుకొని వచ్చి, ఎన్నికలకోసం సర్దుబాటు వ్యూహం తయారు చేయడానికి సలహాలు ఇవ్వగలరని పార్టీ అధిష్ఠానవర్గం ఢిల్లీలో నట్టు చెబుతున్నారు. ప్రభుత్వోద్యోగులపై అయనకున్న ప్రభావం కూడా ఎన్నికలలో ఉపకరిస్తుందని వారు అశిస్తున్నట్లు వినవస్తున్నది.

ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ ఎం.పి.లు., ఎం.ఎల్.ఎ.ల సమావేశానికి వెళ్ళిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అంతా ఇంకా ఢిల్లీలోనే వున్నారు వారితో చర్చించిన మీదటే అధిష్ఠానవర్గం నుంచి శ్రీ వెంగళరావుకు ఆహ్వానం అందింది.

ఏరంకా అక్కడ వుండగానే శ్రీ రావును ఢిల్లీ పిలిపించడాన్ని బట్టి ప్రధాని పనితీరు మారిందని విమర్శించారు.

రాజ్యసభ ఎన్నికలు: తె.దే.కు బి.జె.పి. మద్దతు

విశాఖపట్నం, మార్చి 12: శాసన సభలో బి.జె.పి. వరంగలుగుడు రాజ్యసభ ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విశ్వసించినట్లు బి.జె.పి రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ పి.పి. బలవంతరావు ఒకగోష్ఠిలో తెలియజేశారు. పార్టీ కేంద్రపార్లమెంటరీ బోర్డు ఇందుకు అంగీకారం తెలిపిందన్నారు.

హైదరాబాదులో జర్నలిస్టులు, న్యాయవాదులపై లాఠీఛార్జీని ఖండించారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు, న్యాయవ్యవస్థ రెండూ ముఖ్యమయిన విభాగాలనిచెప్పారు. ప్రజా స్వామ్యాన్ని అవమానించడంగా చేస్తున్నారు. పోలీసు అధికారుడు బదిలీ ఒకటికాదనీ. వారిని సస్పెండు చేయాలని సూచించారు. స్వాతంత్ర్యంవచ్చి 36ఏండ్లు గడచినా పోలీసుల ప్రవర్తన మారలేదని పాశవికంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.

వెంగళరావు ఢిల్లీ ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12: మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సోమవారం ఉదయం ఇక్కడి నుంచి విమానంలో ఢిల్లీ వెళ్ళారు. ఇందిరా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠాన వర్గం ఆహ్వానంపై ఆయన ఢిల్లీ వెళ్లినట్లు తెలుస్తోంది.

శ్రీ వెంగళరావు ఇందిరా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు కొంత కాలంగా రాజకీయ వర్గాలలో వినవస్తున్నది. అయితే ఆయన తాను ఆ పార్టీలో చేరనున్నట్లు ఇంతవరకూ ప్రకటించక పోయినా ఇటీవల రాష్ట్రంలో జరిగిన రెండు కాంగ్రెస్ (ఐ) సదస్సులకు హాజరయ్యారు.

ఏ. ఐ. సి. సి (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ మతి రాజేంద్ర కుమారి బాజ్‌పాయి ఇటీవల హైదరాబాదులో ఆయన నివాసానికి వెళ్ళి చాలాసేపు ఆయనతో చర్చించారు. ఇందిరా కాంగ్రెస్‌లో చేరడంపై ఆయన నిర్ణయాన్ని త్వరలోనే నాకు తెలుపుతారని ఆమె అతర్వాత విలేకరులతో మాటాడుతూ చెప్పారు.

శ్రీ వెంగళరావు ఢిల్లీ లో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకోవారని తెలుస్తోంది. ప్రధానితో సమావేశమైన తర్వాత ఆయన ఇందిరా కాంగ్రెస్‌లో చెరుతున్నట్లు ప్రకటిస్తారని భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించి, లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఇందిరా కాంగ్రెస్ విజయావకాశాల గురించి కూడా ప్రధాని అయనతో చర్చిస్తారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కొత్తపార్టీని ప్రకటించగానే శ్రీ వెంగళరావు ఇందిరా కాంగ్రెస్‌లో ప్రవేశం గురించి ప్రకటన వెలువడుతుందని వదంతులు పుట్టుకొచ్చాయి.

ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్ విజయావకాశాలను పెంచడానికి శ్రీ వెంగళరావు దోహదం చేయగలరని, పార్టీలో వివిధ వర్గాలను కూడగట్టుకొని వచ్చి, ఎన్నికలకోసం సర్దుబాటు వ్యూహం తయారు చేయడానికి సలహాలు ఇవ్వగలరని పార్టీ అధిష్ఠానవర్గం ఢిల్లీలో నట్టు చెబుతున్నారు. ప్రభుత్వోద్యోగులపై అయనకున్న ప్రభావం కూడా ఎన్నికలలో ఉపకరిస్తుందని వారు అశిస్తున్నట్లు వినవస్తున్నది.

ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ ఎం.పి.లు., ఎం.ఎల్.ఎ.ల సమావేశానికి వెళ్ళిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అంతా ఇంకా ఢిల్లీలోనే వున్నారు వారితో చర్చించిన మీదటే అధిష్ఠానవర్గం నుంచి శ్రీ వెంగళరావుకు ఆహ్వానం అందింది.

ఏరంకా అక్కడ వుండగానే శ్రీ రావును ఢిల్లీ పిలిపించడాన్ని బట్టి ప్రధాని పనితీరు మారిందని విమర్శించారు.

సూకల నరోత్తమరెడ్డి అస్తమయం

హైదరాబాదు, మార్చి 12: ప్రముఖ పత్రికా రచయిత, విద్యావేత, మాజీ కాంగ్రెస్ ఎం. పి. శ్రీ సూకల నరోత్తమరెడ్డి సోమవారం సాయంత్రం 5-30 కి ఇక్కడి స్వగృహంలో చెందారు. ఆయన వయసు 65 ఎళ్ళు. భార్య, ముగ్గురు బిడ్డలు వున్నారు. శ్రీరెడ్డి దీర్ఘకాలంగా అనారోగ్యంతో వున్నారు.

శ్రీనరోత్తమరెడ్డి మాజీముఖ్యమంత్రి సూకల రామకృష్ణారెడ్డి సోదరులు. శ్రీనరోత్తమరెడ్డి ప్రముఖ దేశభక్తులు, స్వాతంత్ర్య యోధులు. నెహ్రూ పరిపాలనా కాలంలో తెలంగాణా నుంచి గొప్ప జాతీయ నాయకులుగా పేరొందారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ సభ్యుడిగా శ్రీ నరోత్తమరెడ్డి వెలుదండ నుంచి 1957 నుంచి [illegible] వరకు వున్నారు. ఆయన గొప్ప ఎత్తైన రచయితకూడా. గోల్కొండ పత్రికలో 1930 నుంచి [illegible] వరకు [illegible] సంవత్సరాలు సంపాదకులుగా వున్నారు.

శ్రీ నరోత్తమరెడ్డికి క్రీడలన్నా, కళలన్నా రూడా చాలా ఆసక్తి వుండేది. ఆంధ్రప్రదేశ్ స్విమ్మింగ్ ఫెడరేషన్‌కి 1956 నుంచి 60వరకూ ప్రెసిడెంట్‌గా వున్నారు బాల్ బాడ్మింటన్ ఫెడరేషన్‌కు 1960లో అధ్యక్షులుగా వున్నారు. ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ 1962 నుంచి 80 వరకూ అధ్యక్షులు. ఆంధ్రప్రదేశ్ పారిస్వాత పరిషత్‌కు 1950 నుంచి రవీంద్రనూనూనేదాకా ప్రెసిడెంటుగా వున్నారు

శ్రీ నరోత్తమరెడ్డి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్‌లో జన్మించారు. కాని అయన విద్యాభ్యాసమంతా హైదరాబాదులోని చాదర్‌ఘాట్ హైస్కూల్‌లోనూ, నిజాం కళాశాలలోనూ జరిగింది.

శ్రీ రెడ్డి విద్యారంగంలో కూడా పేరెన్నిక గన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్ మెంబరుగా 1956 నుంచి 72 వరకూ వున్నారు అదే యూనివర్సిటీకి వైస్‌చాన్సిలర్‌గా 1971 నుంచి 74 వరకూ పనిచేశారు.

శ్రీ రెడ్డి హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి 1957లో అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి 1960 లో ప్రెసిడెంటయ్యారు

శ్రీ రెడ్డి అంత్యక్రియలు మం

వ్యవసాయ మార్కెట్ కమిటి
కార్యాలయము,
వికారాబాద్-501 101

టెండరు నోటీసు

నెం. టెండర్స్-279/83-84
తేది 8-3-1984

1983-84 వ సం.నకు తక్కువట్టి బుక్కులు ప్రింటింగు చేయవలసివున్నది. (బడ్జెట్ ప్రావిజన్ రూ. 15,000) తేది 23-3-1984 సా. 3 గంటలకు గాని అంతకు ముందు గాని యీ క్రింది సంతకపుదారునకు చేరునట్లుగా సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

తేది 15-3-84 నుండి 19-3-84 వరకు టెండర్ షెడ్యూల్సు ఒక్కొక్కటి రూ. 5/- లకు అమ్మబడును.

ప్రతి టెండర్ దాఖ రూ. 150/- లు చెల్లింపవలెను.

(సం) పర్సన్-ఇన్-చార్జి,
మార్కెట్ కమిటీ,
వికారాబాద్.

సాధారణ ప్రజలకు ఎన్నికలపై మోజులేదు: జియా

ఇస్లామాబాద్, మార్చి 12:

ప్రజా ప్రతినిధులుగా పరిగణింప బడే అర్హత లేనివారే ఎన్నికల కోసం డిమాండ్ చేస్తున్నారని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జియావుల్‌హక్ చెప్పారు.

సాధారణ ప్రజలకు ఎన్నికలపై కంటె దేశ భద్రత, తమదైనందిన సమస్యల పరిష్కారం పైనే ఆసక్తి ఎక్కువని ఉరూ దిన పత్రిక "విఫాన్"తో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు.

ఎన్నికలలో వివిధ రూపాలలో విదేశీ జోక్యం వుంటుందని కూడా జనరల్ జియా అన్నారు. వచ్చే మార్చి కాని ఎన్నికలు జరిపినపుడు కేవలం ఆస్తి గల వారు, దేశ భద్రతలు మాత్రమే పోటీచేసే హక్కు వుంటుందని ఆయన స్పష్టం చేశారు.

పాకిస్తాన్ ఒక సిద్ధాంతంపై ఏర్పడిన దేశమని, ఈ సిద్ధాంతానికి తిలోదకాలు ఇస్తే దేశానికి ప్రమాదం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

ఎన్నికలలో పోటీ చేయదలచిన అభ్యర్థులకు అర్హతలు నిర్ణయించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని జనరల్ జియా చెప్పారు.

ఆలూరులో డిగ్రీ కాలేజీ స్థాపనకు కృషి: సమితి అధ్యక్షుని హామీ

ఆలూరు, మార్చి 12:

ఆలూరులో డిగ్రీ కళాశాల ఏర్పాటు విషయంలో ఎర్పాటు జరగకుండా తాను అడ్డువడుతున్నానని కొందరు స్వార్థపరులు అపవాదిగా ప్రచారం చేస్తున్నారని, అలాంటి తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ఆలూరు సమితి అధ్యక్షులు శ్రీ వి. శ్రీరాములు ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల 15 వార్షికోత్సవ సందర్భంగా జరిగిన బహిరంగసభలో అన్నారు.

కళాశాల ఏర్పాటు విషయంలో కళాశాల గత కమిటీ సభ్యులు తనకు ఏమీ తెలుపకుండా నిర్లక్ష్యం చేశారని, అయితే గత కమిటీ సభ్యుడు చేసిన మొత్తాన్ని లెక్కలు చూపితే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, విద్యాశాఖ మంత్రితో సంప్రదించి తాను కూడా కొంత సహాయాన్ని అందించి డిగ్రీ కాలేజి స్థాపనకు తీవ్రంగా కృషి చేస్తానని ఆయన హామీ యిచ్చారు.

డిగ్రీ కళాశాల మంజూరు అయినట్లు, అందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తరం కూడా వెలువడినట్లుగా కొందరు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రభుత్వంతో సంప్రదిస్తే అసలు డిగ్రీ కాలేజీకు మంజూరు కాలేదని, సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసమితి అధ్యక్షుడు శ్రీ కె బసప్ప అన్నారు. వెనుకబడిన ప్రాంతమైన ఆలూరులో పాలిటెక్నిక్ ఏర్పాటుకు కృషి చేస్తానని, 14 నెలలో తెలుగుదేశం ప్రభుత్వం ఆలూరు తాలూకాలో అనేక అభివృద్ధి చర్యలు చేపట్టిందని, కొందరు రాజకీయవాదులు స్వార్థంతో ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు.

డిగ్రీకళాశాల జి.వి. వారి అయిందని, కానిఅప్పటిలో ప్రభుత్వానికి కొంత డబ్బు చెల్లింపడం జరిగింపని, దాంతో కొంత మొత్తాన్ని చెల్లిస్తే కళాశాల ఏర్పాటు కావచ్చునని అయితే ఆ మొత్తం ఎంతో తనకు తెలియదని. మాజీ ప్రిన్సిపాల్ శ్రీ ఆంజనేయం అన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ భాస్కరరావు నివేదిక చదివారు అటల పోటీలో గెలుపొందిన వారికి డాక్టర్ శ్రీమతి సావిత్రమ్మ బహుమతులు అందిపెట్టారు. శ్రీ ఆళవాది శ్రీ ప్రకాశరావు కూడా బహిరంగసభలో ప్రసంగించారు. (కం)

టీవీలో ఈరోజు

ఉదయం 9 పాఠశాల సాయంకాలం. 7 సంస్కృతాభివల్ల బాలాలు, జానపద గీతం, రోజులు మారాయి-నాటిక తెలుగు వార్తలు. సమయం-నాటిక. హిందీ వార్తలు, విజయ హజారేతో క్రికెట్‌పై ఇంటర్వ్యూ, రాజస్థాన్ జానపద గీతాలు. ఇంగ్లీషు వార్తలు, జాతీయ కార్యక్రమం-నృత్యం.

సాంఘిక సేవకునికి ముఖ్యమంత్రి ఔదార్యం

హైదరాబాద్, మార్చి 12:

ప్రముఖ సాంఘిక సేవకుడు నెల్లూరి నివాసి శ్రీ పెళ్లకూరు గోపీకృష్ణకు ముఖ్యమంత్రి రూ. 10 వేలు మంజూరు చేశారు.

శ్రీ గోపీకృష్ణ 30 సార్లు రక్తదానం చేసి వికలాంగుడు, అయిన ఇద్దరు మూత్ర పిండాల అవరేషన్ చేయించుకోవలసినవిపరీతస్థితి ఏర్పడింది. ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఆయన కవ్వించిన సాంఘిక సేవను దృష్టిలో పెట్టుకొని ఈమొత్తం మంజూరు చేశారు.

నల్గొండజిల్లాలో ప్రణాళికాసంఘ సభ్యుని పర్యటన

నల్గొండ, మార్చి 12:

నల్గొండ జిల్లాలో సమగ్ర గ్రామీణ అభివృద్ధి జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన. పామాజిక అటవీ గ్రామాదయ పథకాలద్వారా జిలాలో జరిగిన అభివృద్ధిని పరిశీలించుటకు సెంట్రల్ ప్లానింగ్ కమిషన్ అడ్వయిజర్ శ్రీ కె. జి. వరన్‌జపె నల్లగొండ తాలూకాలోని యెల్లారెడిగూడా దేవరకొండ లోని చెర్వుగట్టు, నకిరేకల్ తాలూకాలోని పట్టిమర్తి, నిడ్మనూర్ తాలూకాలోని హాల్యా సిద్ధనూర్ గ్రామాలను సందర్శించారు. దేవరకొండలోని కవిర ఖుణాలుగా 4 లక్షల 42 వేలు పొందిన 139 మందిని యెల్లారెడ్డిగూడెంలో భూమి వృత్తులవారికోసం 1 లక్ష 20 వేలతో నిర్మించిన 20 కేంద్రాలను. 80 వేల ఖర్చుతో నిర్మించిన యెల్లారెడ్డిగూడెంనుండి చెర్వుగట్టు రహదారిని పట్టిమర్తి గ్రామంలో 40 వేల ఖర్చుతో నిర్మించిన పాఠశాల భవనాన్ని నాగార్జున డామ్‌లోని అటవీ పథకాన్ని అల్వాలలోని అటవీశాఖ చెక్‌పోస్టును, హాల్యాలోని గ్రామోదయ పథకాన్ని ప్లానింగ్ కమీషన్ సలహాదారు శ్రీ కె. జి. వరన్‌జెపె పర్యటించి అధికారుల కృషిని ప్రశంసించారు. ఈ పథకాలగూర్చి జిల్లా కలక్టర్ శ్రీ ప్రదీప్‌కుమార్ వాయుడు వివరించారు.

రాష్ట్రప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ కె వేణుగోపాల్‌రెడ్డి ఈ పర్యటనలో పాల్గొన్నారు. (వి)

చేర్యాల తాలూకాలో "అగ్గితెగులు"తో పరిపంటికం నష్టం

వరంగల్లు, మార్చి 12:

జిల్లాలోని పలుప్రాంతాల్లో అగ్గితెగులు వ్యాధి సోకటంతో పరిపంటకు నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.

చేర్యాల తాలూకాలో సుమారు 500 ఎకరాలకు పైగా రబీ పరిపంటకు నష్టం వాటిల్లింది. రైతులు చాలా ఆందోళనకు గురి అవుతున్నారు. "మొన్నమో వానొచ్చి కొట్కాపాయే. ఇప్పుడేమో తెగులుసోకి పంటనష్టమైంది" అని వో రైతు తన ఆవేదనని వ్యక్తం చేశాడు.

"హిమాసాన్, సువక్రాన్" అనే మందులను ఈ తెగులు నివారణకు ఉపయోగిస్తారు. అయితే వ్యవసాయ గిడ్డంగుల్లో వున్న ఈ మందులు పనికిరానివని కొందరు ఆ శాఖకు చెందిన వారే తెలుపుతున్నారు.

ఇది ఇలా వుండగా ఎరువుల డీలర్లు రైతుల్ని బాగా దోచేసుకుంటున్నారు. ఇష్టమొచ్చిన ధరలు చెప్పి రైతులను ఇరకాటంలో పెడ్తున్నట్లు తెలుస్తోంది. "పూరిదాన్"ని గుళికలలో కలిపి రైతులకు హెచ్చుధరలో అమ్ముతున్నారని కొంత మంది తెలిపారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికపై ఈ తెగులు నివారణకు ప్రభుత్వం కృషిచేయాలని రైతులు కోరుతున్నారు. (వి)

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

ఈ క్రింద గల పనులు చేయటకుగాను ఈ క్రింది సంతకందారునిచే సీలువేసిన టెండర్లు తేదీ 6-4-84 మ. 3 గం.ల వరకు కోరబడుచున్నవి.

వరుస నెం.	పని వివరణ	పని సుమారు విలువ	చెల్లింపవలసిన ధరావతు సొమ్ము
	మె. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, లాందూరు నకు తలపెట్టబడిన పైడింగు పొడవున (1) మూరం కంకర (2) 50 ఎంఎం సైజు గట్టి రాతి కంకర (3) 25 ఎంఎం సైజు గట్టి రాతి కంకరను సరఫరా చేసి, పేర్చిపెట్టుట.	రూ. 3,00,020	రూ. 7500

టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయంనుండిపొందిన నిర్ణీతఫారములందే ఉండవలెను, టెండరు పత్రములను పెట్టె ఒకటి రు. 30/- లను చెల్లించి 5-4-1984 తేదీ సా. 5 గం.ల వరకు స్వయంగాను లేదా రు. 40 లను చీఫ్ క్యాషియర్ దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ లేదా డివిజనల్ క్యాషియర్ పే ఎస్. సి. రైల్వే, సికింద్రాబాద్/విజయవాడ/హుబ్లీ & గుంతకల్ వారికిగాని లేదా దక్షిణ మధ్య రైల్వేపైగల ఏదేని స్టేషన్ మాస్టరునకు గాని చెల్లించి పొందిన నగదు రసీదును టెండర్ ఫారములను సరఫరా చేయవలసిందిగా కోరు అభ్యర్థన వుత్తరంతో జతపర్చి పంపి తేదీ 31-3-1984 నాటి వరకు పోస్టుద్వారా పొందవచ్చును, ఈ కార్యాలయంకు సరాసరి చెల్లింపులు అంగీకరించబడవు. టెండరు ఫారముల ఖరీదు తిరిగి ఇవ్వబడదు, ధరావతు సొమ్మును 6-4-1984 నాడు మ. 2-30 గం.కు ముందుగా నగదుగా చెల్లించవలెను.

టెండర్లు తేదీ 6-4-84 నాడు మ. 3.30 గంటలకు తెరువబడును.

డివిజనల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) I
సికింద్రాబాద్.

PUB 587/83-84

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసుకు సవరణ

టెండరు నోటీసు నెం. CW/132/WV తేదీ 27-1-84 ను పాక్షికంగా సవరిస్తూ, టెండర్లను అందుకొను మరియు తెరచుటవు తేదీలను ఈ క్రింది విధంగా ఈ క్రింది సంతకందారునిచే పొడిగింపబడుచున్నది.

	ప్రతం నిర్ణయించినది	పొడిగింపబడినది (వరకు)
1) టెండర్లు అందుకొను గడువు తేది	12-3-84	19-3-84
2) టెండర్లు తెరచు గడువు తేది	12-3-84	19-3-84

టెండరు షేడ్యూలు తేది 16-3-84 మ. 1గం. వరకు వ్యక్తిగతంగా జారీ చేయబడును. టెండర్ల యితర వరతులలో ఎలాంటి మార్పులులేవు.

(సం) డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్) బిజి
సికింద్రాబాద్

PUB 584/83-84

Andhra Pradesh State Electricity Board

టెండరు నోటీసు నెం. 6/83-84

ఈ దిగువ నిలిపిన పనిని చేయుటకుగాను రిజిస్టర్డైన మరియు అనుభవం గల కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండరు తేదీ 22-3-1984 నాటికి ఈ దిగువ సంతకందారునిచే కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజు సా. 4 గంటలకు హాజరైన టెండరుదార్లు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. ఒకవేళ 23-3-84 వ తేదీ సెలవు దినముగా ప్రకటించిన పక్షంలో మరునటి రోజున అదే సమయంలో టెండర్లు అందుకోబడి, తెరువబడును.

వ. నెం.	స్పెసిఫికేషన్ నెం.	పని వివరణ	పని సుమారు విలువ	చెల్లింపవలసిన ధరావతు	టెండరు షెడ్యూలు ధర
1)	SE (O) NZB. TECH -49/ 83-84	ఇక్రపల్లి 33/11 కె.వి. సబ్-స్టేషన్ వద్ద కంట్రోలు రూమ్, నివాస మరియు నివాసేతర భవనాల నిర్మాణం.	3.50 రూ. లక్షలు	8,750 రూ.	52-50 రూ.

ఆసక్తిగల టెండరుదారులు టెండరు షెడ్యూళ్ళ ఖరీదును నగదుగా యీ క్రింది సంతకందారుని కార్యాలయంలోని క్యాష్ కౌంటరు నందు 12-3-1984 నుండి 21-3-84 నాటి వరకు ఏ పని రోజునైనా ఉ. 10.30 మరియు మ. 12.00 గం.ల మధ్య చెల్లించి గాని, లేదా అక్కడుండు అసిస్టెంట్ ఆఫీసర్, ఎస్ఎండిబల్, ఏ.పి.ఎస్.ఇ.బోర్డు, నిజామాబాద్-503.001 వారి పేర్న తీసికొన్న డిమాండు డ్రాఫ్టు ద్వారా గాని చెల్లించి, స్పెసిఫికేషన్ నందును స్పష్టంగా తెలియజేస్తు టెండరు షెడ్యూళ్లను తేది 12-3-84 నుండి 21-3-84 నాటి వరకు ఆఫీసు వేళలలో పొందవచ్చును. పోస్టు ద్వారా టెండరు షెడ్యూళ్లు కొనుగోలు నైయదలచిన టెండరుదారులు తపాలా ఖర్చుల నిమిత్తం స్పెసిఫికేషన్‌కు అదనంగా రు. 5 లను చెల్లింపవలెను. తపాలా అలస్యములకు ఏ.పి.ఎస్.ఇ. బోర్డు బాధ్యత వహించదు. ఎట్టి పరిస్థితుల యందును టెండరు షెడ్యూళ్ల ఖరీదు తిరిగి యివ్వబడదు.

ఎదైనా లేదా అన్ని టెండర్లను ఏ కారణం తెలియజేయకనే తిరస్కరించే అధికారం యీ క్రింది సంతకం దారునికి కలదు తెలియజేసిన ప్రకారం టెండరుదారుడు పూర్తి దరావత్తును చెల్లింపవలెను. టెండరు గల కవరు మీద డి.డి.నంబరు, మొత్తము, టెండరు స్పెసిఫికేషన్ నంబరును వివరంగా వ్రాయవలెను. ఈ వివరణలు మరియు దరావతు సొమ్ము లేని టెండరు వెంటనే తిరస్కరింపబడును.

పని పూర్తి చేయవలసిన సమయం: (10) నెలలు. అగ్రిమెంటు స్వభావం: లంప్‌సం.

(సం) ఇ. జె. కె. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్, నిజామాబాద్.

ఫోన్ నం. 291.
తంతి: Operation
DIPR No. 13/Ad.II/C4/84

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు

రీజినల్ హౌసింగ్ యింజనీరు వారి కార్యాలయము,
ఎ. పి. హౌసింగు బోర్డు, కర్నూలు రీజియన్, కర్నూలు.

టెండరు నోటీసు నెం. 15/83-84/HD/RHE/KNL/84 Tenders తేది 3-3-84

టెండరు నోటీసు

ఈ క్రింద గల విడి విడి పనులు చేయుటకై సీలు వేసిన టెండర్లు రీజినల్ హౌసింగు ఇంజనీర్, కర్నూలు వారిచే ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్, ఎ. పి. డబ్ల్యు. డి., ఆర్ అండ్ బి, మరియు జి. వో. నెం. 491, ఎ. డబ్ల్యు డి. తేదీ-14-5-74 నందు సవరించబడిన విధముగా గల తగిన రిజిస్టరీ కాంట్రాక్టర్ల నుండియు మరియు యిటువంటి స్వభావము మరియు తరహా పనులు నిర్వహించుటలో అనుభవం గల సంస్థల నుండియు సీలు వేసిన టెండర్లు 12-4-1984 తేదీ నాడు మధ్యాహ్నము 3 గంటలకు (బి.ఎస్.టి.) హాజరైన టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. పదవ టెండర్లు డిమాండు డ్రాఫ్టు ద్వారా ఖరీదు చెల్లించిన పిదప ఎ. పి. హౌసింగ్ బోర్డ్ వారిచే సప్లయి చేయబడిన నిర్ణీత ఫారములందే వుండవలెను.

(ఎ) పై టెండరు షెడ్యూళ్లకై దరఖాస్తులు చేరుటకు ఆఖరు తేది. 4-4-84 (బి) టెండరు షెడ్యూళ్లు తేది: 7-4-84 నుండి 9-4-84 వరకు లభించును.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా మొత్తం	టెండరులో పాటు 1½% వంతున ధరావత్తు సొమ్ము	టెండరు డాక్యుమెంటు ఖరీదు (తిరిగి ఇవ్వబడదు)	పని పూర్తికి గడువు	అర్హులైన కాంట్రాక్టర్ల కనీస తరగతి
1	2	3	4	5	6	7
		రూ	రూ	రూ		
1.	అనంతపూరు వద్ద 1 వ దళ క్రింద 288 MIG గృహములకు లోపలి శానిటరీ బిగింపులు (Internal sanitary fittings) ఏర్పాటు చేయుట.	1,65,000	2,475	115	3 నెలలు	1 వ తరగతి శానిటరీ మరియు నీటి సరఫరా
2.	అనంతపూరు వద్ద 1 వ దళ క్రింద 689 LIG-I మరియు 33 LIG-II గృహములకు లోపలి శానిటరీ బిగింపులు ఏర్పాటు చేయుట.	4,05,000	6,075	126	డిటో	డిటో
3.	అనంతపూరు వద్ద 1 వ దళ క్రిందగల 288 MIG గృహములకు లోపలి నీటి సరఫరా(Internal water supply fittings) బిగింపులు ఏర్పాటు చేయుట.	1,05,000	1,575	115	డిటో	డిటో
4.	అనంతపూరు వద్ద I వ దళ క్రింద గల 689 LIG-I మరియు 33 LIG-II గృహములకు లోపలి నీటి సరఫరా బిగింపులు ఏర్పాటు చేయుట.	2,65,000	3,975	126	డిటో	డిటో
5.	అనంతపూరు వద్ద I వ దళ క్రింద 288 MIG గృహములకు వెలుపలి డ్రయినేజి (External Drainage) ఏర్పాటు చేయుట.	2,65,000	3.975	126	డిటో	డిటో
6.	అనంతపూరు వద్ద I వ దళ క్రింద 689 LIG-I మరియు 33 LIG-II గృహములకు వెలుపలి డ్రయినేజి ఏర్పాటు చేయుట.	6,60,000	9,900	189	డిటో	డిటో
7.	అదోని వద్ద 1 వ దళ క్రింద 67 MIG, 211 LIG-I, మరియు 46 LIG-II గృహములకు వెలుపలి డ్రయినేజి ఏర్పాటు చేయుట.	3,80,000	5,700	147	డిటో	డిటో

నిబంధనలు

1. టెండరు డాక్యుమెంట్లకై పంపు దరఖాస్తులోపాటు టెండరు డాక్యుమెంట్ల ఖరీదు క్రింద రీజినల్ హౌసింగు ఇంజనీర్, ఏ. పి. హౌసింగ్ బోర్డ్, కర్నూలు వారి పేర్న డిమాండు డ్రాఫ్టును జతపర్చి తేది. 12-4-84 వరకు అందులాగున పంపవలెను.
2. టెండరు షెడ్యూళ్ల కొరకు పంపు దరఖాస్తులో (i) ఏ. పి. హౌసింగు బోర్డులో తగిన తరగతి యందు రిజిస్టరైనట్లు గల ఉత్తర్వు నకలు (ii) గత 3 ఏండ్ల కాలములో నిర్వహించిన పనుల జాబితాను పనులకు సంబంధించిన ఇంజనీరు ఇన్ చార్జిచే సర్టిఫై చేయబడిన కాపీని జతపర్చి పంపవలెను.
3. అర్హత గల దరఖాస్తుదారులకు టెండరు షెడ్యూళ్ల తేది- 7-4-1984 నుండి 9-4-1984 వరకు (రెండు రోజులు చొరి అయితే నెలవు దినములు మినహాయించి) ఆఫీసు పని వేళల యందు జారీ చేయబడును. టెండరు షెడ్యూళ్లు స్వయముగా గాని లేదా టెండరు షెడ్యూళ్ల జారీచేయవలసిందిగా దరఖాస్తుదారుడు ఒక ప్రత్యేకమైన రీతిలో పంతకం ఆథెన్టు చేసి పంపి ఒక అధికార ఏజెంటు ద్వారా గాని పొందవచ్చును. ఎట్టి పరిస్థితులలోను టెండరు షెడ్యూళ్లు పోస్టు ద్వారా పంపబడవు.
4. పై పనికి ఎదురుగా చూపిన దరావతు సొమ్మును ఈ క్రింది సంతకం దారుని పేర్న ఏదేని గుర్తింపబడిన షెడ్యూలు బాంకు నుండి డిమాండు డ్రాఫ్టు రూపంలో పొంది టెండరుకు జతపర్చి పంపవలెను. చెక్కులు, చలానాలు వగైరాలు అంగీకరింపబడవు. విజయము పొందిన టెండరుదారుడు మిగిలిన 1% ధరావత్తు సొమ్మును ఒప్పందం కుదుర్చుకొను సమయంలో క్రాసు చేసిన డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లింపవలెను.
5. ఆలస్యంగా చేరిన లేదా ధరావత్తు సొమ్ము లేకుండా గల టెండర్లు వెంటనే తిరస్కరింపబడును.
6. ఏ కారణము చెలియజేయకనే ఏ టెండరునైనా, లేదా అన్ని టెండరులను తిరస్కరించు అధికారం యీ క్రింది సంతకందారు కలిగియున్నారు.
7. ఎదురుచూడని కారణాలవల్ల టెండర్లు అందుకొనబడు తేది ఒక వేళ అసాధారణ సెలవు దినమైన పక్షంలో మరుసటి రోజున నిర్ణయించిన సమయంలో టెండర్లు అందుకోబడును.
8. మిగిలా అన్ని షరతులు టెండరు డాక్యుమెంట్లలో జతపర్చబడిన టెండరు నోటీసులో చదువుకొనవచ్చును,

రీజినల్ హౌసింగ్ ఇంజనీరు,
ఏ. పి. హౌసింగ్ బోర్డు, కర్నూలు.

భారత ప్రభుత్వము

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, ఐ.ఎస్.ఆర్.ఓ. షార్ సెంటర్ ఫారెస్ట్రీ అండ్ హార్టికల్చర్ సెక్షన్

నోటిఫికేషన్ నం DOS/ISRO/SC/F&H/Exp/07/83-84
తేది 28-2-84

ఈ క్రింది గల పనులు చేయుటకై యిటువంటి స్వభావం మరియు స్థాయి గల పనులు చేయుటకై అనుభవం గల కాంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారములో సీలు వేసిన టెండరు భారత రాష్ట్రపతి తరపున కంట్రోలర్, ఎస్‌హెచ్ ఏ ఆర్ సెంటర్ వారిచే 23-3-1984 నాడు మ. 3 గం.లకు లేదా అంతకు ముందుగా హెడ్, ఫారెస్ట్రీ మరియు హార్టికల్చర్ సెక్షన్, ఎస్. హెచ్ ఏ ఆర్ సెంటర్, శ్రీహరికోట-524124 వారికి చేరునట్లు కోరబడుచున్నవి.

యూనిట్ నం.	స్థలం	పని వివరణ	ప్రాంతం	దరావతు సొమ్ము	సుమారు ఖరీదు
ఎ)	సౌత్ కోస్టల్ ఏరియా(బీచ్ పాయింట్ సమీపం)	స్పెసిఫికేషన్లు మరియు షెడ్యూళ్ల లో వున్న ప్రకారం కలపుతీత మరియు నీరుపోయుట వగైరా వంటి పనులలో చేరి పడిచెట్ల మొక్కలను 1 సంవత్సరం నిర్వహించుట,	11	305	12000
బి)	డిటో	డిటో	23.72	655	26,000
సి)	సౌత్ కోస్టల్ ఏరియా (తెట్టిపేట సమీపం)	డిటో	13	370	14,700
డి)	డిటో	డిటో	25	710	28.250
ఇ)	డిటో	డిటో	10	285	11,300

గమనిక: టెండరు దారులు తమ యిష్ట ప్రకారం పనిలోని ఏదైనా ఒక భాగంనకుగాని, లేదా అన్ని భాగములకు కోట్ చేయవచ్చును. ప్రతిభాగం విడివిడి టెండరు దార్లకు గాని లేదా అన్ని భాగాలను ఒకే టెండరుదారునికి యిచ్చుటకు యీ డిపార్టుమెంటు అధికారం కలియున్నది.

నియమ నిబంధనలు మరియు టెండరు డాక్యుమెంట్లను ప్రాతమూలకంగా అభ్యర్థన పెట్టుకొని, దానితోపాటు టెండరు డాక్యుమెంట్ల ఖరీదు క్రింద రు 100 లను అక్కౌంట్సు ఆఫీసర్, ఎస్ హెచ్ ఏ ఆర్, సెంటర్ వారి పేర్న పోస్టాఫీసు/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీహరికోట వద్ద చెల్లింపబడునట్లు పోస్టల్ ఆర్డరు/డిమాండ్ డ్రాఫ్టును పంపి హెడ్, ఫారెస్ట్రీ అండ్ హార్టికల్చర్ సెక్షన్, ఎస్ హెచ్ ఏ ఆర్ సెంటర్, శ్రీహరికోట-524124 నెల్లూరు వారి కార్యాలయం నుండి 22-3-1984 నాటి వరకు ఏ పనిరోజున నైనా ఉ. 10 గం. మరియు సా. 4 గం.ల మధ్య పొందవచ్చును.

davp 613(448) 83.

తప్పక చదవండి!

భారతి

సాహిత్య మాసపత్రిక

తెలుగువారి సంస్కృతికి ప్రతిబింబం

ఇప్పుడు అనేక ఆకర్షణీయమైన మార్పులతో వెలువడుతోంది.

విడి ప్రతి: రూ. 4-00

టంగుటూరు కాల్పులు: పౌరహక్కుల సంఘం నివేదిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 12:

టంగుటూరు (ప్రకాశం జిల్లా) లో పొగాకు రైతులపై జరిపిన పోలీసు కాల్పులు అక్రమమని తమ దర్యాప్తులో తేలినట్టు ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం తెలిపింది. ఈ కాల్పులకు తమకు నోటిమాటగా ఉత్తర్వులు వున్నట్టు పోలీసులు చెప్పినా, ఆర్. డి. వో. కాని మరో అధికారి గాని ఉత్తర్వులు ఇవ్వలేదని సంఘం ప్రధాన కార్యదర్శి కాకర్ల వై. రాజ్యవర్ధనమూర్తి అన్నారు.

న్యాయవిచారణలో తేలిన దాకన్నా తమ్మాయిదారు దర్యాప్తులో విస్మృతమైన కథనాలు లేవాయని ఆయన చెప్పారు. లాఠీచార్జికాని, బాష్పవాయు ప్రయోగానికి గాని, కాల్పులకు కాని అనుమతి లేదు. కాల్పులలో ముగ్గురు చనిపోయారు. ఆర్. డి. వో. పోస్టుచేసి, కాల్పులకు తాను అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ఆర్. డి. వో. మాటను న్యాయవిచారణ అధికారి నమ్మకపోవడానికి తమకు ఆధారాలు కన్పించాయని డా. మూర్తి ఇక్కడ విలేకరులకు చెప్పారు.

ఒంగుటూరులో ముగ్గురు చనిపోతే ప్రభుత్వం న్యాయవిచారణకు ఉత్తర్వు జారీచేసి, కుటుంబాలకు రూ.10వేల సహాయం మంజూరు చేసింది కాని బుమ్మంజిల్లా అన్నపరెడ్డి వద్దలో పోలీసు కాల్పులలో పలుగురు చనిపోతే ప్రభుత్వం కేవలం మేజిస్టీరియల్ విచారణ జరిపించింది. మృతుల కుటుంబాలకు రూ. ఐదువేల సహాయంగా ఇచ్చింది. ప్రభుత్వం ఇలా పక్షపాతం వహిస్తుందా ఎందుకు చూపిస్తున్నదో అనూహ్యంగా వుందని ఆయన అన్నారు.

నెల్లూరు జిల్లా పొదలకూరు పోలీసులు ఒక రైతు మృతికి కారణమైన పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలి. అక్కడి నుంచి పోలీసు అధికారులను తక్షణం బదిలీ చేయాలని ఆయన కోరారు.

పోలీసులు భూస్వాములకు సేవకులుగా ఉద్యోగం చేస్తూ పేదలను హింసిస్తున్నారని ఆయన అన్నారు. నరహంతకుడుగా పేరు పొందిన ఎస్. ఐ. నరసింహారావు ఇప్పుడు ఎక్కడ పనిచేస్తున్నారు? అని ప్రశ్నించారు. నరసింహారావు ఇప్పుడు ఎక్కడ పనిచేస్తున్నారో తెలియదని ఆయన అన్నారు.

కరీంనగర్ జిల్లాలో జరిగిన రాజకీయహత్యలను విరసిస్తున్నామని ఆయన చెప్పారు. పౌరహక్కులసంఘం నాలుగుజిల్లాల సదస్సులు పూర్తయ్యాయి. ఆదివారం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల సదస్సు, గుంటూరు జిల్లా సదస్సు జరిగాయి.

ప్రొద్దుటూరు రవివర్మ చిత్రకళా సమితి నిర్వహించిన చిత్రకళా ప్రదర్శన సభలో పోలీసు సూపరింటెండెంట్ శ్రీ హుడా ప్రసంగిస్తున్న దృశ్యం.

కంటెంజెన్సీ ఉద్యోగుల దర్నా నిర్ణయం

హైదరాబాదు, మార్చి 12:

ఆంధ్రప్రదేశ్ లాస్టు గ్రేడు మరియు కంటెంజెన్సీ ఉద్యోగుల కేంద్ర సంఘ జనరల్ కౌన్సిల్ సమావేశము ఇక్కడ జరిగింది. రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ కె. ఓదయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశములో సిటి. జిల్లా, తాలూకా మరియు ప్రాజెక్టుల నుండి ప్రతినిధులు హాజరయినారు.

ప్రభుత్వం 1983 వ సంవత్సరములో 5 సంవత్సరములు సర్వీసు పూర్తి చేసిన కంటెంజెన్సీ ఉద్యోగులకు నెల వేతనము రూ. 290 కు పెంచుతూ ఏ. ఏ. డి. ఏ, హెచ్. ఆర్. ఏ. ఇస్తూ జారీచేసిన ఉత్తర్వులకు లాస్టు గ్రేడు సర్వీసు రూల్సు వర్తింప చేయనందుకు ఈ సమావేశం నిరసన తెలిపింది.

5, 10 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులను లాస్టు గ్రేడు ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలని ప్రభుత్వము 1981 వ సంవత్సరములో ఉత్తర్వులు జారీ చేసినా ఇప్పటికీ కొన్ని కార్యాలయములలో ప్రాజెక్టు స్థాయిలలో అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యవైఖరి వహిస్తున్నారని ఈ సమావేశం విమర్శించింది. 1-4-81 నాటికి 5, 10 సంవత్సరములు సర్వీసు పూర్తి చేసిన, మరియు 1-4-81 తర్వాత 5 సంవత్సరములు పూర్తి చేసిన కంటెంజెన్సీ ఉద్యోగులను లాస్టు గ్రేడు ఉద్యోగులుగా కన్వర్షన్ చేస్తూ ఇట్టి ఉద్యోగులకు రావలసిన బకాయిలు ఇచ్చుటకు ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తూ, ఈ ఉద్యోగులకు న్యాయము జరుగని ఎడల ఏప్రిల్ మొదటివారంలో సచివాలయందగ్గర ధర్నా చేయుటకు ఈసమావేశంలో నిర్ణయించారు. లాస్టు గ్రేడుగా కన్వర్షను అయిన వాచ్‌మన్లకు, స్వీపర్లకు, ఆయా ఉపాధ్యాయ మెంటులలో అప్రెంటిస్‌షిప్ శిక్షణ పొందిన ఇటిఉద్యోగులను నియమించాలని మరియు వాచ్‌మన్లకు 8 గంటల డ్యూటీ నిర్ణయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ పథకం కొన్ని జిల్లాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వున్న గోదాములలో పనిచేయు వాచ్‌మన్లను ఉద్యోగాల నుండి తొలగించినందుకు సమావేశం విరసన తెలిపింది,

పంచాయితీ సమితి ఆధ్వర్యములలో యున్న పాఠశాలలో పనిచేయు పార్ట్-టైం ఉద్యోగులకు పెంచినట్లే ప్రభుత్వ కళాశాలల్లో ప్రభుత్వ కార్యాలయములలో పని చేయు పార్ట్-టైం ఉద్యోగులకు కూడ నెల వేతనమును 150 కు పెంచాలని ఈ సమావేశము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది,

సాంఘిక సంక్షేమ హాస్టల్సులో పని చేయు ఉద్యోగులకు షిఫ్టింగ్ డ్యూటీల పద్ధతి పెట్టాలని పిల్లల సంఖ్యనుబట్టి ఉద్యోగుల సంఖ్యను పెంచాలని డిమాండు మంజూరు చేయాలని, నెల వేతనము పొందు ఉద్యోగులను పర్మినెంటు చేయాలని ఈ సమావేశము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

"స్వతంత్ర కాశ్మీర్": లిబరేషన్ ఫ్రంట్ నినాదం

ఇస్లామాబాద్, మార్చి 12:

స్వతంత్ర కాశ్మీర్ తమ ఉద్యమని ఇది సాధించేదుకు రాజకీయంగా, దౌత్య పరంగా, సాయుధ పద్ధతిలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని జమ్మూ కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ అమానుల్లా ఖాన్ ఒక పాకిస్తాన్ పత్రికకు ఇచ్చిన ఇంటర్‌వ్యూలో చెప్పారు,

పాకిస్తాన్ కాశ్మీర్‌ను పొందలేకని, యుద్ధం ద్వారా గాని, రాజకీయ విధానం ద్వారా గాని పాకిస్తాన్‌కు ఇది సాధ్యం కాదని ఆయన అన్నారు. కాశ్మీర్ సమస్య గురించి అలోచించేటప్పుడు "స్వతంత్ర కాశ్మీర్" ప్రతిపాదన కూడా మనసులో వుంచుకోవాలని ఆయన పాకిస్తానీ నేతలను, రాజకీయనాయకులను కోరారు.

స్విట్జర్‌లాండ్, ఆస్ట్రియా, స్వీడన్ వలె తటస్థ కాశ్మీర్ ఏర్పడితే భారత, పాకిస్తాన్ మధ్య శాంతికి వారిధిగా పని చేస్తుందని ఆయన అన్నారు.

భారతదేశంలోని జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం, పాకిస్తాన్‌లోని అజాద్ కాశ్మీర్ కంటే అభివృద్ధి సాధించిన విషయం శ్రీ అమానుల్లాఖాన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. జమ్మూ - కాశ్మీర్ రాష్ట్రంలో రెండు విశ్వ విద్యాలయాలు, రెండు ఇంజనీరింగ్ కాలేజీలు, రెండు వైద్య కళాశాలలు, ఒక వ్యవసాయ కళాశాల నంగా, ఆజాద్ కాశ్మీర్‌లో పేదకు మాత్రం ఒక విశ్వవిద్యాలయం వున్నదని ఆయన చెప్పారు.

కాశ్మీర్ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న వారికి పాకిస్తాన్‌లో లభించే సత్కారం ఏమిటో తమకు తెలుసునని. ఇండియన్ ఏజెంట్లని ముద్రవేసి తమలో చాలామందిని జైళ్లుపాలుచేసి, చిత్రహింస పెట్టారని ఆయన అన్నారు.

అయినా పాకిస్తాన్‌కు మంచి జరగాలనే కాయు కోరుతున్నామని, స్వతంత్ర కాశ్మీర్ పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకి, రక్షణ వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుందని శ్రీ అమానుల్లా ఖాన్ అన్నారు.

మీ వాళ్ళను చక్కదిద్దండి: ఇం. కాం. అధిష్టానవర్గానికి జ్యోతిబసు లేఖ

కలకత్తా, మార్చి 12,

పశ్చిమ బెంగాల్‌లోని కాంగ్రెస్ (ఐ) నాయకులను క్రమశిక్షణతో మెలగవలసిందిగా కాంగ్రెస్ (ఐ) అధిష్టానవర్గం బుద్ధి చెప్పాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసు కేంద్ర హోంమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకి రాసిన లేఖలో పేర్కొన్నారు. ముందుగా శ్రీ బసు ఫోన్‌లో శ్రీ నరసింహారావుతో మాట్లాడారు.

అసెంబ్లీలో జరిగిన సంఘటనపై లేనిపోని వార్తలు కల్పించి ఢిల్లీనగర వేగారని, ఆయన ఆశ్చర్యపడినట్లు శ్రీ పి. వి. కి తెలిపారు.

కాంగ్రెస్ (ఐ) ఎం. ఎల్. ఏ లను ఇద్దరిని అసెంబ్లీలో బంధించి భావ మోడా సంఘటన పరిరాష్ట్రపతి చెరుకుందని రిక, అబద్ధపు వార్త పుట్టించారు. దానిని శ్రీ బసు ఉత్తరంలో పేర్కొన్నారు.

అన్నిటికంటే శుక్రవారంనాడు జరిగిన సంఘటన పరిరాష్ట్రపతి చెరుకుందని రిక, అబద్ధపు వార్త పుట్టించారు. దానిని శ్రీ బసు ఉత్తరంలో పేర్కొన్నారు.

హోంశాఖమంత్రికి, ప్రధానికి కూడా చెరవేసినట్లు శ్రీ బసు వ్యాఖ్యానించారు. లోక్ సభ స్పీకరు వి. బి. స్పీకరుకు రాసిన ఉత్తరంలో వారిచరిని వంత మార్చివేస్తే చేర్కొన్నారని శ్రీ బసు లేఖలో తెలియజేశారు

సుదీర్ఘమైన శ్రీ బసు ఉత్తరంలో అసెంబ్లీ కార్యకలాపాలసజావుగా కొనసాగేలా చేయడానికి కాంగ్రెస్(ఐ) సభ్యులు ఎలాంటి పాత్ర వహించారో తెలిపారు. నాలుగు రోజుల క్రితం కూడా కాంగ్రెస్(ఐ) సభ్యులు ఇదేవిధంగా ప్రవర్తించారో తెలిపారు. ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ఆ పార్టీ నాయకులు ఎలా వ్యవహరించాలో తెలియజేయవలసిందిగా కోరారు.

నేతాజీ చిత్రం: బ్రిటన్‌కు భారత్ అభ్యర్థన

న్యూఢిల్లీ మార్చి 12:

గ్రేగెనెర్ టి.వి. నేతాజిపై తీసిన చలన చిత్రాన్ని ఇక్కడ ప్రదర్శించడం జరుగనందున మైత్రీ ఇవ్వటంలో బ్రిటిష్ ప్రభుత్వం తమ చలనచిత్ర సహకారాలని భారత ప్రభుత్వం కోరింది. శ్రీ సురేంద్రనాథ్ బోస్ వ్రాసిన లేఖకు విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాధానంగా ఈ విషయం చెప్పుతూ భారత్ ఇదివరలో చేసిన కృషి ఫలించలేదని చెప్పారు.

ఆహమ్మదాబాద్‌లో అంధుల క్రికెట్ మ్యాచ్

అహమ్మదాబాద్ మార్చి 12:

అంధులమధ్య రోజుల ఎగ్జిబిషన్ క్రికెట్ మ్యాచీ ఇక్కడిజరిగింది శ్రీలంక అంధుల క్రికెట్ అఫ్‌గాన్ జట్టుతో గుజరాత్ అంధుల క్రికెటర్ల జట్టు ఈ మ్యాచీ ఆడాడు.

ఈ మ్యాచీలో శబ్దం చేసే బంతి ఒక దానిని వాడుతున్నారు. దానిని ఆస్ట్రేలియా నుంచి ప్రత్యేకంగా తెప్పించారు. బాళీ గొట్టాలను క్రింద పైన తలిపి స్టంపులుగా వాడుతున్నారు, బంతి తగ్గి వాటికి తగిలితే అవి పెద్ద శబ్దం చేస్తాయి. బౌలర్ ప్రతి రెండవరికి ఎదురుగా నిల్చుని ఉన్నప్పుడు "రెడీ-రెడీ-రెడీ" అని అరుస్తాడు.

మొదటి ఇన్నింగ్స్‌లో శ్రీలంక జట్టు 128 పరుగులు చేయగా, గుజరాత్ ఎనిమిది వికెట్లకూ 40 పరుగులు చేసి ఆటలో ఉంది. ఇదివరలో చెన్నపట్టారి క్రికెట్ మ్యాచీ జరిగింది. ఇప్పుడు అంధుల క్రికెట్ మ్యాచీ జరుగుతోంది

మధ్యాహ్న భోజన పథకానికి అదనపు నిధులు మంజూరు

హైదరాబాదు, మార్చి 12:

మధ్యాహ్న భోజన పథకానికి గాను రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రు. 7 కోట్లు మంజూరు చేసింది.

1983-84 కు గాను ఇదివరలో మంజూరు చేసిన రూ. 3 కోట్లకు ఇది అదనంగా మంజూరయింది. పౌర సరఫరాల సంస్థ మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన నియ్యం, పప్పు, పామాలిన్ నూనె సప్లయి చేసినందుకు ఈ మొత్తాలు ఆ సంస్థకు చెల్లిస్తారని అధికార ప్రకటన తెలియచేసింది.

అణుశక్తి జాల అన్వేషణకు బహుముఖ వ్యూహం

న్యూఢిల్లీ, మార్చి 12:

దేశంలో అణుఖనిజాలు లభించే ప్రాంతాలు కనుగొనేందుకు బహుముఖ వ్యూహం అనుసరిస్తున్నట్టు అణుశక్తి శాఖ సహాయ మంత్రి శ్రీ శివరాజ్ వి. పాటిల్ బుధవారం లోక్‌సభలో చెప్పారు.

అరవ ప్రదేశాలలో ఇందుకు సంబంధించిన వివిధ సర్వేల నిమిత్తం 22 కోట్ల రూపాయలు కేటాయించినట్టు ఆయన శ్రీ రామగోపాల్ రెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

బీహార్‌లో యూరేనియం నిక్షేపాలు కొన్నింటిని వెలికితీస్తున్నామని బీహార్ మధ్య ప్రదేశ్‌లోని కనుగొన్న వారి కొన్ని నిక్షేపాలను వెలికితీయవలసి వున్నదని మంత్రి తెలిపారు.

ఆదిలాబాద్ గ్రామాల్లో ఘర్షణలు: 6 గురి మృతి

హైదరాబాదు, మార్చి 12

ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో జరిగిన ఘర్షణల్లో ఆరుగురు గాయపడ్డారు. వీరిలో నలుగురు పోలీసులు,

జిల్లా లో తీవ్రవాదుల స్థావరాలైన మూడు గ్రామాల్లో వారికోసం గాలింపు దానికి 3 ప్లాటూన్ల పోలీసులు వెళ్ళారని, వారిపై గ్రామస్థులు దాడి జరిపారని పోలీసులు తెలియజేశారు.

సాహాసాలా గ్రామంలో గిరిజనులు గొడ్డళ్ళు, బరిశలతో దాడి చేయటానికి వచ్చారని, వారిని చెదరగొట్టడానికి పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారని కూడా పోలీసు వర్గాలద్వారా తెలిసింది. ఈ మూడు గ్రామాల్లో 52 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రు. 40,000 విలువచేసే బహుమతులు గెలవండి.

15 బహుమతి : ఎల్జీ మోటార్ సైకిల్ విలువ రు. 13,000 నగదు. 2 రెండవ బహుమతులు : కలర్ టివి విలువ రు. 9,000 నగదు బహుమతులు. 10 మూడవ బహుమతులు : క్యాసెట్ ప్లేయర్ వేరు గడియారాలు విలువ రు. 900 నగదు బహుమతులు.

200 పెన్సిల్-కేస్-స్క్రైబర్‌లు ప్రతి వారం !

- 100 మూడు పీస్‌లు పెన్సిల్-కేస్-స్క్రైబర్‌లు తగ్గింపు ధర రు. 480/-.
- 100 రెండు పీస్‌లు పెన్సిల్-కేస్-స్క్రైబర్‌లు తగ్గింపు ధర రు. 315/-.
- 100 రెండు బ్యాండ్‌లు స్క్రాప్‌బుక్‌లు తగ్గింపు ధర రు 220/-.

ఇది చెయిన్ లింక్ పద్ధతి స్క్రాప్ అమ్మకాలను పెంచేందుకు ఉద్దేశించిన పద్ధతి.

ఈ స్క్రాప్ మూడు పద్ధతుల్లో, ఏ పద్ధతుల్లో కూడా 57 పద్దు వరంగా 15 నుంచి 23 వరకే అంకెలు వారు.

18+23+16 = 57 ఉదాహరణకి

17 19 21

22 15 20

మీరు చేయవలసిందల్లా : ఇదే వరంగా ఎటు చూసినా 60 పద్దు వరంగా మీరు పద్దుల్లో 16 నుంచి 24 వరకూ అంకెలు వారాలి.

మీ ఎంట్రీలను, తిల్లుగానికం పైన, లేదా పోస్ట్ కార్డు పైన ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రం వ్రాసి 15 రోజులలోగా పంపండి. ఎక్కువ మంది ఎవరికి ఎంట్రీ చేయబడలో రాసిన జట్టి కన్న పద్దుల్ని పెట్టిస్తారు ఆ వారంలో అందిన కరెక్టు ఎంట్రీల ఆధారంగా ప్రతి వారం తగ్గింపు ధరలకు బహుమతులను ఇస్తాడు. ఎలక్ట్రానిక్ పోస్ట్ ద్వారా తెలియజేస్తాడు లక్కీ నెంబర్ తుది నిర్ణయం ఆప్పు ఎవరికి రిజిస్ట్రేషన్ పద్ధతి ప్రకారం రోజు ఉంటాయి

PRIMIER ELECTRONICS (TEL)
Post Box No. 6208, Ramesh Nagar, New Delhi-110015

మూలంలో పన్ను రాబట్టడం మీ కర్తవ్యం

జీతాలు, వడ్డీ, లాటరీ, క్రాస్ వర్డ్ పజిల్స్, గుర్రపు పందాలు వగైరాల మూలంగా గెలుపొందిన సొమ్ము, ఇన్సూరెన్సు కమీషన్ (పారితోషికం, బహుమతులతోసహా) కాంట్రాక్టరు, సబ్ కాంట్రాక్టర్లు నాన్-రెసిడెంట్స్ వగైరాలకు మీరు సొమ్ము చెల్లిస్తున్నట్లయితే మరియు ఒక వేళ చెల్లించవలసిన సొమ్ము నిర్దేశించిన పరిమితులను మించి వుంటే ఈ క్రింది పనులు చేయడం శక్తిదీత్యా మీ బాధ్యత :-

- సదరు చెల్లించే సొమ్ము నుండి నిర్దేశిత రేట్ల ప్రకారం ఆదాయం పన్ను రాబట్టాలి.
- ఆ విధంగా రాబట్టబడిన ఆదాయ పన్నును గడువులోగా కేంద్ర ప్రభుత్వానికి జమకట్టాలి.
- మూలంగా రాబట్టిన ఆదాయపు పన్ను వివరాలు ఇస్తూ నిర్దేశిత పారంలో ఒక స్టేటు మెంటును మీ ఆదాయపు పన్ను అధికారికి దాఖలు పరచండి.

ప్రకటిత పరిమితులు మించిన పక్షంలో మూలం వద్ద పన్ను మినహాయింపు తర్వాత మొత్తాన్ని చెల్లించాల్సి వుండేవి ఈ విధంగా వుంటాయి.

	నిర్దేశిత పరిమితులు పన్ను విధించబడు మొత్తం
జీతం వడ్డీ (సెక్యూరిటీల మీద వడ్డీ గాకుండా)	రూ. 1,000
లాటరీ/క్రాస్డ్ వర్డ్ పజిల్స్	రూ. 1,000
గుర్రపు పందెములు	రూ 2,500
ఇన్యూరెన్సు కమీషన్	ఏ మొత్తమైన
కాంట్రాక్టర్లు లేదా సబ్-కాంట్రాక్టర్లకు చెల్లించే మొత్తము	రూ. 10,000
నాన్ రెసిడెంట్స్‌కి చెల్లించే మొత్తము	ఏ మొత్తమైన

మూలంలో సరైన విధంగా పన్ను రాబట్టకపోతే మరియు రాబట్టబడిన మొత్తం గడువు లోగా కేంద్ర ప్రభుత్వానికి జమకట్టకపోతే మీరు బాధ్యులవుతారు. ఈ సందర్భంగా అవసరమైన స్టేటుమెంటును నిర్దేశిత ఫారంలో అందులోని వివరాలలో పాటు ఆదాయపు పన్ను శాఖకు దాఖలు పర్చడం కూడా మరువకండి. సొమ్ము సకాలంలో చెల్లించి జరిమానాలు పడకుండా చూసుకోండి.

ఇతర వివరాలకు, మీ ఇన్‌కంటాక్స్ ఆఫీసరును గాని లేదా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరును గాని సంప్రదించండి.

డైరక్టర్ ఆఫ్ ఇన్స్పెక్షన్
(రిసర్చ్ స్టాటిస్టిక్స్ & పబ్లిక్ రిలేషన్స్)
ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంటు
న్యూఢిల్లీ-110001. DAVP 83/395

ఆంధ్రచిత్రవారపత్రిక

23-3-1984 సంచిక

★ కథలు :
మా పూరికి పొతంత్రం రాలేదు
బట్టతలోపాఖ్యానం
సొంతగానం
బ్రతుకు బరువు
సరమేధం

★ సీరియల్స్ :
కర్మయోగి
మారేడు దళం
గోరంత దీపం
కల నిజమైతే

★ వ్యాసాలు, శీర్షికలు :
ఉప్పులోయ, భార్యని హింసించడం మానసికబాధ్యమా, నవాగమాల, న్యూఢిల్లీ లేఖ, నా విదేశయాత్ర, ఇ వేమన పద్యాలు. మొ.

పై వారమే
నాలిక్కొస్తున్న సీరియల్ నవల
ఈ రాగాని కదే తాళం
రచన: చక్కిలం విజయలక్ష్మి

త్వరలో ప్రారంభం
తెలుగు-నీడ
రచన: వన్నెంపూడి రామచంద్రం

ప్రభుత్వ ఉత్తర్వునే దిక్కరిస్తున్న అధికార్లు

హైదరాబాద్, మార్చి 12: తూర్పు గోదావరి జిల్లా ఊబలంక గ్రామ రైతులకు చెందిన సదీపతం భూముల విషయంలో ప్రభుత్వం 1957లోనే జి. ఓ. జారీచేసినా అధికార యంత్రాంగం ఆ ఉత్తర్వును త్రొక్కిపట్టిన కారణంగా పోలీసుల నుంచి ఆ రైతులకు అన్యాయం జరుగుతున్న విషయం యిటీల వెలుగులోకి వచ్చింది.

ఈ గ్రామ రైతులకు చెందిన పంచాయితీ మ్యూటా భూములు 1000 నుండి 1000 సంవత్సరంలో మరియు 1944లో లభించినవి. ఆ గ్రామ రైతులు దాదాపు చేసుకున్న విజ్ఞప్తులను అనుసరించి రెవెన్యూ మంత్రి పరిశీలించి, ఆ భూములను నష్టపరిచి, ఎవరికి వారికి అప్పగించడంలేదా ఉత్తర్వు చేసి పరిశీలించి చూడగలిగిన జిల్లా రెవెన్యూ యంత్రాంగం మాత్రం దాని అమలు జరగకుండా దాటవేయడమే కాక, ఆ భూములను ఇవ్వడానికి కొన్ని షరతులను ప్రవేశపెట్టడంతో అసలు యుద్ధమారంభమైంది. రైతులు పట్టుదలగా నిలబడ్డారు.

1957లో సుమారు 150 ఎకరాల పరిపాతం భూమిలో సుమారు 20 ఎకరాలను మాత్రం 1957, 1979, 1981 సంవత్సరాలలో యజమానులకు అప్పగించారు. ధనం, పలుకుబడి, ఉన్న రైతులు తమ భూములను తిరిగి పొందగా, సుమారు 40 మంది పేద రైతులు మాత్రం తమ భూములను పొందలేక విన్నపాలతో ఉన్నారు.

పాలకేర్ల క్రింద పేరు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు అమలుజరగకపోవడానికి అధికార యంత్రాంగంలోని అలసత్వం, కొంతమందికు అవినీతి కారణం కాగా, ఆ ఉత్తర్వును దిక్కరించి తమ భూములను మరొకరికి కౌలుమీద్వగం చేసేందు ప్రభుత్వ ధిక్కారమని, ఆ ప్రభుత్వం యంత్రాంగంలో తప్పు పనులను అవినీతికి తావ్యాగామని పేరు పిర్యాదు చేస్తున్నారు.

1957 నాటి జి. ఓ. లోను అధికారులు పూర్తిగా అమలుజరగకపోవడానికి కారణం ఏమిటి? పైగా ఈ జి. ఓ. మధ్యలోంచి కొన్ని అంశాన్ని ప్రారంభించడంలో అప్రస్తుతం ఏమిటి? ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యని తరుకు వ్యాయం సేకరాన్నాని పేరు విజ్ఞప్తి చేస్తున్నారు.

మార్చి 15 నుండి రేవు కార్మికుల సమ్మె

విశాఖపట్నం, మార్చి 12:

దేశంలోని పది ప్రధాన రేవులలో పని చేస్తున్న 3 లక్షల మంది కార్మికులు తమ కోర్కెలకు సిద్ధపడుగా మార్చి 15 నుంచి సమ్మె జరుపుతారని భారత రేవు, డాక్ కార్మికుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. భద్రం తెల్పారు.

రాయలచెరువులో కోళ్ళ ఫారం

అనంతపురం మార్చి 12:

అనంతపురం జిల్లా రాయలచెరువు గ్రామంలో రూ. 7 లక్షల బడ్జెట్‌తో కోళ్ళఫారం పెట్టి యువకులు లాలబాబారావు మిత్రం ప్రారంభించారు.

చిన్న చిన్న చప్పరింపులలో రుచులు పూర్తి అయినాయి

కొద్ది కాలాన్ని పిమ్ములను చల్లబెడకాయి కొన్ని వస్తువులు. వారిలోనే ఉన్నాయి కొన్ని సంవత్సరాలపాటు వాడ్యకా ముద్రితమైన ఫ్యాన్స్. చిరకాలం పని చేసేందుకుగానే తయారు చేయబడినవి ఓరియంట్ ఫ్యాన్స్. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అతి మన్నికతమైన వస్తు సామగ్రిలను వాడబడుతున్నాయి వీటి తయారీలో.

ఓరియంట్ ఫ్యాన్స్ మారెంటుకోవేందుకు ఎన్నో మోడల్స్‌లో లభిస్తున్నాయి. సీలింగ్, టేబిల్, బ్రాకెట్ మరియు పెడస్టల్ మోడ్ అందుబాటులో ఉన్న వరసమైన రంగులకు లభిస్తున్నాయి.

ఓరియంట్ ఫ్యాన్స్ అలా నడుస్తూనే ఉన్నాయి



CC/OGI-2/84 TEL

ఓరియంట్
జీవితాంతం ఒక మేలిమైన హామీ

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు 1938 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారినామ సం. ఫాల్గున శు. దశమి, మంగళవారం.

1984వ సం. మార్చి 13: మంగళవారం, శు. దశమి సా. 8.42 ఏకాదశి : ఉ. 6.08 పునర్వసు : వ. 3.48 వర్జ్యం : రా. 11.07 మొదలు 12.35 వరకు.

1984వ సం. మార్చి 14 : బుధవారం, శు. ద్వాదశి: రా. 2.5), పుష్యమి : వ. 1.45, వర్జ్యం : రా. 1.11 మొదలు 2.37 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
కొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారినామ సం. ఫాల్గుణ శు. దశమి : మంగళవారం

ఆర్థికమంత్రి ఆదేశం

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ జాతీయం చెయ్యబడిన ఇరవయిఒక్క బాంకుల అధ్యక్షులనీ పిలిపించి వారికి ఒక ఆదేశాన్ని ఇచ్చారు. రాబోయే రెండునెలలలో స్వయం ఉపాధి కల్పన పథకంకింద రు. 200 కోట్లు పంచమని ఆయన వారికి చెప్పారు. స్వయం ఉపాధికల్పన కింద ఒక్కొక్కరికీ రు. 25000 దాకా అప్పుఇచ్చే పథకం ఒకటి తయారయితే జిల్లా పారిశ్రామిక కేంద్రాలద్వారా వచ్చిన దరఖాస్తులలో 15 శాతం వాటికి మాత్రమే అప్పులు ఇవ్వాలని బాంకులవారు నిర్ణయించుకున్నారుట. రిజర్వు బాంకువారు ఈ పథకానికి రు. 160 కోట్లు కేటాయించారు. ప్రభుత్వంవారు వత్తిడి చెయ్యటంతో ఈ మొత్తాన్ని రు. 225కోట్లకి పెంచారు. జిల్లా పారిశ్రామిక కేంద్రాలనుంచి 1 64000 అప్లికేషనులు వచ్చాయి. వీటిలో 21 400 దరఖాస్తులని మాత్రమే ఆమోదించి మొత్తం రు. 16 57 కోట్లు మంజూరు చేశాయన్నమాట. బాంకులు, జిల్లా పారిశ్రామిక కేంద్రాలవారు 8 లక్షల 39 వేల దరఖాస్తులని పరిశీలించి, వాటిని వడపోసి, 1 64000 పంపితే మళ్ళీ వాటిని వడపొయ్యటం సరికాదని కొందరి అభిప్రాయం అని చెప్పబడుతోంది. అదికాకుండా, ప్రభుత్వంవారు రు. 225 కోట్లు ఇవ్వమన్నారు కనుక ధనం "మిగిలి" పోతోందని భావించబడుతోందిట బాంకు అధికారులు కేవలం వ్యాపారదృష్టితో వ్యవహరించరాదని అధికారంలో ఉన్నవారు అనుకుంటున్నారనుకోవచ్చు. ఇటీవల కొంత కాలంకింద కొందరు ఆర్థికనిపుణులు బాంకుల నిధులూ, అవి ఇచ్చే అప్పులూ, ఈ అప్పులలో తిరిగి వచ్చేవీ— వీటిని గురించి కొన్ని వివరాలు ప్రకటించారు. రాజకీయవాదుల వత్తిడి ఫలితంగా బాంకులు అధికంగా ఋణాలుఇచ్చి, వాటిలో కొన్నిటిని రాబట్టుకోలేక "రావలిసిన అప్పులు"గానే తమ లెక్కలలో రాసుకుంటున్నట్లు వారు అన్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే కొంత కాలం తరువాత "బాంకుల పరిశ్రమ" పెద్దసంక్షోభానికి గురికాగలదని ఎందరో హెచ్చరిస్తు శ్రీమతి గాంధి 1969లో తమ రాజకీయ ప్రయోజనాలకోసం కొన్ని బాంకులని జాతీయం చేశారనటంలో సందేహంలేదు. ఆమె ఉద్దేశాలు ఏమయినప్పటికీ జాతీయం అయిన తరువాత బాంకులలో కొత్త చైతన్యాలు కలిగాయనటంలో కూడా సందేహంలేదు. బాంకుల విధానాలలో అంతదాకా పరిగణనలోకి రానివారు ఎందరో పరిగణనలోకి వచ్చారనవచ్చు. ఎన్నోరకాల సుంకాలు వసూలుచేసి వాటిని సంక్షేమ కార్యక్రమాలమీద ఖర్చు చేసినట్లే బాంకుల నిధులద్వారా సంక్షేమకార్యక్రమాలు కొనసాగించటం ఒక పద్ధతి. అయితే, సంక్షేమకార్యక్రమాలు ఎక్కువ అవకతవకలు లేకుండా జరగాలి. వాటిపేర రాజకీయవాదులు తమ అనుచరులకి నిధులు ఇప్పించటం సమంజసంగా తోచదు ఈ సమస్యఅలాగ ఉండగా బాంకులనిర్వహణ వ్యయాలు మితిమీరే అవకాశం ఉంది. చిన్న ఊళ్ళలో బాంకులు స్థాపించటంవలన కొన్ని సాంఘిక సమస్యలు ఉత్పన్నం కాగలవనికూడా కొందరు అంటారు. ప్రభుత్వరంగం అంటేనే దుబారా తప్పదు అన్న అభిప్రాయమూ ఉంది ఎన్నికలు దగ్గరికివస్తున్నాయి కనుక ఇటువంటి విషయాలని గురించి ఆలోచించే తీరిక రాజకీయవాదులకి ఉండదు. వారి వైఖరి ఎలాగ ఉన్నప్పటికీ బాంకులలో పనిచేసేవారు ఇచ్చిన అప్పులని వసూలు చెయ్యటానికి తగినంతగా కృషి చెయ్యగలరని ఆశించాలి.

గుంటూర్లో నగ్నన్యత్యాలు?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మార్చి 12: గుంటూరు పట్టణ నడి రోడ్డున స్కూల్ గేట్ల పేరిట జారగుర్తం, దానిలో వ్యాపార పేరిట పూర్తి నగ్న నృత్యాలు జరుగుతున్నవా? దాని వెనుకనే గల ఒక బార్‌లో కూడా పూర్తి నగ్న నృత్యాలు జరుగు తున్నవా? ఈ అంశాలలో ఇటీవల పట్టణంలో చాలామంది అధికారులు, రాజకీయ అధికారులకు పాత్రి చేయులకు పోస్టులో వచ్చిన విజ్ఞప్తులలో కనుత్రాలలో కనిపించాయి.

ఆ వామాలేమ ఈ విజ్ఞప్తులపై పోలీసులు చేసి ఆరోపణలు ఏ పత్రంపై నిరాధారమని అవేమీ లేవని అన్నారు. అయితే ఎవరు ఎవరిపై ఆరోపణలు చేశారు అనే విషయం కూడా లేదు. అంటే ఆ పత్రాలలో చేసిన ఆరోపణలలో నిజం లేకపోయినా కొంత మంచి పోలీసు ఉంది.

ఆ పత్రాలలో ఆరోపణలు ఎవరు చేశారు అనే విషయం కూడా లేదు.

గ్రంథసమీక్ష

చాయాపతి శతకము

సంస్కృతం (నాగరముద్ర)

కర్త శ్రీ విటలదేవుని సుందరశర్మ: ప్రతులకు, శ్రీమతి విటలదేవుని నాగరత్నమ్మ, 1.9.11/12/ —జి. —3. దయానందనగరం, హైదరాబాదు —44. మూల్యం రు. 6 లు.

సూర్యుణ్ణి స్తుతిస్తూ సంబోధనాంతంగా చెప్పిన స్తుతి కావ్యం. సూర్య స్తుతికి ఉపనిషత్తులూ, వేదాలూ ఆదిపీఠాలు. కావ్య వాఙ్మయంలో వాల్మీకి 'ఆదిత్య హృదయం' అగ్రగణ్యం. తరువాత మహాకవి మయూరుడు చెప్పిన 'సూర్య శతకం' అద్వితీయం. అలాగే తెలుగులో కూడా ఆదిభట్టనారాయణ శతకం వ్రాశారు. సూర్యోపాసన ఆంధ్రదేశములో ఎక్కువగా కానవస్తుంది. 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' అని సనాతన నోక్తి. జందేం వేసుకున్న వెంటనే వినవలసేది అనవలసేది సూర్య ప్రార్థన. కనుకనే భవక్రమములో సూర్యుడు ప్రథమ స్థానమందుండే గ్రహ రాజయాడు. ఇంతకీ సూర్యసంబంధం లేకపోతే జీవలోకమేలేదు. అలాటిదేవుణ్ణి స్తుతిస్తూ మందరశర్మగారు సంస్కృత భాషలో చెప్పిన ఈ శతకం సర్వులకూ పఠనీయం అని నిష్కర్షగా చెప్పవచ్చు. సంస్కృత భాషలో ఈనాడు ఇలాటి రచనలు రావడం గణనీయములూ, మననీయములున్నూ.

ఈ రచన శర్మగారి పేరుకి తగిన కట్టుంది. ఉదాహరణకి—

'విశ్రాంతి రస్తి నహితేషుల నిర్విరామ
సంచారనే కృతమతే రుగ్రనానాయ
ఆర్తైక రక్షణ పరస్యహికో విరామ
శ్చాయాపతే! గ్రహకులాధిప లోకబంధో!

ప్రథమపాదములో 'ఖల' అనడానికి బదులు 'బత!'— అని సవరిస్తే అర్థం ఒంపుగా వింపుగా ఉంటుందనుకుంటాను.

మూల్యంకూడాకొంచెం తగ్గిస్తే ఆసక్తి వారికంత శ్రమ అనిపించదు.

సర్వేశ్వర శతకము

యథావాక్కుల అన్నమారాధ్యుడు. ప్రకాశకులు: శైవ సాహిత్యపరిషత్తు, 7వలైను, అరండల్‌పేట, గుంటూరు—2 వెల రు. 1—50లు.

శతక వాఙ్మయములో ఉత్తమస్థాయిని చెప్పదగినది సర్వేశ్వర శతకం. కవి ఇంటి పేరు సార్థకమనే చెప్పాలి.

54వ— ఆంకె గల పద్యం అన్నమయ్య శైవతత్వ నేత్వత్వానికి పలాక.

'త్వమేవాహం' అనే దాంభికులకు శెత్తి బద్దలయ్యేట్టు చెప్పాడీ క్రింది పద్యం చూడండి.

'చావంబుట్టుచు, పుట్టి చచ్చుచునహో
చండాల సంసార పా
వారంబున గూలితాజెడుటకుం
బ్రవ్యక్తిగా నాత్మలో
జీవంబొందక యేను నీవనుటలా
నేజ్ఞానమో శ్రీ మహా
దేవా! యిట్టి కుతర్కముంగలదె
చింతింపంగ, సర్వేశ్వరా!..

శివాద్వైత వాదం విశిష్టాద్వైతం వంటిదే అని నా ఉద్దేశం. ప్రాచీన గ్రంథాలలో శివుని ప్రాభవమే ఎక్కువగా ప్రతిష్ఠించిన పద్ధతి కనిపిస్తుంది. 'సర్వేశ్వర' మకుటం దానినే సూచిస్తుంది.

నిజమే. భక్తి అనేది కొనితెచ్చుకోవలసే వస్తువు కాదు. ఈశ్వరానుగ్రహం వల్లనే జీవికి భక్తి కల్గుతుంది. దానికే ప్రాధాన్యమిచ్చి అన్నమయ్య ఈ శతకాన్ని సజీవం చేసుకున్నాడు. ఈనాదతని కవితా వైదగ్ధ్యానికి ఎవ్వరూ సర్టిఫికెట్టు ఇవ్వనక్కరలేదు.

శైవ సాహిత్య పరిషత్తు (గుంటూరు) వారు ఈ శతకం ముద్రించి ఆంధ్రత్వానికి మహోపకారం చేశారు. దీనికి మంచి ప్రచారం రావాలని కోరుతున్నాను.

—యామిజాల పద్మనాభస్వామి

జలకన్య

స్నేహానంద్, మహాలక్ష్మి బుక్ ఎంటర్ ప్రయిజెస్, విజయవాడ, రూ9—00 "జలకన్యగా భ్రమింపజేసి, తనరూపం అతనిలో చెరుగని ముద్ర వేసి, ఆకర్షించుకుంటుందో ఏదేశ వనిత జగన్ అనే వో యువకుణ్ణి, సముద్ర పొడ్డున యీ యువతిని చూసిన అతడు ఆమెలో స్నేహం చేస్తాడు. తాను వివాహం చేసుకుంటానని కూడా ఆమెకు చెప్తాడు. అనుకోని విధంగా ఆ వూరు వదల వలసి రావడంతో జగన్‌కు జలకన్య అనూకి తెలియక ఆమెను వెతుక్కుంటూ అమెరికా, కెనడా, ఆఫ్రికా వంటి విదేశాలన్నీ గాలిస్తాడు. కథలో నర్సు విర్లీ, సోఫియా, జోసన్, నాన్సా పాత్రలు జగన్‌కు తారసపడతాయి.

బ్లాక్‌వాటర్ ఫీవర్ అనే వో భయంకరమైన వ్యాధిగ్రస్తులకు సేవలుచేస్తూ కాలాంగ్‌కువెందిన దాదా గ్రామంలో జగన్‌ల వ్యాధివాత తానూ పడ్తాడు. రెండు రోజులో ఆమెను తిరిగి కలుసుకుంటాడు. రోగంతోవున్నా అంటుని చూడక తాదాత్మ్యం కోసం పడిన ఆరాటమంతా వివరించిన పూర్తిగా ఆమెను తిప్పివేయకుండా చేసుకుని భారతదేశం చేరుకుంటాడు. అతనితల్లి పెళ్లికి తానామెను ఆదరిస్తారు. ఇదీ కథ.

ఈ కథ లోనుండి ఆంధ్రజనజీవితాలో సీరియల్‌గా వస్తుంది. [illegible] శ్రీ మహాలక్ష్మి [illegible] ప్రయు రిన్నది ఎందరో మహానుభావులు వారం వారం జెన్‌వారు తెలుగు చదువువారికి తొమ్మిది రూపాయల వెలతో అందించారు.

కథ భారతదేశం మీదుగా ప్రపంచ దేశాలన్నీ తిరిగి, చివరికి స్వస్థానం ప్రతిగ్రామి అని మనూరాంచేస్తుంది.

—ఫాలాక్షుడు

ఆంధ్ర మహాభ్యుదయము

మహాకవి బండ్ల సుబ్రహ్మణ్యం, వెల: రు. 95-00లు. ప్రతులకు: బండ్ల సుబ్రహ్మణ్యం, రిటైర్డు తెలుగు పండిట్, రాపూరిపేట, వేటపాలెం—523187.

పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను భూమికగా చేసుకునియావత్ స్వాతంత్ర్యోద్యమచరిత్ర ఆంధ్రరాష్ట్రోదయంల గాథ ఇందు కావ్య రూపం దాల్చింది. ఇది బృహత్కావ్యం. దీనికి కాశీ కృష్ణాచార్యగారు, విశ్వనాథ సత్యనారాయణ గారు, శివశంకర స్వామిగారు, నిడదవోలు వెంకటరావు గారు, కోట మందర రామశర్మ గారు, వడ్డమూడి గోపాల కృష్ణయ్య గారు, దివాకర్ల వేంకటావధాని గారు, సి. నారాయణ రెడ్డి గారు, ఆవుల గోపాలకృష్ణ మూర్తి గారు, కొత్త సత్యనారాయణ చౌదరి గారు, జమ్మల మడక మాధవ రామశర్మ గారు, జొన్నల గడ్డ సత్యనారాయణ మూర్తిగారు ఇంకా ఎందరో ముందు మాటలు రాస్తూ కవిగారి బహుముఖమైన ప్రజ్ఞావిశేషాలను ఉగ్గడించారు.

ఇది ద్వాదశ ప్రకరణాలుగా విభజింపబడినది. అల్లూరి సీతారామరాజు చరిత్ర, బోసు చరిత్ర, నౌకాళి ఘోర కృత్యాలు, హరిజనోద్ధరణం, గాంధి నిర్యాణం, ఆంధ్రరాష్ట్ర ప్రయత్నం, శ్రీరాములు దీక్ష, సమాలోచన శ్రీరాములు నిర్యాణం, తెలంగాణ స్థితిగతులు, నాగార్జున సాగర్ శంకుస్థాపన, హైదరాబాదు వర్ణన, ఆంధ్రప్రదేశ్ అవతరణ మహోత్సవము, నెహ్రూ మహోపన్యాసం మొదలైనవి ఈ కావ్యంలో ముఖ్య ఘట్టాలు. సుమారు వెయ్యి పేజీల కావ్యం ఇది. యావద్భారత దేశం యొక్క స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర స్థూలంగా కావ్యగానం చెయ్యబడింది. ఈ కావ్యంలో బంధ కవిత్వం కూడా ఉన్నది. కవి యొక్క సమస్త రచనా సామర్థ్యం ఈ కావ్యంలో ప్రకటితమైంది. పాండిత్యము దైవభక్తి సంప్రదాయాభిజ్ఞత, భావనా పటిమయు నీ గ్రంథమునందు నవ్వుడిగా గలవు. వీరి కొన్నిసీసపద్యములు "మాధుర్యమున కెక్కలు" అన్నారు విశ్వనాథవారు. అర్థాంతర వ్యాసాలంకారంపై కవిగారికి మక్కువ ఎక్కువ అన్నారు పలువురు ఆముఖ్యకారులు. నిడదవోలు వేంకటరావుగారు ఈ కావ్యంలోని ప్రాచీన లక్షణాలను, కోట సుందర రామశర్మగారు ఈ కావ్య శైలి స్థాయికి కారణాలైన వాటిని సరస సక్రమంలో పేర్కొన్నారు.

పద్య రచన కవి గారికి కొట్టిన పిండి. లేకపోతే ఇన్ని వందల పద్యాలు, ఇన్ని వందల పేజీలు ఎట్లా సాధ్యం రాయటానికి. శబ్దాన్ని ఎట్లా ప్రయోగించాలో తెలిసిన కవి గనుక రసాభాసానికి ఆస్కారం లేకుండాపోయింది. సమీక్ష కూడా ఒక పెద్ద పుస్తకంగా రాయవచ్చు. కాని స్థలాభావం పత్రికాధి పతులకూ కాలాభావం చదువరులకు ఉంటుంది కనుక సుబ్రహ్మణ్యం గారి పద్య రచనా సామర్థ్యానికి ఒక పద్యాన్ని ఉదాహరణగా ఇస్తూ సమీక్ష ముగిస్తున్నాను. ఆయన శక్తి యుక్తులను పాటకులే కావ్యం చదివి అంచనా కట్టుకుంటారు.

రుగ్మాంతర్గత వాహినీతటి హరా
డ్దుర్దాంత శత్రు క్రియా
మార్గోద్దీర్ణ విదీర్ణ కర్ణ రవ శుం
భద్ఘోరశస్త్రాస్త్రసం
సర్గోగ్రాగ్ని విదగ్ధ దృశ్య పటలాం
చద్భ్రాంతి నానా తనూ
భర్గం బోలె శతప్రిన్ వర్గము రెపు
ధ్వంసమ్ముగా బ్రేల్చినన్."

నటరత్నాలు

మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, వెల: రు. 50—00లు. ప్రతులకు: మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి 26 నాగార్జుననగర్, మద్రాసు—600024.

సినిమా రంగ ప్రవేశం చేసిన ఏనటుడూ నాటకరంగాన్ని గురించిగాని, దానికి సంబంధించిన వ్యక్తులను గురించిగాని, వారి నటనా విశేషాలు పుట్టు పూర్వోత్తరాలను గురించిగాని ఆలోచించడు. అది అతని తప్పుకాదు. సినిమా ప్రపంచంలోని పోటీ, వేగం కారణాలు. రాధాకృష్ణమూర్తిగారు సినిమానటనలో స్థిరపడినా ఆంధ్రనాటకరంగాన్ని దాని ఆరంభ వికాస పరిణామాలను నటులు వారి నటనా విశేషాలను, జీవిత విశేషాలను ఆంధ్రనాటకరంగ చరిత్ర రూపంలోనూ, నటరత్నాల రూపంలోనూ గ్రంథస్థం చేశారు.

నటులను గూర్చి ఆయన వ్రాయటంలో గల సాధక బాధకాలను 'నేను నా నటరత్నాలు' అనే ఆముఖంలో చెప్పారు. కొన్నినిజాలనుఎంతో చిత్రపడ్డడుంటేగాని చెప్పటం సాధ్యంకాదు. అట్లాంటివి మిక్కిలి నేనివారు తాను గ్రంథాలయాల్లోని పుస్తకాలలో పోటోలు కత్తిరించటాన్ని ఏమాత్రం దాయకుండా చెప్పటం ఆయన అవుసుత్యానికి తార్కాణం. ఒకవ్యక్తి గొప్ప మంచి వ్యక్తి హృదయపూర్వకంగా చెప్పలేడు. రహస్యంలోని—అందునా ఒక నటుని గొప్పతనం రెండోనటుడు ఒక పట్టాన వప్పే బస్సుకోడు—అని నాగయ్యగారే చెబుతూ మిక్కిలినేని వారి హృదయ విశాలతనుపొగిడారు. అది అక్షరాలనిజం. కళా సాంస్కృతికరంగాల్లో ఎవర్ని మరొకరు గౌరవించటం విషయంలో ఆంధ్రదేశం చాలా వెనకబడి ఉంది. మాటలు, బ్యాండు మేళాలు తప్ప అక్షరానికి నైపుణ్యానికి విలువేమి? ఈ కాలంలో జన్మరి రాఘవ దగ్గర శ్రీ మహాలక్ష్మి [illegible] ప్రయు రిన్నది ఎందరో మహానుభావులు వారం వారం

అకౌంటు పుస్తకముల నిర్బంధ నిర్వహణ ఆడిటింగ్

కంపెనీల చట్టం 1956 క్రింద లిమిటెడ్ కంపెనీలు నిర్బంధంగా అకౌంట్ పుస్తకములు నిర్వహించి ఆడిట్ చేయించవలసి ఉన్నది. కో. ఆపరేటివ్ సొసయిటీల చట్టం 1912 క్రింద కో. ఆపరేటివ్ సొసయిటీలు అకౌంట్ పుస్తకాలు నిర్బంధంగా నిర్వహించి ఆడిట్ చేయించవలసి ఉన్నది.

ఆదాయం పన్ను చట్టం, 1961 విభాగం 44 ఎ ఎ క్రింద వ్యాపారం లేక వృత్తి నిర్వహించుచున్న వ్యక్తులు, వ్యాపార సంస్థలు, తమ ఆదాయం ఇరవై అయిదు వేల రూపాయలకి మించి నప్పుడు లేక పూర్తి అమ్మకములు, టర్నోవరు లేక గ్రాసు జమలు రెండు లక్షల ఏబది వేల రూపాయలు మించినప్పుడు నిర్బంధంగా అకౌంటు పుస్తకములు నిర్వహించవలెను. ఇంతవరకు వ్యక్తులు మరియు వ్యాపార సంస్థలు తమ లెక్క పుస్తకాలని నిర్బంధంగా ఆడిట్ చేయించాలని నిర్దేశించలేదు. ఆడిట్ కారణంగా, లెక్క పుస్తకాలు సక్రమమయిన రీతిలో నిర్వహించబడతాయి. ఆదాయం పన్ను అధికారుల ముందు, సంపద పన్ను అధికారుల ముందు, సేల్సు టాక్సు అధికారుల ముందు, ఎక్సయిజు డ్యూటీ అధికారుల ముందు, సివిల్ సప్లయిస్ అధికారుల ముందు లెక్క పుస్తకాల ఆడిట్ కారణంగా, సర్టిఫైడ్ కాపీలు అన్ని వివరణలతో దాఖలు చేయటానికి అవసరమయిన పన్నులు కరక్టుగా చెల్లించడానికి అవకాశం ఏర్పడుతుంది. కోర్టు కేసులు, ఇతర నిరూపణలు చూపవలసిన సందర్భాలలో కూడా ఆడిట్ చేయబడిన పుస్తకములు సహకరిస్తాయి. పలువురు భాగస్తులు ఉన్న వ్యాపార సంస్థల లెక్క పుస్తకములు ఆడిట్ చేయబడటం కారణంగా భాగస్తుల మధ్య సమభావం పెంపొందుతుంది. ఏ విధమయిన కలతలకు, స్పర్థలకు, అనుమానాలకు అవకాశం ఉంటుంది. ఆడిట్ కారణంగా వ్యాపారస్తులకు ఇంత ఉపయోగం ఉండుట కారణంగా ప్రభుత్వం నిర్బంధం చేయక ముందునించే ఎన్నో సంస్థలు తమ లెక్క పుస్తకములను ఆడిట్ చేయించి సర్టిఫికేట్లు పొందుతున్నాయి.

ప్రభుత్వం కూడా ఆడిట్ అవశ్యకతను గుర్తించి 1984—85 బడ్జెట్ ద్వారా కొంత టర్నోవరు, అమ్మకములు లేక గ్రాసు జమలు మించిన వ్యాపార సంస్థలు మరియు వృత్తిదారులు నిర్బంధంగా ఆడిట్ చేయించాలని నిర్దేశించింది. అకౌంట్ పుస్తకములు ఆడిట్ చేయించి స్టేట్‌మెంట్లు దాఖలు చేయుట కారణంగా, ఆదాయం పన్ను అధికారుల అనవసర సమయం, పొదుపు అవటమే కాకుండా, సదరు అధికారులు పెద్ద కేసులపై విక్కువ సమయం శ్రద్ధ చూపడానికి వీలుకల్గుతుందని భావించింది.

కొత్త నిబంధనల ప్రకారం వ్యాపారస్తులు అనగా వ్యాపారం నిర్వహించుచున్న వ్యక్తులు హిందూ అవిభక్త కుటుంబములు, రిజిష్టర్డు భరములు తమ వ్యాపార అమ్మకాలు, టర్నోవరు లేక గ్రాసు జమలు ఇరవయి లక్షల రూపాయలు దాటినవుడు నిర్బంధంగా తమ లెక్క పుస్తకములను చార్టర్డ్ అకౌంటెంట్‌చే ఆడిట్ చేయించవలసి ఉన్నది. వృత్తి నిర్వహించుచున్న వ్యక్తులు, అనగా డాక్టర్లు, ఆడిటర్లు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, సినీ నటులు మొదలగువారు తమ గ్రాసు జమలు లెక్క సంవత్సరంలో పది లక్షల రూపాయలు దాటిన ఎడల నిర్బంధంగా ఆడిట్ చేయించాలి.

ఈ కొత్త నిబంధన మదింపు సంవత్సరం 1985—86 నుండి అమలులోకి వస్తుంది. అనగా 31.3.1985తో పూర్తి అగు లెక్క సంవత్సరం ఉన్నవారికి 1984 కేలెండరు సంవత్సరం లెక్క సంవత్సరంగా కలిగిన వారికి మరియు 2040 సంవత్ సంవత్సరం లెక్క సంవత్సరం కలిగిన వారికి మరియు రాబోవు సంవత్సరములకు వర్తిస్తుంది.

కొత్త నిబంధనల ప్రకారం వ్యాపారస్తులు వృత్తిదారులు తమ లెక్క సంవత్సరం 31.3.1985కు పూర్తిగా అయ్యే ఎడల, ది. 31.7.1985కు ముందుగా తమ లెక్క పుస్తకములను చార్టర్డు అకౌంటెంట్‌చే ఆడిట్ చేయించుకొని ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు నిర్దేశించిన స్టేట్‌మెంట్లు మరియు ఆడిట్ రిపోర్టులో తమ ఆదాయం పన్ను వ్యవహార పత్రమును దాఖలు చేయవలసి ఉంది. లెక్క సంవత్సరం ముగింపు 31.12.1984గా గాని లేక దీపావళి లెక్క సంవత్సరం ముగింపుగాగాని కలిగి ఉన్న వ్యక్తులు వ్యాపార సంస్థలు తమ లెక్క పుస్తకములను ది. 30.6.1985 తేదీకి ముందుగా చార్టర్డు అకౌంటెంట్‌చే ఆడిట్ చేయించి తమ ఆదాయం పన్ను వ్యవహార పత్రమును ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు నిర్దేశించిన స్టేట్‌మెంట్ మరియు ఆడిట్ రిపోర్టుతో దాఖలు చేయవలసి ఉంది.

భారతీయ కంపెనీల చట్టం, 1956 మరియు కో. ఆపరేటివ్ సొసయిటీల చట్టం 1912 క్రింద ఆడిట్ చేయబడిన సంస్థలు తమ ఆడిట్ రిపోర్టుతోపాటు, ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు నిర్దేశించిన ఆడిట్ రిపోర్టును కూడా జతపరచి తమ ఆదాయం పన్ను వ్యవహార పత్రములు దాఖలు చేయవలసి ఉన్నది.

ఏ వ్యక్తి లేక సంస్థ అయినా తగిన బలమయిన కారణం లేకుండా తమ అకౌంట్ పుస్తకములను మదింపు సంవత్సరానికి సంబంధించిన ఏ లెక్క సంవత్సరానికైనా, చార్టర్డు అకౌంటెంట్‌చే పై నిబంధనల ప్రకారం ఆడిట్ చేయించకుండా ఉండిన యెడల, ఆదాయం పన్ను అధికారి గ్రాసు జమలు, పూర్తి అమ్మకాలు, లేక టర్నోవరుతో అర్థ శాతం అపరాధ సుంకం క్రింద చెల్లించవలసిందిగా ఉత్తర్వులు జారీ చేయవచ్చును అత్యధిక అపరాధ సుంకం లక్ష రూపాయల వరకు విధించవచ్చును.

ఈ నిబంధనలు 1984—85 బడ్జెట్ ద్వారా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడి, చట్టంగా రూపొందడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ నిబంధనలు ది. 1.4.1985 నుండి అనగా మదింపు సంవత్సరం 1985—86 తరువాత సంవత్సరాలకు వర్తిస్తాయి.

—జి. నాగేశ్వరరావు

ఖమ్మంలో సాహితీ సమారాధనోత్సవం

ఖమ్మం, మార్చి12: ఖమ్మంలో ఈ నెల 7న సాహితీ సమారాధనోత్సవం కార్యక్రమం ఆంధ్రభారతీకళాశాలలో జరిగింది. అధికార భాషా సంఘం అధ్యక్షులు డాక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, జిల్లా మెజిస్ట్రేట్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో శ్రీ రావూరి భరద్వాజ రచించిన 'జీవన సమరం' కథా శిల్పం గురించి శ్రీ పి.సుబ్బారావు వివరించారు. స్థానికసంస్థలు, రమ్య సాహితీ రచయితల సంఘం శ్రీ భరద్వాజను సన్మానించారు.

శ్రీ మారంరాజు సత్యనారాయణ రచించిన 'ఎన్నిక రాజకీయాలు' పుస్తకాన్ని డాక్టర్ నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. శ్రీ తుంసి జగన్మోహనరావు రచించిన 'ప్రణయ వీచికలు' వచన కావ్యాన్ని శ్రీ భరద్వాజ ఆవిష్కరించారు శ్రీ కల్వల సుగుణ ప్రసాద్ కావ్యపరిచయం చేశారు.

రచయితల సంఘం కార్యదర్శి శ్రీ రావెళ్ల వెంకట్రామారావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం శ్రీ దేవులపల్లి శ్యాంసుందర్ వందన సమర్పణతో ముగిసింది.

ఖమ్మం జిల్లాలో నేరాలు: దినేష్‌రెడ్డి వెల్లడి

ఖమ్మం, మార్చి 12 : ఖమ్మం జిల్లాలో గత సంవత్సరం 58 హత్య కేసులు నమోదయి ఉన్నాయి అని అంతకుముందు సంవత్సరాన్ని బట్టి పరిశీలిస్తే ఈ సంఖ్య కొద్దిగా అధికమని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. దినేష్‌రెడ్డి యిటీవల ఒక ప్రకటనలో వివరించారు.

వీటిలో 13 మాత్రమే ద్యాప్తులో ఉన్నాయి అని ఆయన అన్నారు.

దోపిడీల గూర్చి వివరిస్తూ గత సంవత్సరం వీటిని వాలవరకు అదుపులోకి తీసుకురావడం జరిగిందని, 1982లో ఇరవై దోపిడీలు జరిగితే గత సంవత్సరం ఆ సంఖ్య 10మాత్రమే ఉందని ఈ విషయంలో స్థానిక సిబ్బంది అందించిన సహకారం ప్రశంసనీయమని అన్నారు.

దొంగతనాలు కేసులు 381, రాత్రిళ్లు గృహాలు ధ్వంసం చేసిన కేసులు 214 నమోదయ్యాయి అని, వీటిలో చాలా కేసులు పోలీసు శాఖ ద్యాప్తు పూర్తి చేసిందని, పేర్కొన్నారు.

నేరాలను అదుపు చేయడంలో ఖమ్మం జిల్లాలో లోగడకన్నా పోలీసు శాఖ పట్టుదలతో మరుగుగా పనిచేస్తున్నదని ఆయన అన్నారు.

ముందు జాగ్రత్త చర్యగా రాత్రివేళ పరిహద్దులలో భద్రతా ఏర్పాట్లు చేశామని శ్రీ దినేష్‌రెడ్డి తెలియజేశారు. (క)

వార్తా కదంబం

తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టు అభివృద్ధికి కొత్త నిర్వహణ సంఘం

హైదరాబాదు, మార్చి 12: తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతానికి ఒక కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (ఆయకట్టు అభివృద్ధి సంఘాన్ని) నిర్వాటుచేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 28న ప్రకటన చేసింది. ఈ అథారిటీకి మంత్రి కాని, సహాయమంత్రి కాని అధ్యక్షుడుగా నియమితుడవుతాడు. వ్యవసాయోత్పత్తుల కమిషనర్ స్థానా పన్నదైన ఉపాధ్యక్షుడు.

తక్కిన సభ్యులు వీరు : ఈ ఆయకట్టు ప్రాంతానికి పూర్తిగా గాని, పాక్షికంగా గాని వర్తించే ప్రాంతపు లోక్‌సభ సభ్యుడు, పంచాయితీ సభ్యులయిన రాజ్యసభ సభ్యుడు, ఆయకట్టు ప్రాంతం నియోజకవర్గం శాసనసభ్యుడు ఆప్రాంత పంచాయత్ సమితి సభ్యులైన విధాన పరిషత్తు సభ్యుడు, అనంతపురం, కర్నూలు, కడప, మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ అధ్యక్షులు, ఆ ఆయకట్టు ప్రాంతం పంచాయితీ సమితుల అధ్యక్షులు, ప్రభుత్వ నీటిపారుదల శాఖ కార్యదర్శి, నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖల కార్యదర్శి, ఆయకట్టు అభివృద్ధి శాఖ కమీషనర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్, సహకార సంఘాల శాఖ రిజిస్ట్రార్, భారీ నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీరు, అనంతపురం, కడప, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలకలెక్టర్లు, రాష్ట్ర పశుగణాభివృద్ధి శాఖ డైరెక్టర్, మత్స్యాభివృద్ధి శాఖ డైరెక్టర్, మార్కెటింగ్ అభివృద్ధిశాఖ కమీషనర్, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్, వ్యవసాయాధార పరిశ్రమల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సహకార కేంద్ర వ్యవసాయాభివృద్ధి బ్యాంకి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రభుత్వ సహకార బ్యాంకి మేనేజింగ్ డైరెక్టర్, తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టు అభివృద్ధి సంఘం నిర్వహణాధికారి సభ్యత్వం గల కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

బలహీనవర్గాల శ్రేయస్సే ధ్యేయమని పునరుద్ఘాటన

హైదరాబాద్, మార్చి 12: ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు దక్షిణభారతంలో పర్యటిస్తూ ఈ నెల 6వ తేదీన హైదరాబాద్‌కు వచ్చి బిసిఎస్, మిలిటరీ అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ తన ప్రభుత్వం సంఘంలోని బలహీనవర్గాల మహిళల శ్రేయస్సునే ధ్యేయంగా పెట్టుకున్నదని అన్నారు.

ముఖ్యమంత్రి తన ప్రభుత్వం తీసుకున్న వివిధ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

35 మందులషాపుల లైసెన్సులు రద్దు

హైదరాబాద్, మార్చి 12: మందుల నియమ నిబంధనలను ఉల్లంఘించినందుకు హైదరాబాద్, సికింద్రాబాదునగరాలలోమందులను తయారు చేసే రెండు సంస్థల తాలూకు కొన్ని మందుల తయారీకి సంబంధించిన లైసెన్సులు రాష్ట్రంలో మరి 33 మందుల దుకాణాల లైసెన్సులు తాత్కాలికంగా రద్దయినట్లు మందుల డిప్యూటి కంట్రోలర్ శ్రీ జి. రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

అంధ్రప్రభ వార పత్రికలో పరిచయంచేస్తూ వాటిని ఈ పుస్తకరూపంలో తెచ్చిన మిక్కిలినేని వారి కళాభిమానం ప్రశంసనీయమైనది. కళాభిరుచి గల ఈ తరం తప్పని సరిగాతెలుసుకోవలసిన ఎంతో మంది నటుల జీవిత విశేషాలు నటనాశిల్పం దీంట్లో గ్రంథస్థమైంది. వారిపేర్ల రాయ డానికైనా సమాకూర్చవలిసిన చాందు. ప్రతి ఒక్కరూ చదవ వలసిన ఉత్తమ గ్రంథమిది.

—టి. ఎల్. కాంతారావు

శ్రీరామసాగర్ ఆయకట్టు అభివృద్ధికి కొత్త నిర్వహణ సంఘం

హైదరాబాదు, మార్చి12: శ్రీరామసాగర్ ఆయకట్టు అభివృద్ధినిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కొత్త సంఘాన్ని నియమించింది. దీనికి మంత్రి గాని, సహాయ మంత్రిగాని అధ్యక్షుడు. వ్యవసాయోత్పత్తి శాఖ కమిషనర్ స్థానాపన్న ఉపాధ్యక్షుడు.

తక్కిన సభ్యులు వీరు : ఈ ఆయకట్టు పూర్తిగా గాని, పాక్షికంగా గాని వర్తించే నియోజక వర్గం లోక్‌సభ సభ్యుడు, ఈ ప్రాంతం పంచాయితీ సమితి సభ్యులయిన రాజ్యసభ సభ్యులు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ జిల్లా పరిషత్తుల అధ్యక్షులు. ఈ ఆయకట్టు పంచాయితీ సమితుల అధ్యక్షులు. రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యదర్శి, నీటిపారుదల వినియోగం, ఆయకట్టు అభివృద్ధి శాఖల కార్యదర్శి, ఆయకట్టు అభివృద్ధి శాఖ కమీషనర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్, సహకార సంఘాల రిజిస్ట్రార్, శ్రీరామసాగర్ చీఫ్ ఇంజనీరు, కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్, వరంగల్లు జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర పశుగణాభివృద్ధి శాఖ డైరెక్టర్, మార్కెటింగ్ అభివృద్ధి శాఖ కమీషనర్, మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్, వ్యవసాయాధార పరిశ్రమాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సహకార కేంద్ర వ్యవసాయాభివృద్ధి బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రభుత్వ సహకార బ్యాంకి మేనేజింగ్ డైరెక్టర్, శ్రీరామసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు అభివృద్ధి సంఘం నిర్వహణాధికారి సభ్యత్వం గల కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

లైబ్రరీ సైన్స్‌లో స్వల్పకాల శిక్షణ

హైదరాబాద్, మార్చి12: ఆంధ్రప్రదేశ్, పబ్లిక్ లైబ్రరీ అసోసియేషన్ ఈ నెల 12 నుంచి, ఆబిడ్ రోడ్డులోని చాదర్‌ఘాట్ బాలుర ఉన్నత పాఠశాలలో సాయంత్రం 6—00 నుండి 8—00 వరకు గ్రంథాలయ విజ్ఞానంపై స్వల్ప కాల శిక్షణ తరగతులు నెలపాటు నిర్వహిస్తుంది. దరకాస్తులను సాయంకాలం 5 గంటల నుంచి 8 గం.ల వరకు పొందవచ్చు. చివరి తేది ఈ నెల 8.

కుష్ఠు నివారణ నర్సులకు రిస్క్ అలవెన్సు

హైదరాబాద్, మార్చి 12: రాష్ట్రంలో కుష్ఠు నివారణ వార్డులలోను, షెడ్లలోను ఐ. డి. వార్డులు, షెడ్‌లలోను 15—20 పడకల ఆసుపత్రులలో పనిచేసే నర్సులకు ప్రతి మాసం రు. 15 లు రిస్క్ అలవెన్సు మంజూరుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులుజారీచేసింది. రాష్ట్రం మొత్తం మీద 240 మందికి మించకుండా ఆయా నర్సులు వార్డులలోను, షెడ్‌లలోను పనిచేసిన కాలానికిగాను ఈ రిస్క్ అలవెన్స్ ఇస్తారు. 1984 మార్చి 1వ తేదీ నుండి ఈ ఉత్తర్వు అమలులోకి వస్తుంది.

టిక్కెట్టులేని బస్సు ప్రయాణాలపై జుల్మానాతో 13 వేలు

హైదరాబాద్, మార్చి 12: గడచిన ఫిబ్రవరి నెలలో రోడ్డు రవాణా సంస్థ బస్సులను హటాత్తుగా తనిఖీ చేయడం ఎల్లు టిక్కెట్ లేని ప్రయాణికుల నుండి 3076 రూపాయల 85 పైసలు వసూలయ్యాయని, మూడు సంచార న్యాయస్థానాలు 1940 మంది ప్రయాణికులపై విధించబడిన జుల్మానా పన్లు రు. 10,649లు వసూలయ్యాయని రోడ్డు రవాణా సంస్థ ప్రజా సంబంధాధికారి తెలిపారు.

శ్రీ ఎన్. రాజేశ్వర్ మెదక్ పర్యటన

హైదరాబాద్, మార్చి 12: వెనుకబడిన తరగతుల సంస్థ వికలాంగుల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎన్. రాజేశ్వర్. ఈ నెల 4వ తేదీన మెదక్ జిల్లా లింగంపల్లి, రామచంద్రాపురం, ఉస్మాపూర్

రీగన్‌కూ, కాంగ్రెస్‌కు పేచీవచ్చే ప్రమాదం

వాషింగ్టన్, మార్చి 12

ఇజ్రాయేల్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని టెల్‌అవీవ్ నుండి అక్రమిత జెరూసలెంకు మారిస్తే ఇస్లాం దేశాలన్నిటిలో అమెరికన్‌లకు వ్యతిరేకంగా దౌర్జన్య కాండ చెలరేగవచ్చునని అమెరికా విదేశాంగ మంత్రి జార్జి షుల్జ్ కాంగ్రెస్‌ను హెచ్చరించాడు.

అమెరికన్ రాయబార కార్యాలయాన్ని జెరూసలెంకు మార్చాలనే బిల్లు ప్రస్తుతం కాంగ్రెస్ ఉభయసభల పరిశీలనలో వుంది. ఈ బిల్లును సెనెట్‌లో డేనియల్ పాట్రిక్ మొయినీహాన్ ప్రతిపాదించాడు.

ప్రతినిధుల సభలో డెమొక్రాటిక్, రిపబ్లికన్ పార్టీలకు చెందిన 172 మంది ఈ బిల్లును ప్రతిపాదించారు.

రాయబార కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలన్నది అధ్యక్షుడికి, ఆయన పరిపాలనా వ్యవస్థకూ సంబంధించిన వ్యవహారమనీ, కాసన సంబంధమైనది కాదని శ్రీ షుల్జ్ సెనెట్ విదేశీ వ్యవహారాల సంఘం అధ్యక్షునికి వ్రాసిన లేఖలో వ్యక్తం చేశాడు.

సెనెట్ విదేశీ వ్యవహారాల సంఘం గత 23న ఈ బిల్లును పరిశీలించింది. మరోసారి పరిశీలించనున్నది. ప్రతినిధుల సభ సంఘం కూడ ఈ బిల్లును త్వరలో పరిశీలించనున్నది. ఏది ఏమైనా సరేబిల్లుపై ఓటింగ్ జరగాల్సిందేనని ప్రతిపాదకులు అంటున్నారు. అదీ రాకుండా చూడాలని రీగన్ ప్రభుత్వం కాయకష్టులా ప్రయత్నిస్తున్నది.

ఇజ్రాయేల్ తన రాజధానిని టెల్ అవీవ్ నుండి అక్రమిత జెరూసలెంకు 1949 లోనే మార్చినా, అమెరికాతో సహా ఆ దేశాన్ని గుర్తించిన అనేక దేశాలు తమ రాయబార కార్యాలయాలను మాత్రం టెల్ అవీవ్ నుంచి జెరూసలెంకు మార్చడానికి నిరాకరించాయి. అలా చేయటం అరబ్-ఇస్రాయిల్ సంఘర్షణ పరిష్కారానికి అడ్డు రావచ్చనే భయమే అందుకు కారణం.

అధ్యక్షుడు రీగన్ 1982లో ప్రకటించిన పశ్చిమాసియా శాంతి పథకంలో కూడ జెరూసలెం ప్రస్తావనే లేదు.

ఇప్పుడు అమెరికన్ కార్యాలయాన్ని అక్రమిత జెరూసలెంకు మార్చితే అరబ్ ప్రపంచంలో చాల గొడవ జరుగగలదని అరబ్ దేశాలలోని అమెరికన్ రాయబార కార్యాలయాలవారు ఇక్కడికి వార్తలు పంపుతున్నారు.

అరబ్ దేశాలే కాక ఇంగ్లాండ్, మలేసియా, ఇండోనేసియా వంటి దేశాలు కూడ అమెరికా కాంగ్రెసు ముందుకు వచ్చిన బిల్లు విషయంలో తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి.

ఈ పరిస్థితులను గమనించిన అధ్యక్షుడు రీగన్ బిల్లుకు మద్దతుప్రకటించకుండా చూడటానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

పంజాబ్‌లో రైలు పట్టాలు పెల్చివేత

చండీఘర్, మార్చి 12:

భాటిండా స్టేషన్ రైల్వేయార్డులో కనేవాలియ గ్రామం వద్ద రైలు పట్టాలను కొందరు అజ్ఞాత వ్యక్తులు ఆదివారం రాత్రి పేల్చివేశారు. ఇందువల్ల ఆ మార్గంలో వెళ్లే అనేక రైళ్ళరాకపోకలు రద్దయ్యాయి.

పంజాబ్, హర్యానాకు చెందిన పీఆర్‌టీసీ అధికారులు ఆ ప్రాంతానికి హుటా హుటిన బయల్దేరి వెళ్ళారు.

ఇది ఇలా వుండగా, గురుదాస్‌పూర్ జిల్లాలోని నోట్‌సూరక్ మల్లికా గత వారాంతంలో ఒక పెట్రోలు పంపును దోచుకునేందుకు ప్రయత్నించిన ఇద్దరు అతివాదులను పోలీసులు పట్టుకున్నారు. నిందితులు ఇద్దరు ముప్పయిఏళ్ళ లోపువారేనని జిల్లా పోలీస్‌కాప్ అదనపు శ్రీ అజిత్ సింగ్ విలేకరులకు చెప్పాడు.

మఖ్యమంత్రి కార్యాలయంలో మెటల్ డిటెక్టర్

హైదరాబాదు, మార్చి 12:

సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో అత్యంత అధునాతనమైన ఎలక్ట్రానిక్ డోర్ మెటల్ డిటెక్టర్‌ను అమరుస్తున్నారు. కాసనసభలోనూ, సచివాలయంలోనూ అమర్చడానికి రెండు డోర్ డిటెక్టర్లను ప్రభుత్వం అర్థరిచ్చింది. అందులో ఒకటిచ్చింది. దానిని ముఖ్యమంత్రి గదిలో అమరుస్తున్నారు. కాసనసభలోను ముఖ్యమంత్రి నివాసంలోనూ ఇప్పటికే హాండ్ మెటల్ డిటెక్టర్లు ఉపయోగిస్తున్నారు.

అర్బన్ ఎక్సైజ్ కమీషనర్‌గా మురళీధరరావు

హైదరాబాద్ మార్చి 12:

సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ ఎన్. మురళీధరరావును అర్బన్ ఎక్సైజ్ కమీషనర్‌గా నియమిస్తున్నట్లు తెలిసింది.

శ్రీ మురళీధరరావును 1982 ఫిబ్రవరి 23న అవినీతి ఆరోపణలపై సస్పెండ్ చేశారు అయితే కేంద్రప్రభుత్వ ఆదేశాన్ని పాటించి ఆయన్ను తిరిగి 83 నవంబర్ 9-న రద్దుచేస్తున్నారు.

సకిలీ లాటరీ టిక్కెట్లు

తిరుపతి, మార్చి 12:

తిరుమల పోలీసులు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంగంగా కానేరీ లాటరీ నకిలీటిక్కెట్లను అనేకమంది వినియోగదారుల నుంచి స్వాధీనపరచుకున్నారు. ఈ లాటరీ 35 వ డ్రా సోమవారం జరగవలసి వుంది. ఇద్దరు వ్యక్తులకు డిశంబరు టిక్కెట్లు విక్రయించబడటంతో నకిలీ టిక్కెట్ల వ్యవహారం బయటపడింది.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, మార్చి 12:

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి:

మసూరి	పాతవి	రు. 370.00
	కొత్తవి	రు. 300.00
హంస	పాతవి	రు. 270.00
	కొత్తవి	రు. 265.00
కొన్నులు	తెల్లవి	రు. 222.00
	పచ్చవి	రు. 145.00
ముక్కలు	తొన్న లోకలు	రు. 142.00
రాగులు		రు. 128.00
పట్టలు		రు. 138.00
గోధుమ		
ఎస్సీ		రు. 310.00
పర్వతి		రు. 60.00
శనగలు		రు. 400.00
ఆముదాలు		రు. 490.00
నువ్వులు		రు. 775.00
మిర్చి	పేలిరకం	రు. 735.00
ఉల్లిపాయలు		రు. 60.00
దింతపండు		రు. 820.00
పసుపులు		రు. 510.00
పల్లం		
అనకాపల్లి	రకం	రు. 360.00
విజామాబాదు	రకం	రు. 260.00
బారగాయలు 10 కేజీల ధర		
మరాలం	మంచి	
బంగాళాదుంపలు		రు. 12.00
టమాటోలు		రు. 7.00
బెండకాయలు		రు. 20.00
వంకాయలు		రు. 16.00
పచ్చిమిర్చి		రు. 18.00
పట్టిమరక:		
బంగాళాదుంపలు		రు. 15.00
టమాటోలు		రు. 7.50
బెండకాయలు		రు. 17.00
వంకాయలు		రు. 17.00
పచ్చిమిర్చి		రు. 16.00
హిస్సాలంగిలు:		
బంగాళాదుంపలు		రు. 13.00
టమాటోలు		రు. 11.00
బెండకాయలు		రు. 22.00
వంకాయలు		రు. 16.00
పచ్చిమిర్చి		రు. 17.00
సంత్రా 100 కి		రు. 45.00
పచ్చఅరటి పళ్లు	గెల	రు. 21.00
యాపిల్స్	పండు	
మహారాజా		రు. 80.00
రాయల్ డెలిషియస్		రు. 160.00
బాత్ పి.ఓ. అనాబ్‌షాహీ		రు. 2.50
సీడ్‌లెస్		రు. 7.00

పార్లమెంటు ఉభయసభల్లో రభస

(1 వ పేజీ తరువాయి)

పాదన అంతులేకేసు విచారణసమయంలో పబ్లిసిటీ కోసం ఉద్దేశించినట్టిదేనని శ్రీ తివారి అన్నారు.

సభ వారి ఎదుట విద్వేష మయిన తీర్మానం ఏదీ లేనందున ప్రతిపక్షాల వారు ఏమి వాదించినా రికార్డు కెక్కించరాదని, చెప్పవచ్చిందా కొట్టి వేయాలని శ్రీ తివారి ప్రభృతులు వాదించారు. కాబట్టి తోసి పుచ్చిన ఏ ప్రకటన లేదా వ్యాఖ్యఅయినా రికార్డులో భాగం కాగలదని సభాపతి జవాబిచ్చారు.

ప్రకటన సరయిన దృష్టితో పరిశీలించారా గనుక మరింత సమాచారం కోసం అదే శిస్తామన్నారు.

ఆ పిదప శ్రీ వాజపేయీ ప్రభృతులు ఈ వ్యవహారం చాలా తీవ్రమయినదని, ఈ విధంగా వాయిదా వేయరాదని చెబుతూ వాకౌట్ చేశారు.

బొంబాయి, మార్చి 12:

కాసనసభ్యులకు రక్షణ కలిగించే విధంగా అవినీతి నిరోధక చట్టాన్ని సవరించాలన్న డిమాండ్‌లో అనుచితం లేదని ఇం. కాం. అధిష్టాన వర్గం భావిస్తున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంతదాదా పాటిల్ పత్రికల వారితో అన్నారు.

ఢిల్లీ వెళ్ళినప్పుడు తాము విషయాన్ని చర్చించామని అధిష్టాన వర్గం అభిప్రాయం కాబట్టి తాము దానిని పాటించవలసి వుందని ఆయన అన్నారు.

ఈ సవరణ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అంతూలేకు మేలుచేయ దలచిన విషయాన్ని ఈ దశలో చెప్పటం సాధ్యం కాదని ఆయన అన్నారు.

రాజ్యసభలో కూడా ఈ వ్యవహారంపై కొంత రభస జరిగింది. ప్రభుత్వం ఈ విషయంపై ప్రకటన చేయాలన్న ప్రతిపక్షాల కోరికను ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ తోసిపుచ్చారు.

బి. జె. పి. నాయకుడు శ్రీ ఎల్. కె. అద్వానీ ఈ అంశాన్ని ప్రస్తావించారు. అటైన కాంగ్రెస్. ఎస్.,సి.పి.ఎం., జనతా సభ్యులు కూడా ప్రభుత్వం ప్రకటన చేయాలని పట్టుపట్టారు. అవినీతి నిరోధక చట్టం క్రింద ఒక కాసన సభ్యుణ్ణి ప్రాసిక్యూట్ చేసే వీలులేకుండా చేయాలంటే చట్టాన్ని సవరించాలని సుప్రీంకోర్టు సూచించిందని ఇం. కాం. సభ్యుడు శ్రీ బి. పి. మౌర్య అన్నాడు.

ప్రత్యేక ప్రస్తావనకు అనుమతి తీసుకుని శ్రీ అద్వానీ ఈ విషయాన్ని ప్రస్తావించాడు. అయితే దీనిపై చర్చ జరగడానికి శ్రీ ప్రణబ్ ముఖర్జీ అభ్యంతరం చెప్పాడు. ప్రత్యేక ప్రస్తావన అంశాన్ని చర్చగా మార్చడానికి సభకు వేదికగా వినుకోడానికి వీలులేదని ఆయనన్నాడు.

అనంతరం ప్రస్తావనను ఎందుకను మందాలా అర్థం కావడం లేదన్నారు. అనుమతించిన తరువాత సభాధ్యక్షుడే సభ్యులను అడుపు చేయాలన్నారు.

అప్పుడు ఒక ప్రతిపక్ష సభ్యుడు పశ్చిమ బెంగాల్‌లో ఏమయింది? అని ప్రశ్నించాడు. దానికి శ్రీ ముఖర్జీ పశ్చిమ బెంగాల్‌లో జరిగిన దానికి మీద నిగ్గు పడాలి-అని సమాధాన మిచ్చారు. మహారాష్ట్ర కాసనసభ ఇటువంటి సవరణ అవసరమని అభిప్రాయ పడితే దాన్ని ఈ సభలో ఖండించి హక్కు శ్రీ అద్వానీకి గానీ, మరే ప్రతిపక్ష సభ్యుడికిగానీ లేదు అని శ్రీ ముఖర్జీ అన్నాడు.

దేవుడు వరమిచ్చినా...

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12:

ప్రభుత్వ సర్వీసులో ఉండగా మరణించిన ఉద్యోగి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడానికి రిక్రూట్‌మెంట్ నిబంధనలను సైతం సడలిస్తూ ప్రభుత్వం స్వయంగా ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ మరణించిన ఒక ఉద్యోగి కుమారునికి రెండున్నర ఏళ్ళుగా ఉద్యోగం ఇవ్వకుండా అధికారులు మభ్యపెడుతున్నట్లు పెదుతున్న ఉదంతం తెలియవచ్చింది.

కర్నూలు జిల్లా పత్తికొండ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి శ్రీ ఎం. వెంకటరెడ్డి 1981 ఆగస్టు 5 న మరణించడంతో అయన కుటుంబం నిరాధార మయింది. అయనకు భార్య ఇద్దరు కొడుకులు, ఒక కూతురున్నారు. అయన పెద్ద కుమారుడు శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి ఇంటర్ మీడియేట్ పరీక్షలో, లైబ్రరీ సైన్స్ సర్టిఫికేట్ కోర్సులో ఉత్తీర్ణుడై 1981 ఆగస్టు 19 న ఉద్యోగం కోసం దరఖాస్తు పెట్టుకొన్నాడు తర్వాత అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఇంత వరకూ తనకు ఉద్యోగం ఇవ్వలేదని శ్రీ కృష్ణారెడ్డి చెప్పాడు.

ఇప్పటికి ఐదుసార్లు పబ్లిక్ లైబ్రరీల డైరెక్టరు, కర్నూలుజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు దరఖాస్తులు పెట్టుకొన్నాను. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం (జి. వో. ఎం. ఎస్. -84) రద్దయిపోయిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వడానికి వేరే అధికారమేమీ లేనందువల్ల తాను ట్యూషన్లుచెప్పి తన తల్లిని పెళ్లికావలసిన చెల్లిని, చదువుకొంటున్న తమ్ముణ్ణి పోషిస్తూ అతి కష్టంతో కాలం వెళ్లదీస్తున్నట్లు శ్రీ కృష్ణారెడ్డి చెప్పాడు.

తాము ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో నివసిస్తున్నామని అక్కడ సర్వీసులో ఉండిగా ఇటీవల మరణించిన ముగ్గురు ఉద్యోగుల పిల్లలకు నెలరోజులలోనే ఉద్యోగాలు ఇచ్చారని, తాను రెండు సార్లు ఎప్పుడూ ఎందరు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితంలేదని చెప్పాడు.

ముఖ్యమంత్రికి, కర్నూలు జిల్లాకలెక్టరుకు పబ్లిక్ లైబ్రరీల డైరెక్టరుకు, జిల్లాఎస్పీకి అధ్యక్షునికి కూడా తన దుస్థితి వివరిస్తూ ఉత్తరాలు వ్రాశానని చెప్పాడు.

"ఇప్పటికి ఐదుసార్లు పబ్లిక్ లైబ్రరీల డైరెక్టర్‌కు, కర్నూలుజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు దరఖాస్తులు పెట్టుకొన్నాను. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం (జి. వో. ఎం. ఎస్. -84) రద్దయిపోయిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వడానికి భారీ దొరకకపోతే దరఖాస్తు పెట్టిన సంవత్సరం తర్వాత ఒక భారీ ప్రత్యేకంగా సృష్టించి దానిలో అతనిని నియమీ చేయాలి. కాని, నాకు ఇంతవరకు అధికారులు ఏ లాంటి అధికారమూ చూపలేదు." అని శ్రీ కృష్ణారెడ్డి వాపోయాడు.

ఈ జి. వో. ప్రకారం ఒక పోస్టు సృష్టించడానికి అనుమతి కోరుతూ పబ్లిక్ లైబ్రరీ డైరెక్టర్ ఎట్టకేలకు 1983 ఆగస్టు 6 న సచివాలయానికి అనుమతి కోసం వ్రాశారు. దానికి ఇప్పటికి సమాధానం రాలేదు.

నిన్న తాను ఇక్కడ పబ్లిక్ లైబ్రరీల డైరెక్టరు అధికారుకు వెళ్ళి అసిస్టెంట్ డైరెక్టరుకు తన దుస్థితి చెప్పుకోగా, ఆయన "సచివాలయానికి వంపాం. అక్కడి నుంచి మీరే ఆర్డర్సు తెచ్చుకోవాలి" అన్నట్లు శ్రీ కృష్ణారెడ్డి చెప్పాడు.

అర్థాకలితో జీవిస్తున్న తాను ఎంతో ఆశతో హైదరాబాదు వచ్చానని, నిరాశతో తిరిగి వెళ్ళిపోతున్నానని అన్నాడు.

స్కాలర్‌షిప్‌లు వేసిన ప్రిన్సిపాల్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 12:

సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్లలో అవినీతి ఎంతో ప్రకటించిందో చెప్పడానికి మచ్చుకునకటి-పశ్చిమ గోదావరి జిల్లా చెర్లోలలోని హాస్టల్.

ఈ హాస్టల్ లెక్కల్లో 252 మంది విద్యార్థులున్నారు. అయితే వాస్తవానికి ఏనాడూ ఈ హాస్టల్‌లో 80మందికి మించలేదు. చెర్లోలలోని ఈ హాస్టల్ మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నారాయణపురంలోని శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీకళాశాలకు చెందినది. వైగా ఈ హాస్టల్ విద్యార్థుల నిర్వహణలోనే వుంది.

ఈ హాస్టల్‌లో జరుగుతున్న అవకతవకలగూర్చి అవినీతి నిరోధకశాఖకు సమాచారం అందినమీదట ఈ శాఖ అధికారులు ఈనెల 9వ తేదీన ఆకస్మికంగా హాస్టల్‌ను సందర్శించగా, హాస్టల్ లెక్కల్లో 252మంది హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు రాసట్లు వ్రాయబడి వుంది. అయితే ఆ రోజు హాస్టల్‌లో భోజనం చేసింది కేవలం 21మందిమాత్రమే. ఈహాస్టల్‌లో ఏనాడూ 80మంది మించి బోర్డర్లులేరని అవినీతి నిరోధకశాఖ అధికారులు కనుగొన్నారు.

ఆ హాస్టల్‌లో 80 మందికి మించి ఏనాడూ భోజనం చేయకపోయినా 252 మందికి ప్రతినెలా రూ. 1[illegible] చొప్పున చెల్లింపబడుతూనే ఉన్నాయి. ఈ హాస్టల్‌లో 252 మంది విద్యార్థులు ఉంటున్నట్లు చెబుతూ, వారు హాస్టల్‌లో భోజనంచేయక పోయినా వారికి స్కాలర్‌షిప్ మొత్తాలను జూనియర్ లెక్చరర్, వార్డెన్ శ్రీ దొమ్మేటి సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్స్ శ్రీ డి. ఎల్. కాంతరాజు, శ్రీ డి. ఆర్. పట్నాయక్, కళాశాలల్లో క్లర్కులు శ్రీ ఆర్. ఏసుపాదం, శ్రీ కె. సత్యానందరాజు ప్రభుత్వం నుండి తీసుకొంటూ దగా చేశారని అవినీతి నిరోధకశాఖ డైరెక్టరు శ్రీ సుశీల్‌కుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఈ హాస్టల్‌లో జరిగిన అవకతవకలపై తర్వ తీసుకునేందుకు ప్రభుత్వ దృష్టికి అవినీతి నిరోధకశాఖ తీసుకువెళ్లింది. ఈ కేసులో విచారణ కొనసాగుతోంది.

అనంతపురంలో నీటి ఎద్దడిపై మున్సిపాలిటీ చర్చ

అనంతపురం, మార్చి 12:

స్థానిక పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం యిటీవల చైర్మన్ శ్రీ ఎన్. రామకృష్ణ అధ్యక్షతన సమావేశమైంది. కౌన్సిలర్ శ్రీ ఎన్. రామారావు బహూకరించిన కీర్తి శేషులు కె. ఎం. రహమతుల్లా చిత్రపటాన్ని చైర్మన్ జూబిలీహాలులో ఆవిష్కరించారు.

తర్వాత పట్టణంలో నీటి ఎద్దడిని గురించి చర్చలు జరిగాయి. గ్రామాలకే నీరు దొరకనప్పుడు అరవిందనగరిలో ఒక గృహయజమానికి గృహనిర్మాణం కోసం టాంకులద్వారా పురపాలక సంఘం నీరు సరఫరా చేయడం తగదని కౌన్సిలర్ శ్రీ పుండరీకాక్ష రెడ్డి విమర్శించాడు. చైర్మన్ తక్కువ వ్యయంతో ఎక్కువ కొళాయిలు వేయిందవలిస్తే, దానికి తర్వాత కౌన్సిల్ ఆమోదం పొందాలని శ్రీ రామారావు కోరాడు. కౌన్సిలర్లు శ్రీ యుతులు వై. కాశీపతి, వై. రాజగోపాల నాయుడు, అమర్‌నాథ్ ప్రశ్నలకు చైర్మన్ సమాధానం చెప్పారు. (వి)

వయోజన విద్యాగోష్ఠి

అనంతపురం, మార్చి 12:

స్థానిక కేంద్ర గ్రంథాలయ భవనంలో యిటీవల జరిగిన జిల్లా వయోజన విద్యాగోష్ఠికి వయోజన విద్యా సంచాలకులు శ్రీ కట్టల వెంకటరామిరెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర వయోజన విద్యాసంఘం ఉపాధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డి గోష్ఠిని ప్రారంభించారు.

డాక్టర్ పెల్లగా వెంకటప్పయ్య, శ్రీయుతులు డాసిమిడ్డి హనుమద్భాత్రుం, కావయ్య, ఎ. నరసింహమూర్తి, కె. రామచేలయ్య, కె. రమణమూర్తి, ఏ. గోపీనాథ్, కె. మారిలలిత ముస్కగుంటాడు ప్రసంగించారు. (వి)

శిరివరంలో ప్రాథమిక పాఠశాలభవనం ప్రారంభం

అనంతపురం, మార్చి 12:

అనంతపురంజిల్లా రూరేదు వందాయరీ సమితిలోని శిరివరం గ్రామంలో 83-84 దారియ గ్రామీణ ఉపాధిపథకం క్రింద నిర్మించిన పాఠశాల భవనానికి కూడేరు సమితి ప్రెసిడెంటు శ్రీ వి. రంగారెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ రంగారెడ్డి మరియు పాలకవర్గ అధ్యక్షులు శ్రీ పి.ఎ. కృష్ణమూర్తి, ఈ ఎపకం కింద మూడు పాఠశాల భవనాలు, మూడు రోడ్లు పూర్తయ్యాయని అన్నారు. సర్పంచ్ శ్రీ పి. బసిరెడ్డి వందన సమర్పణ చేశారు. (వి)

సభలు-సమావేశాలు

శ్రీ నీలా జంగయ్య "పద్మాది మకుట నిర్వచనా"ం కృత్యావిష్కరణ. ఆంధ్ర సారస్వత పరిషత్‌లో సాయం కాలం 6-30 కి.

* * *

త్యాగరాయ గానసభ (చిక్కడపల్లి)లో సాయంకాలం 6 గంటలకు బాల నవరచన (సికిందరాబాదు) ఆధ్వర్యంలో కుమారి శోభానాయుడు కూచిపూడి నృత్యం. శ్రీ వాసరి నారాయణరావు సోవెనీర్ ఆవిష్కరణ.

* * *

టి. టి. డి. హిందూ ధర్మప్రచారసంస్థ సికిందరాబాదు గణపతి దేవాలయంలో సా. 6-30 గంటలకు శ్రీ ఇంద్రాల సుబ్రహ్మణ్య శాస్త్రి "భాగవతం"పై ఉపన్యాసం.

25 వ అధికరణ దగ్ధానికి భారీ ఎత్తున అకాలీల సన్నాహం

అమృత్‌సర్, మార్చి 12:

రాజ్యాంగం 25 వ అధికరణ ప్రతులను జిల్లా, తాలూకా కేంద్రాలలో పెద్ద ఎత్తున తగులబెట్టవలసిందని అకాలీదళ్ నాయకులు అదేశాలు జారీ అయ్యాయి. పార్టీ అధ్యక్షుడు నిర్ణయించిన రోజున ఈ కార్యక్రమం అమలు జరుగుతుందని విశ్వసనీయులు తెలియ వచ్చింది.

ఆదివారంనాడు యిక్కడ జరిగిన పార్టీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకోబడినదనీ, జిలాపార్టీ అధ్యక్షుల ద్వారా ఈ సందేశాలు పంపబడ్డాయనీ తెలుస్తున్నది.

ఈ కార్యక్రమం జరుగటానికి ఒక వారంరోజులు ముందుగా పార్టీ అధ్యక్షుడు కొత్త కార్యక్రమాన్ని ప్రకటిస్తారని పార్టీ వర్గాలు పేర్కొంటాయి.

25 వ అధికరణ ప్రతులను పెద్ద ఎత్తున తగులబెట్టే నిమిత్తం ఇక్కడి అకాలీ కార్యాలయంవారు దాదాపు 40 వేల ప్రతులను ముద్రిస్తున్నారు.

ముద్రణాలయాల నుండి యిప్పటికే దాదాపు ఏడు వేలు సేకరించారు. వేల ప్రతులు పార్టీ కార్యాలయానికి అందాయి. వాటిని జిలా పార్టీ అధ్యక్షులకు పంపడం కూడ జరిగింది.

జైళ్లను నింపటం తప్ప తమకు మార్గాంతరం లేదని అకాలీ పార్టీ వర్గాలు పేర్కొంటాయి.

సచివాలయంలో ఆదివారంనాడు జంటనగరాల్లోని ప్రభుత్వ డ్రైవర్లకు లూనా మోపెడ్‌లు అందజేస్తున్న ఆర్థికమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు.

నగర వ్యాపారిపై పోలీసుల అఘాయిత్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12:

సుల్తాన్‌బజార్ పోలీసులు తనను కట్టి పిడుద్దంగా బర్బరంచేసి, బెదిరించి, బలవంతంగా రెవెన్యూ స్టాంపుల కాగితంపై మరో వ్యక్తికి రు. 1400 లు చెల్లించాలని వ్రాయించారనీ, ఆ పోలీసులపై చర్య తీసుకోవాలనీ ఇరామియా బజారుకు చెందిన వ్యాపారి శ్రీ ఏ. సత్యనారాయణ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు విజ్ఞప్తి చేశారు.

పిలిభానాలోని శ్రీ శంకరరావు అనే వ్యక్తితో మస్లీలోఉన్న సుల్తాన్‌బజార్ పోలీసులు అదిమూరం తనయింటికివచ్చి తనను పోలీసు స్టేషన్‌కు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంటవరకు నిర్బంధించారని శ్రీ సత్యనారాయణ ముఖ్యమంత్రికి పంపిన టెలిగ్రామ్‌లో పేర్కొన్నాడు.

అతర్వాత శ్రీ శంకరరావుకు అరు లేదా ఎనిమిది నెలల్లోగా రూ. 1400లు చెల్లించాలని రెవెన్యూ స్టాంపు అతికించిన కాగితంపై తనచే బలవంతంగా పోలీసులు సబ్‌ఇన్‌స్పెక్టర్ పేర డాక్యుమెంటు వ్రాయించుకొన్నారని ఆయన చెప్పాడు. విచారణ గడువులో ఆ డబ్బు చెల్లించకపోతే మోసం కేసులో ఇరికించి నిర్బంధించే వుంచుతామని సబ్‌ఇన్‌స్పెక్టర్ బెదిరించారని శ్రీ సత్యనారాయణ చెప్పాడు.

సచివాలయంలో ఆదివారం జంటనగరాల్లోని ప్రభుత్వ డ్రైవర్లకు లూనా మోపెడ్‌లు అందజేస్తున్న ఆర్థికమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు.

బంద్ సందర్భంగా నగరంలో అరెస్టులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12:

హైదరాబాదు బంది సందర్భంగా 16 మంది కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారని రాష్ట్రీయ సంజయ్ మంచ్ కార్యదర్శి శ్రీ ఎస్. సంజీవరావు, యువజనత జాతీయ కార్యదర్శి సభ్యుడు శ్రీ కిషన్‌లాల్ పేర్కొన్నారు.

అరెస్టయిన వారిలో రాష్ట్రీయ సంజయ్ మంచ్ ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్ర మోహన్ యువజనత అధ్యక్షుడు శ్రీ టి. శంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. సత్యనారాయణరెడ్డి ప్రభృతులు

శ్రీ సం[illegible] శ్రీ కిషన్‌లాల్ సోమవారం పత్రి[illegible] ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ హైదరాబాదులో బంద్ 70శాతం విజయవంతమయిందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించారని, బంద్‌ను విఫలం చేయాలని ప్రయత్నించారని ఆరోపించారు.

ఈ సందర్భంగా పోలీసులు అరెస్టులను స్వాధీనం చేసుకొన్నారనీ, అందులో తమ కార్యకర్తలు కూడా ఉన్నారని శ్రీ సంజీవరావు చెప్పారు. స్వాధీనం చేసుకొన్న కార్యకర్తలను వెంటనే తమ వద్దకు చేయాలని వారు కోరారు.

నగరానికి ప్రాంతంలో వందలాది కార్యకర్తలను పోలీసులు నిర్బంధంలో కి తీసుకొని నగర శివార్లలో విడిచిపెట్టారని వారు చెప్పారు. అదేవిధంగా నేరం జరిగిన ప్రాంతంలో 13 మందిని నిర్బంధంలోకి తీసుకొని విడుదల చేశారన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కార్యకర్తలందరినీ విద్యార్థులు బహిష్కరించారని, అడేవిధంగా అనేక పాఠశాలలు మూతబడ్డాయని వారు చెప్పారు. ముషీరాబాదులోని [illegible] బి. [illegible] బాబా ఈరోజు మూసివేయడం జరిగిందని వారు తెలిపారు.

ఇది ఇలావుండగా, రాష్ట్ర లోకసభ ప్రదాన కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యరెడ్డి ఒక ప్రకటనలో హైదరాబాదు బంద్ పూర్తిగా విఫలమయ్యిందని ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

హర్యానాలో మహాయాలం పరిస్థితి: గవర్నరు వెళ్లడి

చండీఘర్ మార్చి 12:

సరిపోలిన సంబంధమయిన గడువు తీసుకోవడం, హర్యానా ప్రజలలో సర్దుబాటు మూలంగా రాష్ట్రంలో పూర్తి మామూలు స్థితి ఏర్పడిందని గవర్నరు శ్రీ తపాసి పదాన్ సభలో వెల్లడించారు. బడ్జెట్ మొదటి రోజు ప్రసంగిస్తూ, హర్యానా ప్రజలు ఎంతగానో సహనం చూపించారనీ, సహనం ఎంతో సహకారం అందించారని వారు చెప్పారు.

"ఇటీవలి రోజుల్లో పంజాబ్‌లో సాగుతున్న మతతరహయిన దౌర్జన్యం హర్యానాలో పరిస్థితులు అదుపుతప్పి వారణమయినది, ఉద్రిక్తత వ్యాపించింది. కొన్ని పట్టణాలలో అల్లర్లు జరిగాయి. కాని ప్రజలు ప్రశాంతి, ప్రదర్శించడం ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకున్నది. నిర్దిష్ట మత వర్గం నేరగాళ్లలో అందరూ నేరస్థులు కాదు. వారిలో చాలా మంది ఇంకా సహకరిస్తూనే వున్నారు."

మోసం చేసిన యు. డి. సి.కి శిక్ష

హైదరాబాద్, మార్చి 12:

టెక్నికల్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ కార్యాలయంలో యు.డి.సి. ఎ. పి రంగారావు, ప్రమాణ డి. కోదండరావు అనే అటెండర్ పైవేటుగా హ్యూయర్, లోయర్ పాసయినట్లు దొంగ సర్టిఫికెట్లు ఇచ్చినందుకు బదులు లంచాలు తీసుకున్నారు. ప్రస్తుతి రోహతి ఈ దొంగ సర్టిఫికెట్లతో దేవాదాయ ధర్మాదాయశాఖలో ఉద్యోగం తెచ్చుకొంది. అవినీతి యువకుడు తెలిసిన పో

చెట్టుకు వేలాడుతున్న శవం

పిర్కల్ మార్చి 12: పిర్కల్ తాలూకా డామ్‌గ్రామంలో ఈ నెల 9వ తేదీన కిష్టన్న (35) శవం చెట్టుకు వేలాడుతుండడం పోలీసులు కనుగొన్నారు.

జమ్మల కిష్టన్న అదిలాబాద్ తాలూకా సుంచి గ్రామం దేవుని కోసం డామ్‌గ్రామానికి సకుటుంబంగా కొన్ని సంవత్సరాల క్రితం వచ్చాడు. కూలీ చేసుకొని బతుకుతున్నాడు. మంచి వాడని పేరుంది. ఈ మధ్య మనస్పర్థల ఇతని కోసం స్థితి మంతులు పోటీ పడేవారు. ఇతడు ఒకటి రెండు ఒకరివద్ద పనిలో చేరాడు.

కిష్టన్న ఫిబ్రవరి 29 రాత్రి ఇంట్లో భోజనం చేసి బయలుదేరాడు. తిరిగి రాలేదు. సర్పంచ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు

ఇతని మరణం గురించి జనం రకరకాలుగా అనుకుంటున్నారు. అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకొనాడని పోలీసులు అంటున్నారు. ఈ విషయమై కిష్టన్న మామను అడుగగా, మనకు అప్పు సప్పు ఏమీ లేదని, కూలీ చేసి పొట్టపోసుకొంటున్నామని అన్నాడు.

చుట్టుపక్కల గ్రామాలవారిని అడుగగా, అందరికీ కొన్ని చెడ్డ అలవాట్లు వున్నాయని, అతనికి సంబంధాలు ఉన్నవని అంటున్నారు అందువల్ల ఇది హత్య, ఆత్మహత్యో తెలియడంలేదు.

ఇస్లామాబాదు, మార్చి 12: లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డు) పయిజ్ అలీ ట్రస్టీ అధ్యక్షుడుగా కాశ్మీరు ఏకీకరణ సంస్థ (కె. ఎల్. ఓ) ఎన్నికలు చేయడినట్టు అజాద్ జమ్మూ-కాశ్మీరు ముస్లిం కాన్ఫరెన్స్ ప్రకటించింది.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

జగన్ - తారకరామా, సుభాష్, రాధిక, వెంకటేశ్వర పవన్ చెట్టు, గోకుల్, తిరుమల, అంజలి, శ్రీనివాస పిక్చర్ పాలస్ (రామపురంద్రాపురం)
అనురాధ - దీపక్, చిత్రాణి, శోభన, మీరా, కొత్తార్కి, శ్రీదేవి, సత్యం, జ్యోతి
వీరభద్రుడు - కిషోరి, కమల్, ఆజంతా, మీరాడీలక్స్, శ్రీరమణ
అగ్నిపూలు - సంధ్య 35
పోరాటం - స్వామీబాటీస్
శ్రీవారికి ప్రేమలేఖ - శాంతి, రాజేశ్వర్,
వేడగాడు - కోర్
గూండా - బసంత్, పారడైజ్
అలుక్కొస్తున్నారు - కీస్మహల్
రక్త సంబంధం - సుదర్శన్-70, బాబులుగాడి దిబ్బ - సుదర్శన్-35, అలంకార్.
బాబా మందిరం - పంగం,
నేటి భారతం - వెంకటేశ
పుణ్యకోడ్డి పురుషుడు - రాజలక్ష్మి
సంఘర్షణ - శారద
వైదేహి - సుధా 35. రామ్
యుద్ధం - అమరి
ఇద్దరు దొంగలు. బాలాజీచిత్రమందిర్
రాధా కళ్యాణం - సంధ్య 70
శ్రీరంగనీతులు - యశోధర
పెళ్లి కానుక - సంధ్య-70

హిందీ:

ఘర్ ఏక్ మందిర్ - రామకృష్ణ 35, కమల్, మిలన్, సమ, ఆనంద్, రాకా,
హస్ తేజేరే తే - దిల్‌షాదీ, నటరాజ్, సుదామిలక్స్ అంబ, అమరావతి, 70
పోలీ - దేవి 70
వారిదత్ - మినీపాలెస్
అనజాన్ - ప్రతాప్
తూనీదార్ - సత్య
సైగామ్ - అశోక్
అన్ - లత
బద్లా - పాలా
దంగ్‌నీర్ - స్కైలైన్
దోస్తానా - షామ్
యే దేశ్ - అమ్జద్, మనోహర్
అత్ కా ఎమ్ ఎల్. ఎ. రామకృష్ణ 70 లాంబా, సూరజ్,
దిండియా చంకేగి - ప్రభాత్ 35.
వరార్ - సంతోషి, క్రాంత్.
డాక్టర్ - వెంకటరమణ,
మశాల్ - మహేశ్వరి,
తోఫా - మంజు, విక్రాంతి.
ఇంక్విలాబ్ - రాయల్.
హీరో - పన్న
కాలీ - పరమేశ్వరి 35-
నమక్‌హలాల్ - జియా సినిమా
తోడిసి నేరపా - కల్పన
క్రాంత్ - సవరంగ్, టివోలీ
విధాత - రీగల్

ఇంగ్లీషు:

క్వింగ్‌కాంగ్ - సంజీత్ 70
ఎస్కేప్‌టుఎథెన్ - సైరింగ్ 35
దేకాల్డ్‌మి బుల్‌డోజర్ - పద్మావతి
డిడోఎరింగ్ బుల్‌ఫైట్స్ - ఫిలీహీన్ 70
షా గన్స్ నిడా - షహీన్
దాకూ మాస్టర్ - శ్రీనివాస 35
బరన్ పింర్ - లిబర్టీ
దిలవ్ స్టాచ్యూ - డ్రీంలాండ్

మలయాళం:

దిప్లైనాయి - రైటిహవుస్

ఉదయం సినిమాలు

తెలుగు:

దాదా మందిరం - అంజలి
జగన్ - అమరావతి
డార్లింగ్-డార్లింగ్ - అంబా
కొడుకు పిల్ల - సంధ్య-35
కొంగుబెమొగుడు పెళ్లికి పిల్లాంనంగం
రాజు పేద - శ్రీనివాస 35
ఈకాలం కథ - సుధా 30
మంత్రిక్కి దైవభక్తి - బసంత్ బాలాజీ
పుట్టినిలు పెట్టినిల్లు - సుదర్శన్ 70
భక్త తుకారాం - వెంకటేశ
ఖుదా - పారిడైజ్
డిస్కో రామా-డిస్కో కృష్ణ-సంగం
మహామంత్రి తిమ్మరుసు - సంధ్య 70
గూండా - విక్రాంతి.
రంగులకల - సుదర్శన్ - 35
సంతానం - శ్రీనివాస్
రక్తసంబంధం - లత, మనోహర్
జల్సారాయుడు - దేవి
తక్తపృథ్వీ-మార్కండేయ - రాజ్యలక్ష్మి
శభాష్ రాముడు - కిషోర్
పల్లెటూరు - కల్పన

హిందీ:

ప్రేమ్ పూజారీ - అశోక్
బిందియా చంకేగి - ప్రశాంతి
నడియాకే పార్ - దిల్‌షాద్
స్వామిదాదా - అనంద్
పోకిన - గోకుల్
షా దిన్ షాన్‌కే - ప్రభాత్-35 సూరజ్
ప్యార్‌కా సాగర్ - రాజా రీల్స్
జాల్మానా - శోభన
ఎస్ ఈ వెనింగ్ ఇన్ పారిస్ - మహిన్
పసంద్ అప్నా సప్నా - జమ్మద్
ఎక్ జాన్ హైహమ్ - ప్రభాత్ - 70
యే దేశ్ - రాయల్
అర్థసత్య - సంతోష్
కళాకారీ - పన్న
డిస్కో డాన్సర్ - పరమేశ్వరి
జేకాబ్ - లంబా, మహేశ్వరి
జ్యోతి బనే జ్వాల - మంజు
మిలాన్ - సంగీత్

జోనల్ పద్ధతి కొనసాగాలని అభ్యర్థన

హైదరాబాదు, మార్చి 12: ముల్కీ నిబంధనలకుమరుగు పడ్డిన పట్టణ మూల్య పథకం కింద ఏర్పడిన జోనల్‌పద్ధతి కొనసాగాలని తెలంగాణా పట్టభద్రుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కిర్నాటి లింగయ్య ముఖ్యమంత్రిని అభ్యర్థిస్తూ ఒక ప్రకటన చేశారు.

స్పష్టమైన, వ్యాయమైన కారణాలుంటే తప్ప ఒక జోన్‌నుండి మరొకజోన్‌కు బదిలీలు వుండరాదని కూడా అయనకోరారు.

టాంకులను దెబ్బతీసే హెలికాప్టర్లు: పాకిస్తాన్‌కు అమెరికా సరపరా

ఇస్లామాబాద్, మార్చి 12: విరోధి సైన్యాల టాంకులను ధ్వంసం చేసే "ఎపాచీ 1 "హెలికాప్టర్లను పాకిస్తాన్‌కు అమెరికా సమకూరుస్తోంది ఒక 20 దాకా వీటిని ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

వీటిని "కోబ్రాస్" అని పిలుస్తారు. ఇలాంటి పది హెలికాప్టరను తొలి విడతగా ఈ యేడాది సెప్టెంబరు, నవంబరు మాసాలలో పాకిస్తాన్‌కు అందగలవని ఇక్కడి వార్తలు తెలియచేస్తున్నాయి.

"ఏ" మనలీలు, 1.75 అంగుళం మిసిలీలు 20 ఎం. ఎం, కేనన్ అమర్చిన ఈ "కోబ్రా" హెలికాప్టర్లు పాశ్చాత్య దేశాలలో అత్యంత అధునాతనమైనవిగా భావిస్తున్నాయి. నాటో దేశాల సైన్యాలన్నీ వీటికలిగివున్నాయి. కవచ శకటాలను దెబ్బ తీయగల హెలికాప్టర్లు రష్యా కూడాలని ఇస్రాయిల్, జోర్డాన్, జపాన్ కూడా కోరుతున్నాయి

ఈ కోబ్రా హెలికాప్టర్లను రష్యాలో తయారైన "ఎం ఐ 24 హింద్" హెలికాప్టర్లతో దీటైనవిగా నిపుణులు ఎగతేస్తున్నారు. రష్యా ఈ హెలికాప్టర్లకు కాబూల్‌లో బాగా తోడ్పడ్డాయి.

"కోబ్రా" హెలికాప్టర్‌కు అమర్చిన "ఏ" మిసిలీలు : 750 మీటర్ల దూరంలోని లక్ష్యాన్ని చేధించి టాంకు లోపలికి 20 అంగుళాలలోతుకు చొచ్చుకుపోగలవు

అయితే ఈ కోబ్రా హెలికాప్టర్లను కూడా లోపాలు లేకపోలేదు. రాత్రులందు వీటి సామర్థనం సన్నగిల్లుతుంది ఎండలు ఎక్కువగా ఉన్న రోజులో పగటి వేళ కూడా అంత బాగా పని చేయజాలవు. ఈ కోబ్రాలమీద సోవియట్ హైంద్ ఎబాక్ హెలికాప్టర్ దే పైచేయి అని అమెరికా రక్షణ శాఖ వారే అంగీకరిస్తున్నారు.

లక్నోపోలీసు క్రీడల్లో ఆంధ్రజట్లకుఅఖండవిజయం

హైదరాబాద్, మార్చి 12: పోలీస్ ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ ప్రథమస్థానంగానే ఉండేదని వస్తోంది. గడిచిన సంవత్సరం డిసెంబరు 3 వ తేదీ నుంచి 10 వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన 27 వ వార్షిక పోటీలు క్రీడల్లో ఆంధ్ర ప్రదేశ్ నుంచి రెండు జట్టు పాల్గొన్నాయి. ఈ జట్లు 5 బంగారు పతకాలు, ఏడు వెండి పతకాలు, మూడు కాంస్య పతకాలు, ఎదు షీల్డు పైన పేర్కొన్న పోటీలోనూ వృత్తిపోటీ గ్రహీతను సంపాదించడం చెప్పుకొనదగిన విశేషం, ఆంధ్రప్రదేశ్ పైజ్జాలిక పరికరాలతో (రాంప్ డ్రిల్) పోటీ మొదటి (బాంపియన్‌షిప్) షీల్డును ఈసారి కూడా నిలుపు కొనగలిగింది - అంటే ఇది బదవసారి అన్నమాట.

ఆంధ్రప్రదేశ్ జట్లు శ్రీ బాంచి సి ఐ డి. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. అనంతశయనంరెడ్డి (ఐ. పి.ఎస్) నాయకత్వాన లక్నోకు వెళ్లింది.

విజేతలలో కె 9 బ్రాంచి సి ఐ డి. ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. ఆర్. ఖాన్ రెండు బంగారు పతకాలు, రెండు వెండి పతకాలు గెలిచి రికార్డు స్థాపించారు. ఈయన మనులు. వీరికి విడిగా నగదు బహుమతులు నాయకత్వంలోని జట్టు బాంపియన్‌షిప్ షీల్డు గెలుచుకొన్నట్టు

నెలూరు జిల్లా హెడ్ కానిస్టేబుల్ కుమారి ఎస్. ఎం. రత్న ఎకైక మహిళ ఒక వెండి పతకం, ఒక కాంస్య పతకం సంపాదించింది. పతకమో షీల్డో పొందని సభ్యులెవరూ లేరు.

పతకాలు, షీల్డులు పొందినవారివివరాలివి: - ఇన్‌స్పెక్టర్ ఎస్ ఆర్. ఖాన్ రెండు బంగారు పతకాలు, రెండు వెండి పతకాలు, టీమ్ బాంపియన్‌షిప్ షీల్డు. సబిన్‌స్పెక్టర్ అల్బర్ట్ అరుణ్ కుమార్ ఒక బంగారు పతకం, ఒక కాంస్య పతకం. సబిన్‌స్పెక్టర్ ఇ వి. ఆర్. ప్రసాద్-రెండు వెండి పతకాలు ఒకషీల్డు. కుమారి ఎస్. ఎం. రత్న-ఒక వెండి పతకం, ఒక కాంస్యపతకం, ఒక షీల్డు పోలీసు కానిస్టేబుల్ వి. శేషకుమార్-ఒక వెండి పతకం, ఒక షీల్డు. సబిన్‌స్పెక్టర్ ఎం. సత్యనారాయణ-ఒక బంగారు పతకం. సబిన్‌స్పెక్టర్ డి. వి. నాయుడు ఒక కాంస్యపతకం. కానిస్టేబుల్ పి. పి. కృష్ణయ్య-ఒక బంగారు పతకం. సబిన్‌స్పెక్టర్ పాని మొహియుద్దీన్-ఒక వెండి పతకం. రెండుషీల్డ్. హెడ్‌కానిస్టేబుల్ బంగారు పతకాలు, రెండు వెండి పతకాలు. నాగయ్య-రెండు. మూడవ హుకాలు గెలిచి రికార్డు స్థాపించారు. ఈయన మనులు. వీరికి విడిగా నగదు బహుమతులు కూడా ఇచ్చారు.

ఈ జట్లకు తర్ఫీదునిచ్చిన శ్రీయుతులు ఇన్‌స్పెక్టరు, సి. వి. సుధాకరరావు, సబిన్‌స్పెక్టర్ ఎం. సుబ్బానాయుణ, సబిన్‌స్పెక్టర్ వి. వెంకటేశ్వరరావు, సబిన్‌స్పెక్టర్ బి. ఎల్. వైకేవన్ ప్రసాద్, ఆర్. ఓం ప్రకాశ్, హెడ్ కానిస్టేబుల్ ఎస్. సూర్యనారాయణ హెడ్‌కానిస్టేబుల్ ఎ. వి. ఆర్. భాస్కరరావు, సి. రామమోహన్‌రావులకు నగదు బహుమతులిచ్చారు.

కాస్మాస్-1543 ప్రయోగం

మాస్కో, మార్చి 12: రష్యా "కాస్మాస్-1543" అనే మరో కృత్రిమ ఉపగ్రహాన్ని శనివారం అంతరిక్షంలోకి పంపినట్లు టాస్ ప్రకటించింది.

పి అండ్ టి సివిల్ డివిజన్
విజయవాడ
టెండరు ప్రకటన

హనుమాన్ జంక్షన్ వద్ద పోస్టాఫీసు భవనము మరియు సబ్ పోస్ట్ మాస్టరు క్వార్టర్సు నర్సీపులతో నవీ నిర్మించుటకు గాను భారత రాష్ట్రపతి తరపున సీలువేసిన టెండరేటు టెండర్లను పి.&టి.సివిల్ విభాగం, సి.పి.డబ్ల్యుడి, పి.డబ్ల్యుడి. ఎం ఇఎస్ మరియు రైల్వేలకు చెందిన భవన నిర్మాణ పనులను నంతృప్తికరంగానిర్వహించినఅర్హులైన కాంట్రాక్టర్లనుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిఅండ్‌టి సివిల్ డివిజన్, వెంకటేశ్వరపురం, విజయవాడ—520010వారు కోరుతున్నారు.

గుర్తింపు బడిన కాంట్రాక్టర్లుగా తగిన రుజువులను, ఇటీవలి ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్‌ను, అనుభవమును సూచిస్తూ సంబంధిత ఇంజనీర్ ఇన్ చార్జి నుంచి సర్టిఫికేట్ దాఖలు పర్చిన వారికి టెండర్లు జారీ చేయబడును.

అంచనా విలువ రూ. 4,09,103 ధరావతుసొమ్ము, డిపాజిట్ రూ.10,228. టెండరుడాకుమెంట్ల విలువరూ31—20పై టెండర్లు విక్రయించు ఆఖరు తేది : 29—3—84 సా. 3—00 గంటలవరకు టెండర్లు తేది : 31—3—84సా. 3—00 గంటల వరకు స్వీకరించ బడి అదే రోజు సా. 3—30 గంటలకు తెరువ బడును. పని పూర్తి చేయుకాలము 14 (పద్నాలుగు) మాసములు మాత్రం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగు ఇంజనీరు ఆర్ & బి, వారి కార్యాలయము, హైదరాబాదు | ఆర్ అండ్ బి | రూరల్ సర్కిల్, హైదరాబాదు

చిట్ టెండరు నోటీసు

C.T.N. No. TC/19/14326/82-141 Dt. 1-3-1984

ఈ క్రింద తెలిపిన పనిని చేయుటకుగాను సీలువేసిన టెండర్లు అర్హులైన రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండియు మరియు ప్రభుత్వ చేందిన సంస్థల నుండియు సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్ అండ్ బి), రూరల్ సర్కిల్, హైదరాబాదు వారిచే పని కెటరుగా తెలియజేయబడిన తేదీన మ. 3 గం. వరకు కోరబడుచున్నవి. టెండర్లు అందుకోబడిన రోజునే మ. 3.30 గంటలకు తెరువబడును. ఆ సమయంలో టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపు బడుదురు.

			ధరావత్తు సొమ్ము	
క్రమ సంఖ్య	పని పేరు	అంచనా విలువ	కాంట్రాక్టు లో 1½% టెండరుతోపాటు చలాను లేదా బ్యాంక్ గ్యారంటీ ద్వారా రాబట్టించాలి.	కాంట్రాక్టులో 1% నకు సమానంగా ఒప్పందం సమయంలో బ్యాంక్ గ్యారంటీ ద్వారా దాఖలు పర్చవలసినది
1)	రోడ్స్ డివిజన్, హైద్రాబాదు.			
	ఐదీరాబాద్-కారన్‌కోట రోడ్ నకు ఒవంగి మీదుగా కి. మీ. 0/0 నుండి 11/5 వరకు అభివృద్ధి పరచుట. (3 వ పిలుపు)	రూ. 17,000	రూ. 11,200/-	

ఎ) టెండరునకు దరఖాస్తులు అందుకోబడు ఆఖరు తేదీ : 21-3-84
బి) టెండరు షెడ్యూల్సు వారి చేయబడు తేదీ: 26-3-84 & 27-3-84
సి) టెండరు షెడ్యూల్సు అందుకోబడు తేదీ: 31-3-1984
డి) ఎస్ఎస్‌డి & ఎఎస్‌డి ల క్రింద బిల్లుల నుండి 7½% రాబట్టుకోబడును.
ఇ) పని పూర్తి చేయుటకు గడువు: 12 నెలలు.
ఎఫ్) పెట్టు ఒకటికి అమ్మకం వన్నతో సహా ఖరీదు: రు. 105/- దీనిని చలాను లేదా డ్రాఫ్టు డి. డి. ద్వారా చెల్లించాలి.
జి) టెండరు పెట్టుటకు అర్హులైన కాంట్రాక్టర్ల తరగతి: II వ తరగతి & అపైన.
హెచ్) కాంట్రాక్టు స్వభావము:- ఎల్.ఎస్.

గమనిక:

1) టెండరు షెడ్యూళ్ళకోసం పంపు దరఖాస్తులతోపాటుగా పై పనిని టెండరు చేయుటకు పై తరతిలో రిజిష్టరు కాంట్రాక్టర్లుగా నమోదైనట్లు నిదర్శనమును తప్పనిసరిగా జతపర్చి పంపవలెను.

2) టెండరు షెడ్యూళ్ళ ఖరీదును ఎదైన ప్రభుత్వ ఖజానా యందు గాని, లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు దాని బ్రాంచీలలో యీ క్రింది హెడ్ ఆఫ్ అకౌంటునకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి, రోడ్స్ డివిజన్, హైదరాబాద్ పేర్న జమ చేసి చలానాను టెండరు షెడ్యూలు కొరకు పంపు దరఖాస్తుతోపాటు పంపవలెను.

Head of account: "882-Cash remittances and adjustment between officer rendering the same Accountant General, remittances and other remittances (b) items adjustable by P. W. Accounts towards cost of Tender Documents."

3) టెండరు డాక్యుమెంట్లు, ప్లానులు మరియు స్పెసిఫికేషన్‌లను పైన చెప్పిన విధంగా ఎ పని రోజునైనా యీ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందవచ్చును.

4) ధరావత్తు సొమ్మును యీ క్రింది హెడ్ ఆఫ్ అకౌంటునకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) రోడ్స్ డివిజన్, హైదరాబాద్ వారి పేర్న హైదరాబాద్ పబ్లిక్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా / హైదరాబాద్ యొక్క బ్రాంచీల్లోగాని, చెల్లించి చలానాను టెండరునకు జతపర్చి పంపవలెను. చెక్కులు అంగీకరించబడవు. పిన్ర్టయింపని ధరావత్తు సొమ్ము లేకుండా పంపు దరఖాస్తులు అచ్చితంగా తిరస్కరించబడును.

Head of Account :- "K. Deposit and advances (b) deposits not bearing interest 843 Civil Deposit Security Deposit amount towards EMD."

5) పైన తెలియ చేయబడిన గడువు లేదీ తర్వాత అందుకోబడు దరఖాస్తులు పరిగణింపబడవు.

6) టెండరు షెడ్యూల్సు పోస్టు ద్వారా పంపబడవు. ఎట్టి పరిస్థితిలోను టెండరు షెడ్యూళ్ళ ఖరీదు క్రింద ఒకసారి చెల్లింపబడిన మొత్తము తిరిగి ఇవ్వబడదు. మరియు ఇతర పనులకుగాని లేదా యితర శాఖలకు గాని సర్దుబాటు చేయబడదు.

7) ఎదుటు చూపని కారణములచేత టెండర్లు అందుకోబడు నిర్దేశిత తేదీనాడు కార్యాలయము మూసి వేయబడి వుండగపక్షంలో, టెండర్లు ఆ మరుసటి పని రోజు నిర్దేశించిన వేళలో అందుకోబడును

8) ఏ కారణములు తెలియజేయకనే ఏదేని లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ & బి) రూరల్ సర్కిల్, హైదరాబాద్ వారు అధికారం కలిగియున్నారు.

9) పైన తెలియజేయబడిన ధరావత్తు సొమ్ము మొత్తం శాశ్వతమైనది. టెండరుదారులు ఏవైనా అదనపు ధరావత్తు సొమ్ము డిపాజిట్ చేయవలసి వుండే ఎడలో, బిల్లులపై రుసుములు ముందే డిపాజిట్ చేయవలయును.

(సం) జి. వెంకటరమణయ్య.
సూపరింటెండింగు ఇంజనీరు, ఆర్ అండ్ బి, రూరల్ సర్కిల్ హైదరాబాదు

DIPR No. 459/C2/Ad.I/84

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నీటి పారుదల శాఖ
సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయం, ఇరిగేషన్ సర్కిల్, గుంటూరు.

Tender Notice No. SE/DB/DI/8/83—84/486 M dt. 6—3—84.

1. ఈ దిగువ తెలియపర్చిన పనులకు రిజిష్టర్డు సీలు కాంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధ సంస్థల నుండి సీలువేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, గుంటూరువారిచే గాని, లేకవారి పర్యవర్ అసిస్టెంటు గారిచేగాని వారి కార్యాలయమునందు 16—4—1984 సా. 3—00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు సా. 3—30 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీర్ లేదా వారి పర్యవర్ అసిస్టెంటుచే తెరువబడును.

2. టెండరు షెడ్యూళ్ళకోసం దరఖాస్తులు అన్ని పని రోజులలోనూ తేది : 26—3—1984 వరకు ఆఫీసు పనివేళలలో స్వీకరించెదరు. ఆ తేదీకి తరువాత దరఖాస్తులు అంగీకరించబడవు. దరఖాస్తులతో రూ. 16రలకు (నూట అరవై అయిదు రూపాయలు మాత్రం) సేల్సు టాక్సుతో చేర్చి టెండరుషెడ్యూళ్ళ ఖరీదునకు గాను చెలానాను జతపర్చవలెను. టెండరు షెడ్యూళ్ళ ఖరీదును ఒక సబ్ ట్రెజరీలో హెడ్ ఆఫ్ అకౌంటు 882—Cash Remittances P.W. Remittances-III Other Remittance" ఖాతాలో పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎస్.ఎస్. ప్రాజెక్ట్స్ ((డ్రైనేజింగ్), ఒంగోలు వారిపేర్న జమ చేయవలెను. లేదా మొత్తమునకు పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు, ఎస్.ఎస్ ప్రాజెక్ట్స్ ((డ్రైనేజింగ్), ఒంగోలు వారి పేర్న ఒంగోలులోని ఒక జాతీయ బ్యాంకు లేదా షెడ్యూలు బ్యాంకుపై డిమాండు డ్రాఫ్టును తీసుకొని దరకాస్తుతో జతపర్చవలెను.

3. సివిల్ కాంట్రాక్టరుగా రిజిస్ట్రేషను తాలూకు సర్టిఫికేట్ కాపీనొకదానిని టెండరు షెడ్యూళ్ళ కోసం పంపే దరఖాస్తుకు జతపర్చవలెను. రిజిష్టర్ సివిల్ కాంట్రాక్టరుగా రిజిస్ట్రేషన్ తాలూకు కాపీని జతపర్చునప్పుడు టెండరు షెడ్యూళ్ళు జారీచేయబడవు. సరియైన చలాను లేదా డి.డి. జతపర్చని దరఖాస్తులు అంగీకరించబడవు

4. టెండరు షెడ్యూళ్ళు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, గుంటూరు (గుంటూరు జిల్లా) వారి కార్యాలయంలో 11—4—1984 నుండి 12—4—1984 వరకూ ఆఫీసు పని వేళలలో జారీచేయబడును.

టెండరు షెడ్యూళ్ళు పోస్టు ద్వారా పంపబడవు. వాటిని స్వయంగా గాని, లేదా తమ గుర్తింపు పొందిన ఏజెంట్ల ద్వారాగాని తగిన ఉత్తరములు చూపించి పొందవలెను. టెండరు షెడ్యూళ్ళు ఖరీదు ఎట్టి పరిస్థితిలో తిరిగి ఇవ్వబడదు.

5. అనర్హులు టెండర్లు నిర్వహించిన పనులవిలువ తమ వద్ద అభించగల యంత్రములు (మంచి కండిషనులో వున్నవి) వివరములు తెలియపర్చవలెను.

6. చీఫ్ ఇంజనీర్, డ్రైనేజింగ్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారి వద్ద రూ. 1.00 లక్ష డిపాజిట్టు చేసియున్న కాంట్రాక్టర్లు పైన 6వ కాలంలో సూచించిన ధరావతులో 2/3 వంతు మాత్రమే టెండరు పెట్టినపుడు చెల్లించుటకు అర్హత కలిగి యుండును. వారి అగ్రిమెంటు వ్రాసుకొను సమయమున బ్యాంకు గ్యారంటీ యివ్వనవసరంలేదు.

7. పైన తెలిపిన విధంగా చీఫ్ ఇంజనీర్, డ్రైనేజింగ్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారివద్ద రూ. 1.00 లక్ష డిపాజిట్టు చేసియుండని టెండర్లను పైన 6వ కాలంలో సూచించిన ధరావత్తును టెండరు పెట్టునపుడు చెల్లించి 7వ కాలంలో సూచించిన బ్యాంకు గ్యారంటీని అగ్రిమెంటు సమయంలో ఏదేని షెడ్యూలు బ్యాంకు లేదా జాతీయ బ్యాంకుపై నిర్ణీత పారంలో బ్యాంకు గ్యారంటీ యివ్వవలెను.

8. ధరావత్తు సొమ్మును ఒక ట్రెజరీలో హెడ్ ఆఫ్ అకౌంటు 843 Civil Deposits (B) Deposits not bearing Interest Minor Head Security Deposits (3) P. W. Deposists Earnest Money Deposits ఖాతాలో పేజండ్ ఆ కౌంట్స్ ఆఫీసరు, ఎస్.ఎస్.పి. ((డ్రైనేజింగ్) ఒంగోలు వారిపేర్న జమ చేయవలెను. సదరు చెలానాను టెండరుకు తప్పక జతపర్చవలెను. లేదా పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు, ఎస్.ఎస్. ప్రాజెక్ట్స్ ((డ్రైనేజింగ్) ఒంగోలువారి పేర్న ఒంగోలులోని ఏదేని షెడ్యూలు బ్యాంకు లేదా జాతీయ బ్యాంకుపై క్రాస్‌చేసిన డిమాండు డ్రాఫ్టు తీసి టెండరుకు జతపర్చవలెను.

9. టెండర్లను ఈ డిపార్టుమెంటు సరఫరా చేసిన నిర్ణీత పారములలో సీలువేసిన కవర్లలో కవరుపైన "టెండరు" అని వ్రాసి సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, గుంటూరు వారికిస్తపంపవలెను. టెండరు కవరుపైన పనిపేరు, టెండరరుపేరు తప్పక వ్రాయవలెను.

10. మితిమీరిన రేట్లతోనూ లేదా అతిక్కువ రేట్లతో కోట్ చేయు టెండర్లు తిరస్కరించబడును.

11. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైననూ లేదా అన్ని టెండర్లనూ నిరాకరించే హక్కు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, గుంటూరు వారు రిజర్వు చేసికొనియున్నారు.

క్ర. సం.	సర్కిల్ పేరు	టెండరు నోటీసు నెంబరు మరియు తేది	పని పేరు	పని సమారు విలువ	డి.డి.ద్వారా చెల్లించ వలసిన ధరావత్తు సొమ్ము	చెల్లించ వలసిన తదుపరి సెక్యూరిటీ డిపాజిట్	పని పూర్తి చేయు కాలం	టెండరు షెడ్యూలు ఖరీదును ఎవరి పేర్న చెల్లించవలసినది	కాంట్రాక్ట్ పద్ధతి కాంట్రాక్ట్ తరగతి	టెండరు షెడ్యూలుకొరకు అభ్యర్థనలు స్వీకరించు ఆఖరుతేది.	టెండరు షెడ్యూలు జారీచేయు ఆఖరు తేది	టెండరు షెడ్యూలు స్వీకరించు ఆఖరు తేది	టెండర్లు తెరచు తేది
1.	2.	3.	4.	5.	6.	7.	8.	9.	10.	11.	12.	13.	14
	1.ఇరిగేషన్ సర్కిల్ గుంటూరు	నెం.8/ 83-84 తేది 6.3.84	నల్లమడవాగు (డెయిన్‌యొక్క కట్టలను కొమ్మమూరు కెనాల్‌పైన కి.మీ.0.040నుండి 14.430 వరకు (పై.0.60మీ.పై టి.సి.ఎల్.డిజైన్ ననుసరించి) పెంచుట.	రూ. 5.56 లక్షలు.	రూ. 8,400	రూ. 5,650	4 నెలలు	రూ. 165 పి.ఎ.ఒ. ఎస్.ఎస్.పి. ((డ్రైనేజింగ్) ఒంగోలు.	ఎల్.ఎస్. క్లాస్—II సివిల్ మరియు ఆపైన	26.3.84	11.4.84 నుండి 12.4.84	16.4.84 సా.3.00గం. వరకు.	16.4.84 సా.3.30 గం.

[సం] పి. వి. పట్టాభిరామయ్య,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఇరిగేషన్ సర్కిల్, గుంటూరు.

DIPR No. 494/Advt.I/C2/84

పురపాలక సంఘము, నల్గొండ.

నెం. 65/ఎం ఇ/83-84/పోర్స్/నల్గొండ. తేది 12—3—84

చిట్ /షార్టు టెండరు నోటీసు
నిబంధనలు-6 చూడుడు

దిగువ తెల్పిన పనికి రిజిష్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి తేది 20—3—84 సా. 3 నుండి 3-30 గం. వరకు నల్గొండ మునిసిపల్ కమీషనర్ తన ఆఫీసులో నిర్ణీత పారంలో సర్టు టెండర్లు స్వీకరించెదరు. అదేరోజు సా. 4—30 గం.కు టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో నల్గొండ మునిసిపల్ కమీషనర్ గారిచే లేదా ఆయన ప్రతినిధిచే గాని తెరువబడును. టెండరు డాక్యుమెంటు 19—3—84 లో మ. 3-30 గం. వరకు ఆఫీసు వేళలలో టెండరు కాగోరువారికి లిఖితపూర్వక దరఖాస్తుమీద జారీ చేయబడును.

అందుకు టెండరు షెడ్యూలు సెట్టు ఖరీదు దానిమీద పన్నుక్రింద ట్రెజరీ చలాను దరఖాస్తుకు జతపర్చి పంపవలెను. ప్రతి టెండరు డాక్యుమెంటు ధర మునిసిపల్ ఆఫీసు నల్గొండలో చెల్లించబడులెను. ఏ సర్టిఫికేటులోను ఈ డబ్బు వాపసు ఇయబడదు, టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తు ఆఫీసు పనివేళలందు తి|16-3-84 వరకు స్వీకరించబడును. టెండరు స్వీకరించుతేదీలు అసాధారణ సెలవుదినాలైతే పని రోజు అదేప్రొద్దుటి స్వీకరించబడి పైనతెల్పిన పద్ధతిలో తెరువబడును. ఎట్టి కారణం చూపకుండగనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు మునిసిపల్ కమీషనర్‌కు అధికారం గలదు. రేటును

పారిశుద్ధ్యం లోపించిన నిజామాబాద్

నిజామాబాద్, మార్చి 12:

నిజామాబాద్ పట్టణంలో దాదాపు ఒక లక్ష 88 వేలకుపైగా జనాభా నివసిస్తున్నారు. ప్రతిరోజు వివిధ గ్రామాలనుండి తమపనులమీద నిజామాబాద్ పట్టణానికి దాదాపు లక్షమంది వస్తుంటారు. పట్టణంలో కనీస పౌకర్యాలైన మూత్రశాలలు లేక పౌరులు ఇబ్బందులకు గురి అవుతున్నారు.

పట్టణంలో ప్రధానమైన రోడ్లపక్కన గాని, వివిధ వార్డులలోగాని మూత్రశాలలు గాని, మరుగుదొడ్లుగాని లేవు. ఈ విషయంలో మున్సిపాలిటీ పూర్తిగా విఫలమయింది.

నేడు పట్టణంలో అక్కడక్కడ ఏదో మూల చెప్పుకోవడానికి ఉన్నవి కేవలం పదిమూత్రశాలలుమాత్రమే. వీటికి తగ్గట్టు పరిచే సౌకర్యంలేదు. పట్టణం రైల్వేగేటు ప్రక్కనవున్న మూత్రశాలకూలిపోయి మూడుసంవత్సరాలు కావస్తున్నా పట్టించుకున్న వార్తలేదు. ఉన్నా మూత్రశాలల్లోకి వెళ్ళడం కష్టం, ముక్కుమూసుకొని పోయినా, దుర్గంధ భూయిష్టమైన వాసన పీల్చుకోలేక అక్కడే ఊపిరాడక చచ్చి పోతామేమో అనిపిస్తుంది.

నగరవాసులు, పల్లెలనుండి వచ్చేవారిని కలవడంకంటె దాదాపు మూడులక్షల జనాభాకి కేవలం పదిమూత్రశాలలు అంటే లక్ష ప్రజలకు మూడుమూత్రశాలలని చెప్పుకోవచ్చు.

పట్టణంలో వివిధ గల్లీలల్లో ఉన్నవి 14 మరుగుదొడ్లు మాత్రమే. మరుగుదొడ్లలోకి వెళ్ళడంకష్టం. గబ్బుదాసనతో నిండిపోయి కాళ్ళు పెట్టడానికి వీలుండదు. నుట్టా వందలు పొర్లుతుంటాయి. కొన్ని మరుగుదొడ్లకు కొన్నిచోటలతలరిబ్బ కిటికీగ్ చెయుంలేదు. లోపల పేడకు నలాలుఉన్నా అని పనిచేయవు. బాటర్ సప్లయ్‌నే కట్‌చేశారు. పట్టణంలో ప్రజలకు తగినన్ని మరుగుదొడ్లులేని కారణంగా వారంతా రోడ్లపక్కన మురికి కాలవలో మలవిసర్జన చేయుంతో పట్టణమంతా మహా అశుభ్రంగా మారడమే కాకుండా ప్రజలకు తీవ్రమైన అనారోగ్యానికి గురిఅవుతున్నారు.

తారాపూర్‌కు ప్రత్యామ్నాయ ఇంధనం

న్యూఢిల్లీ, మార్చి 12:

తారాపూర్ రియాక్టర్లను ఒక విదేశ సంస్థ చేసిన యురేనియం ఫ్రాన్సు నుంచి అందిందని, మనంకూడా ఊరుగ ప్రత్యామ్నాయంగా మిక్స్‌డ్ ఆక్సైడ్ ఇంధనాన్ని స్వయంగా రూపొందించుకున్నామని ప్రధాని శ్రీమతి గాంధీలోక్ సభకు బుధవారం నాడు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఖర్చు నేసిన యురేనియం ఇంధనంగా వాడే అణువిద్యుత్ రియాక్టర్‌లు తారాపూర్‌లోనే వున్నాయని ఆమె తెలిపారు

అమెరికా బదులు ఫ్రాన్సు 1993 సంవత్సరం వరకు తారాపూర్‌కు ఒప్పందం ప్రకారం అణు ఇంధనం సప్లయ్ చేయవలసి వుంటుందని ఆమె చెప్పారు.

రాజస్థాన్ అణు విద్యుత్ కేంద్రం రెండవ యూనిట్ పక్కగా పనిచేస్తున్నదని 1983-84 సంవత్సరం 44 రోజులు మాత్రమే విద్యుత్తు ఉత్పత్తి చేయలేదని, మొదటి యూనిట్ మరమ్మతు కోసం మూసి వేశారని అణుశక్తిశాఖ సహాయ మంత్రి శ్రీ శివరాజ్ పాటిల్ ఒకప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇరాక్‌తో ఇరాన్‌కు శాంతి ప్రసక్తిలేదటు

టెహరాన్, మార్చి 12:

ఇరాన్ ఇరాక్‌పై అద్భుత విజయాలు సాధిస్తోందని, ఇరాక్‌తో శాంతి చర్చల ప్రసక్తిలేదని ఇరాన్ అధినేత అయతుల్లా ఖొమేనీ అన్నారు.

ఇరాక్‌తో శాంతికి యత్నించడం ఇస్లామ్ మర్యాదకు విరుద్ధమని తమను కలిసిన ఇరాన్ ప్రాంతీయ గవర్నర్‌తో ఆయన అన్నారు.

ఇరాక్ సేనలు ఇరాన్ భూభాగం నుంచి వెళ్లిపోయాయి గనుక ఆ దేశంతో శాంతి కుదుర్చుకోడం మంచిదనే వారి అభిప్రాయాన్ని ఆయన తిరస్కరించారు. ఇరాన్ ఈ సమయంలో పెక్కు లక్ష్యాలు ఇస్లామ్‌కే ద్రోహం చేయడం కాగలదన్నారని ఇరాన్ వార్తా సంస్థ "ఇర్నా" తెలియచేసింది.

ఇరాక్-ఇరాన్ యుద్ధాన్ని అంతర్జాతీయ తగాదాగా మార్చడానికి ఇరాన్ అధ్యక్షుడు సద్దాంహుసేన్ యత్నిస్తున్నారని ఆయన వలలో చిక్కుకోవద్దని అమెరికాను ఇరాన్ హెచ్చరించింది. సంయుక్తరాష్ట్రసమితి కార్యాలయం (న్యూయార్క్) వద్ద విలేకరులతో మాట్లాడుతూ అమెరికా గనక ఇరాన్‌ను వేధించజూస్తే గాని అంతేకా చూస్తామని ఇరాన్ రాయబారి అన్నారు.



వేములవాడ తాలూకా స్థంబంపల్లి గ్రామంలో 20 వేల రూపాయల ఖర్చుతో సిరిసిల్ల లయన్స్ క్లబ్ వారు నిర్మించిన పాఠశాల భవనానికి శ్రీ ఎ. ఎ. ఖాన్ అధ్యక్షతన లయన్స్ జిల్లా గవర్నరు డాక్టరు ఆర్. జయచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు జి. విజయకుమార్, బి. మురళి, వై. భూపతిరెడ్డి, సి.హెచ్. రవీంద్రరావు చిత్రంలో ఉన్నారు.

రెండు నెలల కాలంలో 7 రైలు ప్రమాదాలు, 53 మంది మృతి

న్యూఢిల్లీ, మార్చి 12:

ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి మాసాలలో జరిగిన ఏడు రైలు ప్రమాదాల్లో 53 మంది మరణించారని, 151 మంది గాయపడ్డారని రైల్వే మంత్రి శ్రీ ఎ. బి. ఎ. ఘనీఖాన్ చౌదరి రాజ్యసభలో బుధవారం నాడు చెప్పారు.

1982-83 సం. నవంబరు వరకు జరిగిన రైలు ప్రమాదాల కంటె ఇదే కాలానికి ఈ సంవత్సరంలో జరిగిన ప్రమాదాల సంఖ్య తక్కువని ఆయన అన్నారు.

రైలు ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాలకు నష్ట పరిహారం ఏదీ చెల్లించలేదని, దాదాపు 38 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియాగా మాత్రం ఇచ్చారని ఆయన తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య శాస్త్రాలకు విశ్వ విద్యాలయాలు నెలకొల్పాలని వైద్య విద్య సమీక్ష సంఘం సిఫార్సు చేసినట్టు ఆరోగ్యమంత్రి శ్రీ బి. శంకరానంద్ రాజ్యసభలో చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలతో, ఇతర సంబంధిత అధికారులతో చర్చించిన అనంతరం ఈ సిఫార్సు గురించి నిర్ణయం తైకొంటామని ఆయన తెలిపారు.

భారత ఆహారసంస్థ 1980-81 సం.లో రూ 100.20 కోట్లు, 1981-82 సం.లో రూ 115.91 కోట్ల మేరకు ఆహారధాన్యాలు రవాణా, నిల్వ సమయంలో నష్టపోయిందని ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ యం. యస్. సంజీవరావు రాజ్యసభలో చెప్పారు.

ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతానికి శాసనసభ ఏర్పాటు చేయడం అవసరమని కేంద్రం నిర్ణయించినట్లు హోం మంత్రి శ్రీ పి. సి. సేథి లోక్‌సభలో చెప్పారు.

1983 సంలో అంతకుముందు సంవత్సరంలో కంటె మలేరియా కేసుల సంఖ్య 15.56 శాతం తగ్గినట్టు ఆరోగ్యశాఖ సహాయమంత్రి శ్రీమతి మోహినా కిద్వాయ్ రాజ్యసభలో చెప్పారు.

వార్షికోత్సవం

యాదగిరిగుట్ట, మార్చి 12:

యాదగిరిగుట్టకు అరు కిలోమీటర్లలో వున్న వంగపల్లి ఉన్నత పాఠశాల వార్షికోత్సవం స్వపరిపాలనోత్సవం ఇటీవల జరిగాయి. పాఠశాల వార్షికోత్సవానికి ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. వి. కృష్ణ అధ్యక్షత వహించారు. స్వపరిపాలన ఉత్సవానికి ప్రధానోపాధ్యాయుడుగా శ్రీ జి. ప్రకాశ్, జిల్లా విద్యాధికారిగా శ్రీ వి. వేంకటేశం వ్యవహరించారు. (కం)

పార్లమెంటు సభ్యుని ఏకైక పుత్రిక మృతి

రాజంపేట, మార్చి 12:

రాజంపేటకు చెందిన పార్లమెంటు సభ్యులు శ్రీ పి. పార్థసారథి ఏకైక పుత్రిక శ్రీమతి కె. విజయలక్ష్మి హఠాత్తుగా చనిపోయింది. ఆమెకు ఇద్దరు పిల్లలు. శ్రీ పార్థసారథి కూతురు అంత్యక్రియలకు ఢిల్లీనుండి హుటాహుటి శ్రీకాళహస్తి వచ్చి దుఃఖభారంలో అంత్యక్రియలు జరిపించారు.

సంపూర్ణ ఆరోగ్యము పొందండి



నరములబలహీనత, గుప్త రోగములు, చర్మవ్యాధులు, మలబద్ధకము గ్యాస్ ట్రబుల్స్, అర్శమొలలకు ఉత్తమ చికిత్స చేయబడును. సంప్రదించండి.

Dr. Z. H. Roy (Govt. Regd)
Dr. K. Kesav Rao Govt-Regd)
ఆసియా క్లినిక్ ఆర్.టి.సి. X రోడ్స్
సంధ్య టాకీస్ ఎదుట, హైదరాబాద్,
బ్రాంచి : సటరాబాటీకీను ఎదుట,
నిజామాబాద్.



యాగంటి పుణ్యక్షేత్రంలో శివరాత్రి పండుగనాడు సాంఘిక సేవలో నిమగ్నులయిన ఇల్లూరు కొత్తపేట హైస్కూలుబాలురు.

అధికారుల నిర్లక్ష్యం: ఉపాధ్యాయ కుటుంబం దుస్థితి

అనంతపురం, మార్చి 12:

దర్శకరం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో టీచరుగా పనిచేయుచున్న శ్రీమతి ఎ. సుశీలమ్మ 1983 మే 6వ తేదీన చనిపోయారు. 9 మాసాలైనను ప్రభుత్వ ఉత్తర్వు మేరకు వారి రాదలసిన కుటుంబ సంక్షేమ నిధము పదివేల రూపాయలు ఇంతవరకు రాలేదు. కుటుంబ పింఛను ప్రభోల్సు కూడా ఇంత వరకు ఎంపిక పోవడం చాలా శోచనీయమని బతికిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు పట్టిన దుర్గతికి బాధ పడుతు సిగు నడాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యం. జయరిల్ తీవ్రంగా విమర్శించారు.

శ్రీమతి ఎ సుశీలమ్మ కుమారుడు వెంకటరమణ కుటుంబ సంక్షేమ నిధి రమణకు రావలసిన పదివేల రూపాయలకు కింద రావలసిన పదివేల రూపాయలకు వెంటనే ఇవ్వవలసిందిగా అవసరమయిన సర్టిఫికెట్లు జతపరుస్తూ అనేక సార్లు దరఖాస్తులు పెట్టినాడు. కాని ఫలితం శూన్యం. కుటుంబమును పోషించు ఉద్యోగం కష్టముగా నున్నదని కుటుంబ పోషణార్థము ప్రభుత్వ ఉత్తర్వు నం.687 మరియు ప్రభుత్వ మెమో నం. 618 మేరకు వెంటనే ఉద్యోగము ఇవ్వమని మునిసిపల్ అధికారులకు జిల్లాకలెక్టరుకు, మునిసిపల్ డైరెక్టరుకు దరఖాస్తులు పెట్టుకున్నారు. పలితంగా మునిసిపల్ అధికార్లు ఆర్.ఓ.సి. నెం. 2738 మేరకు ప్రస్తుతం ఖాళీలు లేవని భవిష్యత్తులో గుమాస్తా ఖాళీలో తప్పక ఉద్యోగం ఇస్తామని అదేశం ఇచ్చి తూడా గుమాస్తా ఉద్యోగం ఇవ్వక పెంపుడు ఉద్యోగం ఇవ్వడం చాలా ఆశ్చర్యంగా వుంది.

ఏ ఆధారం లేని ఉపాధ్యాయ కుటుంబమును ఆదుకొనుటకు వి. వెంకటరమణకు ఉద్యోగం ఇచ్చి కుటుంబమునకు రావలసిన పదివేల రూపాయలు వెంటనే ఇవ్వాలని శ్రీ యం. జయరిల్ ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తున్నారు.

డింగరి నరసింహాచారి అస్తమయం

హైదరాబాద్ మార్చి 12:

నిద్దిసేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిరకాలం తెలుగు పండితులుగా పనిచేసి, ప్రముఖ కవులు, రచయితలని పేరుపొందిన డింగరి నరసింహాచార్యులు ఫిబ్రవరి 24న ఉస్మానియా ఆస్పత్రిలో మరణించారు. ఆయనవయసు 50 సంవత్సరాలు.

ప్రాచ్యభాషా పట్టభద్రుల సమ్మేళన సంస్థ అధ్యక్షులు శ్రీ సయ్యద్ అహ్మద్ వ్యవసాయక కార్యదర్శి శ్రీ డి.వి.శ్రీనివాసాచారి స్వర్గీయ నరసింహాచార్యుల మృతికి సంతాపం ప్రకటించారు.

ఎరువుల పంపిణీ వ్యవసాయశాఖనుంచి తప్పించడంతో మరికొందరికి నిరుద్యోగం

కర్నూలు, మార్చి 12:

కర్నూలు జిల్లా వ్యవసాయ శాఖలో పని చేస్తున్న లాస్ట్‌గ్రేడ్ కంటింజెన్సీ ఉద్యోగుల పరిస్థితి నానాటికి అధ్వాన్నంగా మారుతోందని ఆ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ సి. సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎన్నో సంవత్సరాల నుండి, ప్రభుత్వము, ఈ సిబ్బందిని నిరక్షిస్తూ చెప్తోందని, న్యాయమైన కోర్కెలను కూడా ఏ ప్రభుత్వం ఇంతవరకూ పరిశీలించి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఇటీవల రసాయన ఎరువుల లావాదేవీలు వ్యవసాయ శాఖకు కాకుండా వ్యవసాయ పరిక్షణల సంస్థకు ప్రభుత్వము అప్పగించిందని. దీని ఫలితంగా వ్యవసాయ శాఖ గిడ్డంగుల కావలాదార్లను 5 ఏళ్ళకు పైగా సర్వీసున్న వారిని కూడా నిర్దాక్షిణ్యంగా తొలగించారని శ్రీ సురేష్ కుమార్ ఈ విలేకరికి చెప్పారు. ఉద్యోగుల పరిస్థితి నానాటికి అధ్వాన్నంగా మారుతోందని ఆ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ సి. సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎన్నో సంవత్సరాల నుండి, ప్రభుత్వము, ఈ సిబ్బందిని నిరక్షిస్తూ చెప్తోందని, న్యాయమైన కోర్కెలను కూడా ఏ ప్రభుత్వం ఇంతవరకూ పరిశీలించి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఇటీవల రసాయన ఎరువుల లావాదేవీలు వ్యవసాయ శాఖకు కాకుండా వ్యవసాయ పరిక్షణల సంస్థకు ప్రభుత్వము అప్పగించిందని. దీని ఫలితంగా వ్యవసాయ శాఖ గిడ్డంగుల కావలాదార్లను 5 ఏళ్ళకు పైగా సర్వీసున్న వారిని కూడా నిర్దాక్షిణ్యంగా తొలగించారని శ్రీ సురేష్ కుమార్ ఈ విలేకరికి చెప్పారు. ఉద్యోగుల పరిస్థితి నానాటికి అధ్వాన్నంగా మారుతోందని ఆ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ సి. సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కడచిన మూడు రోజులలో శ్రీమతి బలి శ్రీమతి గాంధిని, ఇం. కాం. ప్రధాన కార్యదర్శి శ్రీ రాజీవ్‌గాంధిని కలుసుకొనుటం జరిగింది. "మా శక్తియుక్తులు, నైపుణ్యాలను అన్నీ ఉపయోగించి చిత్తశుద్ధితో శ్రద్ధాభక్తులతో ప్రజాసామాన్యంతో సంబంధాలు సాగించగల"మని శ్రీమతి బలి విలేఖర్లకు తెలియజేశారు.

విలేఖర్ల ప్రశ్నలకు శ్రీమతి వైజయంతీమాలబలి ఆత్మవిశ్వాసం, మనోనిశ్చలతలతో జవాబులిచ్చారు. ప్రజాసామాన్యానికి సేవ చేయాలనే ఆకాంక్షతోనే ఇం. కాం.లో చేరాము తప్ప తాము ఇంకే ప్రయోజనమూ ఆశించలేదని, ఆమె స్పష్టం చేశారు.

విలేఖర్ల సమావేశానికి ఆమెతోబాటు శ్రీ బలి కూడా హాజరయినారు. దేశ సుస్థిరతను పటిష్టం చేయటం, దేశాన్ని విచ్ఛిన్నం చేయు యత్నించే చీలిక శక్తులను, వేర్పాటు వాద శక్తులను ప్రతిఘటించి పోరాడటం ప్రతి భారతీయుని ముఖ్య కర్తవ్య బాధ్యత కావాలని ఆయన అన్నారు. తమిళనాడులో పెక్కు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. ఇం. కాం. పార్టీకి మంచి భవిష్యత్ ఉండే అవకాశాలు బాగా ఉన్నదని, బలి దంపతులు ఇద్దరూ పేర్కొన్నారు. తమిళనాడు ఇం. కాం. శాఖ ప్రాథమిక సభ్యులుగా తమ పేరులు నమోదు అయ్యాయని వారు వెల్లడించారు.

పార్టీ ప్రతిష్ఠను ప్రస్ఫుటీకరించటానికి ఏదయినా డాక్యుమెంటరీ నిర్మించాలనే యోచన ఏమయినా చేస్తున్నారా? అని అడగ్గా, "పార్టీ అధిష్ఠానవర్గం అదేశాల కోసం నిరీక్షించవలసి ఉంది" అని శ్రీమతి వైజయంతీమాల పేర్కొన్నారు.

రవీంద్రభారతిలో వెంకటేశ్వర విలాసం నృత్య నాటిక

హైదరాబాద్, మార్చి 12:

మహిళా ఉపాధి కల్పన సంచాలకం (డబ్లు. ఇ. ఎస్.) భవన నిర్మాణ నిధికి గాను ఈ నెల 26న రాత్రి 7-30 కి శ్రీ వేంకటేశ్వర విలాస నృత్య నాటికను నాట్యమాలా కేంద్రం ప్రదర్శిస్తుందని ఉమెన్ ఎంప్లాయిమెంట్ స్కీం అధ్యక్షురాలు శ్రీమతి రోదామిశ్రా (ఎం.పి.) తెలియచేశారు.

కాంగ్రెస్ (ఐ)కి సేవ: వైజయంతీమాల నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 12: ఇటీవలే ఇం. కాం. పార్టీలో చేరిన ప్రసిద్ధ నర్తకి, నటీమణి శ్రీమతి వైజయంతీ మాలాబలిని పార్టీ తమిళనాడు శాఖ అప్పగించే బాధ్యతలు పని అనుసరించి సేవ చేయవలసిందని పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి ఆదేశించారు.

తన భర్త శ్రీ బలితోపాటు ఇం. కాం. లో చేరాలనే తను నిర్ణయాన్ని ఇటీవలే ప్రకటించిన శ్రీమతి వైజయంతీమాలాబలి ఇం. కాం. నిర్దేశించే కార్యక్రమాల నిమిత్తం తాము పనిచేయగలమని నిన్న ఇక్కడ పత్రికా వారితో చెప్పారు.

కడచిన మూడు రోజులలో శ్రీమతి బలి శ్రీమతి గాంధిని, ఇం. కాం. ప్రధాన కార్యదర్శి శ్రీ రాజీవ్‌గాంధిని కలుసుకొనుటం జరిగింది. "మా శక్తియుక్తులు, నైపుణ్యాలను అన్నీ ఉపయోగించి చిత్తశుద్ధితో శ్రద్ధాభక్తులతో ప్రజాసామాన్యంతో సంబంధాలు సాగించగల"మని శ్రీమతి బలి విలేఖర్లకు తెలియజేశారు.

విలేఖర్ల ప్రశ్నలకు శ్రీమతి వైజయంతీమాలబలి ఆత్మవిశ్వాసం, మనోనిశ్చలతలతో జవాబులిచ్చారు. ప్రజాసామాన్యానికి సేవ చేయాలనే ఆకాంక్షతోనే ఇం. కాం.లో చేరాము తప్ప తాము ఇంకే ప్రయోజనమూ ఆశించలేదని, ఆమె స్పష్టం చేశారు.

విలేఖర్ల సమావేశానికి ఆమెతోబాటు శ్రీ బలి కూడా హాజరయినారు. దేశ సుస్థిరతను పటిష్టం చేయటం, దేశాన్ని విచ్ఛిన్నం చేయు యత్నించే చీలిక శక్తులను, వేర్పాటు వాద శక్తులను ప్రతిఘటించి పోరాడటం ప్రతి భారతీయుని ముఖ్య కర్తవ్య బాధ్యత కావాలని ఆయన అన్నారు. తమిళనాడులో పెక్కు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. ఇం. కాం. పార్టీకి మంచి భవిష్యత్

20, 21 తేదీల్లో ఒంగోలులోసినీ ఉద్యోగులసమాఖ్య

హైదరాబాదు మార్చి 12:

రాష్ట్ర సినీ ఉద్యోగుల సమాఖ్య నాల్గవ సమావేశం 20, 21 తేదీలలో ఒంగోలులో జరుగుతుంది. ఎ.వి.టి యు సి కార్యదర్శి శ్రీరాజ బహదూర్ గౌడ్ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన 200 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారని సమాఖ్య ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

సినీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి ఆ సమావేశంలో ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తారని ఆ సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ కె. శ్రీనివాస రావు ఆ ప్రకటనలో వివరించారు.





శ్రీరస్తు - శ్రీ త్రిపురసుందరీ పరశివాభ్యాంనమః

ఆంధ్రపత్రిక

శ్రీ క్రోధి నామసంవత్సర పూర్ణశాస్త్రీయపంచాంగము

'దైవజ్ఞచింతామణి' శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి, 'రాసాప్రదీప' శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సిద్ధాన్తి సోదరులచే గుణించబడినది

పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణతో త్వరలోనే వెలువడనున్నది.

ప్రతులకు స్థానిక ఆంధ్రపత్రిక ఏజెంటును సంప్రదించండి. లేదా మా కార్యాలయానికి వ్రాయండి.

విడిప్రతి వెల: రూ. 4-00.

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధినగరం, విజయవాడ - 3